www.velthuru.com
RNI TEL TEL/ 2019 / 78609
రంగారెడ్డి
VELTHURU TELUGU DAILY
# వెలుతురు
తెలుగు దినపత్రిక
మంగళవారం 12 నవంబర్ 2024
సంపుటి :06 సంచిక : 163 , పేజీలు : 12 వెల:రూ.5/-
TELANGANA, ANDHRA PRADESH



## సిఎం చంద్రబాబుతో టిటిడి ఛైర్మన్ భేటీ

**అమరావతి,నవంబర్11( వెలుతురు):**
టిటిడి ఛైర్మన్‌గా నియమితులైన బిఆర్ నాయుడు అమరావతి సిఎం చంద్రబాబు నాయుడుతో భేటీ అయ్యారు. తననకు ఛైర్మన్‌గా నియమించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఇటీవలే నాయుడు ఛైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించారు. తిరుమల అభివృద్ధికి సంబధించి నాయుడు సిఎం చంద్రబాబుతో చర్చించినట్లు సమాచారం.

# కేటీఆర్ ఎక్కడ?

## పొంగులేటి ఆస్కింగ్.

- ఖమ్మం రూరల్ మండలం చిన్న వెంకటగిరిలో మంత్రి పొంగులేటి సంచలన వ్యాఖ్యలు



**కామెంట్స్**

కేటీఆర్ ఎక్కడున్నారు?

ఎందుకు ఢిల్లీకి వెళ్లారు?

ఎవరి కాళ్లు మొక్కి ఏంలబ్ధిపొందుదామని వెళ్లారు?

లిక్కర్ స్కాం కేసులో కేంద్రం పెద్దలను ఒప్పించి తన చెల్లి బెయిల్ పొందినట్లుగానే తనను తాను కాపాడుకునేందుకు మళ్లీ ఢిల్లీ వెళ్లారా

ఫార్ములా - ఈరేసింగ్ నిర్వహణకు విదేశాల్లోని సంస్థలకు 55కోట్లను ఏవిధంగా మళ్లించారు

కేబినేట్ అప్రువల్ ముఖ్యమంత్రి అప్రువల్ లేకుండా కేటీఆర్ విదేశాల్లోని తొత్తు సంస్థలకు నిధులు మళ్లించారు

ఫార్ములా - ఈరేసింగ్ నిర్వహణలో నిధుల దుర్వినియోగం అంశంపై విచారణను రాష్ట్ర ప్రభుత్వం ఏసీబీకి అప్పగించింది

ఫార్ములా - ఈరేసింగ్ నిర్వహణకు సంబంధించిన కంపెనీతో MOU కుదుర్చుకోకమునుపే కేటీఆర్ నిధులను మళ్లించారు

ఎవరి అనుమతి తీసుకోకుండా ఎవరికోసం 55 కోట్ల రూపాయల ప్రజాధనాన్ని మళ్లించారు

ప్రజాప్రతినిధిని అదుపులోకి తీసుకుని విచారించాలంటే దర్యాప్తు సంస్థలకు గవర్నర్ అనుమతి ఉండాలని ముందస్తుగా ఏసీబీ అనుమతి కోరింది

రేపో మాపో గవర్నర్ అనుమతి వస్తుందని ముందే గ్రహించిన కేటీఆర్ హైదరాబాద్ నుంచి ఢిల్లీకి తన బేస్ మార్చారు

అంబానీ, అదానీ, ఆర్ఎస్ఎస్, బీజేపీ పెద్దలను కలిసి తనను ఫార్ములా -ఈరేసింగ్ కేసునుంచి తప్పించాలని ప్రాధేయపపడేందుకే వెళ్లారు

అందుకు సంబంధించిన అన్ని ఆధారాలు మాదగ్గర ఉన్నాయి

నేను పేల్చబోయే బాంబేంటో కేటీఆర్ కు తెలుసు

గత ప్రభుత్వం పదేళ్ల హయాంలో చేసిన అవినీతి బాగోతాన్ని వెళికితిస్తే భూమి మీద నుంచి అంతరిక్షంకు వెళ్లి దాక్కునేలా ఉన్నారు

కేంద్రపటణాభివృద్ధి శాఖ మంత్రిని కలిసి తనపై కేసుకాకుండా చూడాలని కేటీఆర్ ప్రాధేయపడుతున్నారన్నారు

ఖమ్మం జిల్లా వెలుతురు నవంబర్ 11:

లారీ కింద ఇరుక్కున్న మానకొండూరు మండలం ఖిల్లడ గ్రామానికి చెందిన దివ్యశ్రీ అనే మహిళ...
కేకలు వేయడంతో హుజూరాబాద్ సమీపంలోని సింగాపూర్ శివారులో కొద్దిదూరం వెళ్లాక లారీని ఆపేసిన డ్రైవర్
లారీ కింద టైర్ పక్కన రాడ్డులో జుట్టు చిక్కుకుని రక్తమోడుతూ వెళాడుతున్న దివ్యశ్రీని చూసిన సంజయ్
ములుగు వెళుతూ ఘటన స్థలం వద్ద ఆగిన కేంద్ర మంత్రి బండి సంజయ్
హుటాహుటిన లారీ వద్దకు వెళ్లిన సంజయ్
భయపడొద్దు...ధైర్యంగా ఉండాలని సూచించిన సంజయ్
అటువైపు వెళుతున్న లారీలను ఆపి జాకీలు, కత్తెర తెప్పించిన బండి సంజయ్
ప్రాణాలతో విలవిల్లాడుతున్న మహిళను కాపాడేందుకు క్రుషి
కేంద్ర మంత్రి సూచనతో జుట్టు కత్తిరించి ప్రాణాలను కాపాడిన స్థానికులు
తల్లిని చూసి భోరున విలపించిన పిల్లలు
గాయాలపాలైన మహిళను కరీంనగర్ లోని లైఫ్ లైన్ ప్రైవేట్ ఆసుపత్రికి పంపిన సంజయ్
దివ్యశ్రీ చికిత్సకు అయ్యే ఖర్చును తానే చెల్లిస్తానని ఆసుపత్రి వైద్యులకు చెప్పిన సంజయ్

హుజూరాబాద్ వెలుతురు నవంబర్ 11:





# తెలంగాణ ఏమీ కోల్పోలేదు

- ఓ నలుగురి ఉద్యోగాలు మాత్రమే పోయాయి,
- కెసిఆర్ వ్యాఖ్యలపై సిఎం రేవంత్ సెటైర్లు,
- ఏఎంవీఐలకు నియామక పత్రాల అందజేత



**హైదరాబాద్,నవంబర్11 వెలుతురు:**
గత ప్రభుత్వ పెద్దలు నిరుద్యోగుల గురించి ఎప్పుడూ ఆలోచించ లేదని సీఎం రేవంత్‌రెడ్డి విమర్శించారు. తెలంగాణ ఏమీ కలపోలేదని, ఓ కుటుంబంలో నలుగురు ఉద్యోగాలు కోల్పోయారని పరోక్షంగా కెసిఆర్‌ను ఉద్దేశించి ఎద్దేవా చేశారు. ఖైరతాబాద్‌లో ఏఎంవీఐలకు నియామక పత్రాల అందజేత కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఉద్యోగాల కోసం నిరుద్యోగులు గతంలో ప్రత్యేక తెలంగాణ ఉద్యమ బాట పట్టారని గుర్తుచేశారు. తెలంగాణ ఉద్యమ పోరాట నేపథ్యమే ఉద్యోగాలని అన్నారు. సొంత రాష్ట్రంలో జాబ్ నోటిఫికేషన్లు వస్తాయని వారు ఆశించారన్నారు. కానీ గత పదేళ్లలో నిరుద్యోగులను దగా చేశారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో 50 వేల ఉద్యోగ నియామకపత్రాలు


2 లో..

## సుప్రీం చీఫ్ జస్టిస్‌గా సంజీవ్ ఖన్నా ప్రమాణం

**ప్రమాణం చేయించిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము**

**హాజరైన ప్రధాని మోడీ, రాజ్‌నాథ్ సింగ్ తదితరులు**





**న్యూఢిల్లీ,నవంబర్11 వెలుతురు:**
భారతదేశ 51వ ప్రధాన న్యాయమూర్తిగాజస్టిస్ సంజీవ్ ఖన్నా ప్రమాణ స్వీకారం చేశారు. రాష్ట్రపతి భవన్‌లో జరిగిన కార్యక్రమంలో జస్టిస్ సంజీవ్ ఖన్నాతో.. రాష్ట్రపతి ద్రౌపదీ ముర్మ ప్రమాణ స్వీకారం చేయించారు.. సీజేఐగా జస్టిస్ డి.వై.చంద్రచూడ్ పదవీకాలం ముగిసింది. దీంతో జస్టిస్ డి.వై.చంద్రచూడ్ తర్వాత దేశ అత్యున్నత న్యాయస్థానం ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ సంజీవ్ ఖన్నా సోమవారం ప్రమాణం చేశారు. జస్టిస్ సంజీవ్ ఖన్నా ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోదీ, రక్షణ మంత్రి

2 లో..

## కాంగ్రెస్‌ను అధికారంలోకి తేవడంలో మైనార్టీలే కీలకం

**మహారాష్ట్రలోనూ కాంగ్రెస్‌ను గెలిపించండి**

**మోడీ పరివారమో..గాంధీ పరివారమో తేల్చుకోండి**

**జాతీయ విద్యాదినోత్సవంలో సిఎం రేంవత్ రెడ్డి**



*రాష్ట్రంలో కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకురావడంలో మైనారిటీలు కీలక పాత్ర పోషించారని, హిందూ, ముస్లింలు తెలంగాణ ప్రభుత్వానికి రెండు కళ్లలాంటి వారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. మీరంతా అండగా ఉంటే విద్య, వైద్యం, ఉపాధి విషయంలో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడిపించుకుందామని అన్నారు. సోమవారం రవీంద్రభారతిలో జాతీయ విద్యా దినోత్సవం, మైనార్టీ సంక్షేమ దినోత్సవ వేడుకలు జరిగాయి... ఈ కార్యక్రమానికి సీఎం రేవంత్ రెడ్డి హాజరయ్యారు.*

## ఇప్పుడే ఢిల్లీకి వచ్చా.. అప్పుడే వణికి పోతే ఎలా

**అమృత్ టెండర్లపై కెటిఆర్ సెటైర్లు**



**న్యూఢిల్లీ,నవంబర్11 వెలుతురు:**
అమృత్ టెండర్లలో అవినీతి జరిగిందని కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రికి ఫిర్యాదు చేసేందుకు కేటీఆర్ సోమవారం

2 లో..



**రంగారెడ్డి జిల్లా వెలుతురు నవంబర్ 11:**
జిల్లా బిజెపి మెంబర్షిప్ వర్కుషాప్ తుక్కగూడ మునిసిపల్ లో జరిగిన కార్యక్రమంలో జిల్లా ఇంచార్జి ఏడ్ల అశోక్ రెడ్డి చేతుల మీదుగా క్రియాశీల సభ్యత్వం తీసుకున్న బోసుపల్లి ప్రతాప్ బిజెపి రాష్ట్ర నాయకులు

## భారతీయ సాంస్కృతిక, భాషా వైవిద్యాన్ని రాష్ట్రీయ ఏక్తా పర్వ్ వేడుకలు ప్రతిబింబిస్తాయి

### - జి.కిషన్ రెడ్డి

- పీఎం శ్రీ కేంద్రీయ విద్యాలయలో జాతీయ స్థాయి రాష్ట్రీయ ఏక్తా పర్వ్ వేడుకలు

హైదరాబాద్ వెలుతురు పిఐబి నవంబర్ 11:

2 లో..



## పాస్‌హోల్డర్లకు ఎసి బస్సుల్లో 10శాతం రాయితీ

**ఆర్టీసీ ఎండి సజ్జన్నార్ ప్రకటన**

**హైదరాబాద్,నవంబర్11 వెలుతురు:**
హైదరాబాద్ లోని మెట్రో ఎక్స్ ప్రెస్ బస్ పాస్ దారులకు ఆర్టీసి శుభవార్త తెలిపింది. తమ దగ్గర ఉన్న బస్ పాస్

2 లో..

# 2,94,427.25 కోట్లతో ఎపి వార్షిక బడ్జెట్

**అమరావతి,నవంబర్11 వెలుతురు:**
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2,94,427.25కోట్లతో 2024-25 సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్‌ను సభలో ప్రవేశ పెట్టింది. ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ తన తొలి బడ్జెట్‌ను ప్రజల





ముందుకు తీసుకొచ్చారు. ఆర్థిక ప్రగతి, సంక్షేమాన్ని సమానంగా ప్రజలకు అందించేందుకు ఈ ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు పేర్కొన్నారు. ఇందులో రెవెన్యూ వ్యయం అంచనా 2,35,916.99 కోట్ల రూపాయలు. మూలధన వ్యయం అంచనా 32,712.84 కోట్ల రూపాయలు.

2 లో..

- రెవెన్యూ వ్యయం అంచనా 2,35,916.99 కోట్లు
- రెవెన్యూ లోటు 34,743.38 కోట్లుగా అంచనా
- ద్రవ్యలోటు 68,742.65 కోట్ల రూపాయలు
- వ్యవసాయం, విద్య, సంక్షేమ రంగాలకు పెద్దపీట
- పాఠశాల విద్యకు రూ.29,909 కోట్లు
- వ్యవసాయం, అనుబంధ రంగాలకు రూ.11,855 కోట్లు
- ఎస్సీ సంక్షేమం కోసం రూ.18,497 కోట్లు
- ఎస్టీ సంక్షేమం - రూ.7,557 కోట్లు కేటాయింపు
- గత ప్రభుత్వ విధానాలతో కుదేలయిన ఆర్థికరంగం
- తొలిసారి బడ్జెట్ ప్రవేశ పెట్టిన ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్

## కష్టాల్లో ఉన్న ఎపిని గట్టెక్కించడమే జనసేన లక్ష్యం

**విపత్కర పరిస్థితుల్లో అంతా తనతో కలసి నడిచారు**

**పవన్ సమక్షంలో జనసేనలో చేరిన వైకాపా కార్పోరేటర్లు**

**అమరావతి, నవంబర్11 వెలుతురు:**
కష్టాల్లో ఉన్న ఎపిని గట్టెక్కించడమే జనసేన లక్ష్యమని డిప్యూటి సిఎం, జనసేనాని పవన్ కళ్యాణ్ అన్నారు. ఏ మాత్రం హోప్ లేని పరిస్థితుల్లో తాను జనసేన పార్టీని స్థాపించానన్నారు. ప్రజల కోసమే పని చేయాలనే సంకల్పంతో తాను ముందుకు అడుగులు వేసినట్లు తెలిపారు. ఆ క్రమంలో 2009 నుంచి పి. హరిప్రసాద్ తనతోనే కలిసి అడుగులు వేశారన్నారు.

2 లో..



(మొదటి పేజీ తరువాయి..)

## సుప్రీం చీఫ్ జస్టిస్‌గా సంజీవ్ ఖన్నా ప్రమాణం

రాజ్‌నాథ్‌సింగ్, ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖర్, మాజీ సీజేఐ డీవై చంద్రచూడ్ తదితరులు పాల్గొన్నారు. బాధ్యతలు స్వీకరిస్తున్న జస్టిస్ సంజీవ్ ఖన్నా.. వచ్చే ఏడాది 2025 మే 13 వరకు సీజేఐగా కొనసాగుతారు. 2019 జనవరి నుంచి సుప్రీంకోర్టులో న్యాయమూర్తిగా ఉన్న జస్టిస్ సంజీవ్ ఖన్నాఈ ఆరేళ్ల కాలంలో 117 తీర్పులు రాశారు. 456 తీర్పుల్లో సభ్యుడిగా భాగస్వాములయ్యారు. ఈవీఎంల నిబద్ధతను సమర్థిస్తూ కీలకమైన తీర్పు వెలువరించారు. ఎన్నికల బాండ్ల పథకం రద్దు, అధికరణం 370 రద్దును సమర్థిస్తూ తీర్పులు ఇచ్చిన ధర్మాసనాల్లో భాగస్వామిగా ఉన్నారు. జనవరి 18, 2019న సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా పదోన్నతి పొందిన జస్టిస్ ఖన్నా ఆరు నెలల పదవీకాలం తర్వాత మే 13, 2025న పదవీ విరమణ చేయనున్నారు. ఏ హైకోర్టుకైనా ప్రధాన న్యాయమూర్తి కాకముందే సుప్రీంకోర్టుకు పదోన్నతి పొందిన అతికొద్ది మంది న్యాయమూర్తులలో ఆయన ఒకరు. ఢిల్లీ యూనివర్సిటీలో న్యాయవిద్యను అభ్యసించిన జస్టిస్ సంజీవ్ ఖన్నా.. 1983లో ఢిల్లీ బార్ కౌన్సిల్‌లో న్యాయవాదిగా ప్రాక్టీస్ ప్రారంభించారు. ట్యాక్సేషన్, ఆర్బిట్రేషన్, కమర్షియల్, కంపెనీ లా కేసులు వాదించారు. 2005 జూన్ 25న ఢిల్లీ హైకోర్టు అదనపు న్యాయమూర్తిగా, 2006 ఫిబ్రవరి 20న శాశ్వత న్యాయమూర్తిగా నియమితులయ్యారు. అంతేకాకుండా.. ఆదాయపు పన్ను శాఖకు సీనియర్ స్టాండింగ్ కౌన్సెల్‌గా, క్రిమినల్ కేసుల్లో అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా, అమికస్ క్యూరీగా.. పలు విభాగాల్లో కీలక సేవలను అందించారు.

## పాస్‌హోల్డర్లకు ఎసి బస్సుల్లో 10శాతం రాయితీ

తో లహరి, రాజధాని, గరుడ ప్లస్, ఈ–గరుడ, తదితర ఏసీ సర్వీసుల్లో ప్రయాణిస్తే టికెట్ లో 10 శాతం రాయితీని టీజీఎస్‌ఆర్టీసీ ప్రకటించింది. తెలంగాణతో పాటు ఇతర రాష్ట్రాలకు వెళ్లే అన్ని టీజీఎస్‌ఆర్టీసీ ఏసీ బస్సుల్లో ఈ 10 శాతం డిస్కౌంట్ వర్తిస్తుంది. మెట్రో ఎక్స్ ప్రెస్ తో పాటు మెట్రో డీలక్స్, గ్రీన్ మెట్రో, ఎయిర్ పోర్ట్ పుష్పక్ బస్ పాస్ దారులు ఈ రాయితీని పొందవచ్చు. వచ్చే ఏడాది జనవరి 31 వరకు 10 శాతం రాయితీ అమల్లో ఉంటుంది. హైదరాబాద్ లో దాదాపు 70 వేల వరకు మెట్రో ఎక్స్ ప్రెస్ బస్ పాసులున్నాయి. వారిలో ఎక్కువగా వీకెండ్ లో సొంతూళ్లకు వెళు _న్నారు. ఈ నేపథ్యంలోనే బస్ పాసుదారుల సౌకర్యార్థం ఏసీ సర్వీసుల్లో 10 శాతం రాయితీని టీజీఎస్‌ఆర్టీసీ యాజమాన్యం ప్రకటించింది. సంస్థ అధికారిక వెబ్ సైట్ లో ముందస్తు రిజర్వేషన్ చేసుకుని రాయితీని పొందవచ్చు. జనరల్ బస్ పాస్ దారులు 10 శాతం డిస్కౌంట్ సదుపాయాన్ని వినియోగించు కోవాలని కోరుతున్నాం.' అని టీజీఎస్‌ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్ అన్నారు.

## ఇప్పుడే ఢిల్లీకి వచ్చా.. అప్పుడే వణికి పోతే ఎలా

మధ్యాహ్నం ఢిల్లీకి వెళ్లారు. ఈ సందర్భంగా అక్కడికి చేరుకోగానే కేటీఆర్ 'ఎక్స్‌లో తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై సెటైర్లు వేశారు. 'ఇప్పుడే ఢిల్లీలో అడుగు పెట్టా.. హైదరాబాద్‌లో అప్పుడే వణికిపోతే ఎలా?.. హైదరాబాద్‌లో ప్రకంపనలు కనిపిస్తున్నాయి'. అని కేటీఆర్ పేర్కొన్నారు. మరోవైపు.. కేటీఆర్ ఢిల్లీ పర్యటనపై తెలంగాణ కాంగ్రెస్ నేతలు తీవ్ర స్థాయిలో విమర్శలు చేస్తున్నారు. కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రిని కలిసి కేసులు విత్ డ్రా చేసుకునేందుకు ఢిల్లీ వెళ్ళారా.. మీ తప్పులు మాఫీ చేయించుకునేందుకు బీజేపీ నేతలను కలవడానికి ఢిల్లీ వెళ్లారా అంటూ కామెంట్స్ చేస్తున్నారు.

## కష్టాల్లో ఉన్న ఎపిని గట్టెక్కించడమే జనసేన లక్ష్యం

అలాగే పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ సైతం రాష్ట్రానికి మేలు చేయాలనే సంకల్పంతో పని చేశారని వివరించారు. రాష్ట్రంలో విపత్కర పరిస్థితుల్లో సైతం తామంతా కలిసి ముందుకు నడిచామని ఆయన వివరించారు. ఆ క్రమంలో కష్టాల కొలిమిలో నడుస్తూనే రాష్ట్రానికి అండగా ఉండాలనే సంకల్పం తాము తీసుకున్నామని పేర్కొన్నారు. ఈక్రమంలో విజయవాడలో వైసీపీకి గట్టి షాక్ తగిలింది. నగరానికి చెందిన పలువురు వైసీపీ కార్పొరేటర్లు.. సోమవారం జనసేన పార్టీలో చేరారు. మంగళగిరిలోని కేంద్ర కార్యాలయంలో పార్టీ అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సమక్షంలో కార్పొరేటర్లు.. ఉమ్మడిశెట్టి రాధిక, అట్లూరి ఆదిలక్ష్మి, మరుపిళ్ల రాజేష్, మహదేవ్ అప్పాజీతోపాటు స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులు, వైసీపీ నేతలు జనసేన కండువా కప్పుకున్నారు. అనంతరం డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ మాట్లాడుతూ... మంగళగిరిలో పార్టీ కార్యాలయం ప్రారంభిస్తే.. బీడు భూమి తప్ప ఇక్కడ ఏమీ లేదన్నారు. అయితే 2016లో పార్టీ సమావేశం ఏర్పాటు చేస్తే.. మీడియా సైతం త్వరగా ఇక్కడకు వచ్చే వారు కాదన్నారు. జనసేన పార్టీ నిర్మాణానికి దాదాపు దశాబ్ద కాలం పట్టిందని గుర్తు చేసుకున్నారు. ప్రస్తుతం జనసేనకు బలమైన స్థానిక నాయకత్వం ఉందని ధీమా వ్యక్తం చేశారు. మీరంతా నేడు పార్టీలోకి రావడం శుభపరిణామమని తెలిపారు. ప్రజల కోసం మనమంతా కలిసి పని చేద్దామని పార్టీలో కొత్తగా చేరిన శ్రేణులకు పిలుపునిచ్చారు. ప్రధాని మోదీ మద్దతుతో.. సీఎం చంద్రబాబు నిర్దేశకత్వంలో అందరం కలిసి అడుగులు వేద్దామని వారికి సూచించారు. ఈ రోజు అసెంబ్లీలో కలెక్టివ్ బ్జడెట్ ప్రవేశ పెట్టారన్నారు. రూ. లక్షా 31 వేల కోట్ల అప్పులతో బ్జడెట్ ప్రవేశ పెట్టామని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వివరించారు. టీడీపీ అధినేత, సీఎం చంద్రబాబు సుధీర్ఘ అనుభవానికి జనసేన పార్టీ బలమైన పోరాట శక్తిని ఇచ్చిందన్నారు. దేశంలో బీజేపీకి ఉన్న శక్తి సామర్థ్యాలు రాష్ట్రాభివృద్ధికి బలంగా మారాయని డిప్యూటీ సీఎం అభివర్ణించారు.



# తెలంగాణ ఏమీ కోల్పోలేదు

(మొదటి పేజీ తరువాయి..)

అందించామన్నారు. నియామకాల ప్రక్రియ త్వరగా చేపట్టేలా పర్యవేక్షించామని వివరించారు. నిరుద్యోగుల కు నియామక పత్రాలు అందించడం నాకు సంతృప్తిని ఇస్తుందని అంటూ.. గత పాలకులు వాళ్ల ఉద్యోగాల గురించి మాత్రమే ఆలోచించారని మండిపడ్డారు. వారే తెలంగాణ ఎంతోకోల్పోయిందని అంటున్నారని మండిపడ్డారు. కొందరు డ్రగ్స్ తీసుకుంటూ దొరికినా మమ్మల్ని పట్టుకోవద్దని దబాయిస్తున్నారు. ప్రజా ప్రతినిధులు ప్రజలకు ఆదర్శంగా ఉండాల్సింది పోయి ఇలాంటి దగుల్బాజీ పనులు చేస్తే ఎలా అన్నారు. ఫామ్‌హౌస్‌లో కొందరు మద్యం తాగి దీపావళి చేసుకుంటున్నారు. 10 నెలల్లో ఏం కోల్పోయిందో ప్రజలు తెలుసుకున్నారని ఒక పెద్దాయన అంటున్నారు. తెలంగాణ ఏం కోల్పోలేదు.. పెద్దాయన ఇంట్లో నలుగురు ఉద్యోగాలు కోల్పోయారు. చిచ్చుబుడ్లకు బదులు సారా బుడ్లతో కొందరు దీపావళి చేసుకున్నారు. గత ప్రభుత్వం రెసిడెన్షియల్ స్కూల్ ఒక్కటైనా కట్టిందా? అలాంటి స్కూల్ నిర్మించలేదు కానీ.. ఆయన మాత్రం 10 ఎకరాల్లో ఫామ్ హౌస్ కట్టుకున్నారు. 2011లో రాష్ట్రంలో చివరిసారిగా గ్రూప్–1 పరీక్ష నిర్వహించారు. సుమారు 13 ఏళ్ల పాటు నిర్వహించలేదు. ఎన్ని ఆటంకాలు ఎదురైనా పట్టుబట్టి గ్రూప్–1 పరీక్షలు నిర్వహించాను. త్వరలో నియామక పత్రాలు అందజేస్తాను. అసెంబ్లీకి వచ్చి సమస్యలపై చర్చించడం ప్రతిపక్ష నేత బాధ్యత. ఆయన అసెంబ్లీకి రావాలని మేం అడుక్కోవాల్సిన పరిస్థితి ఉందని రేవంత్‌రెడ్డి ఎద్దేవా చేశారు. అలాంటి వ్యక్తి ఇవాళ బురదజల్లే ప్రయత్నాలు చేస్తున్నారని మండిపడ్డారు. తెలంగాణ ఏం కోల్పోయిందో ప్రజలు గుర్తించాలని అన్నారు. ఇకపోతే..నెలకొక సారి అయినా ఉన్నత ఉద్యోగంలో ఉన్నవాళ్లు స్వంత ఊర్లకు వెళ్లాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. వెనుకబడ్డ వారి సమస్యలు అడిగి తెలుసుకోండని.. స్ఫూర్తి కలిగించండన్నారు. 'లీడర్ అంటే లీడ్ చేసే వాడు. కానీ గృహ ప్రవేశాలు అంటూ దావత్ లు చేసుకుంటున్నామని బయటకు చెప్తున్నారు. పోలీస్, రవాణా శాఖ వాళ్ళకి సూచిస్తున్న..నిన్న ఒక పెద్దయన చాలాకాలం తర్వాత బయటకి వచ్చి, జనం నష్ట పోయారు అంటాడు. నష్ట పోయింది మీ 4 నలుగురుకి ఉద్యోగం పోయింది అది మాత్రమే నష్టం. కోట్ల మంది మహిళలు మహాలక్ష్మి పథకం వినియోగించుకుని మహిళలు బస్సులు ఎక్కుతున్నారు. రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకం 10 లక్షలు వినియోగించుకుంటూ వైద్యం చేసుకుంటున్నారు.' అని సీఎం వ్యాఖ్యానించారు. 500 రూపాయలకు గ్యాస్ అందిస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కొత్తగా ఎంపికైన ఏఎమ్‌వీఐలు సామాజిక బాధ్యత తీసుకుని స్థానిక పాఠశాలల్లో విద్యార్థుల వద్దకు వెళ్లి చదువుకుంటే కలిగే ప్రయోజనాలను వివరించాలని సూచించారు. 500 రూపాయలకు గ్యాస్ అందిస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కొత్తగా ఎంపికైన ఏఎమ్‌వీఐలు సామాజిక బాధ్యత తీసుకుని స్థానిక పాఠశాలల్లో విద్యార్థుల వద్దకు వెళ్లి చదువుకుంటే కలిగే ప్రయోజనాలను వివరించాలని సూచించారు. పక్క రాష్ట్రాల నుంచి ఇతర ప్రాంతాల నుంచి గంజాయి రవాణాను అడ్డుకోవడం లో రవాణా శాఖ కీలక పాత్ర పోషిస్తుంది. గ్రూప్ 1 పరీక్షలను 12 ఏళ్లుగా నిర్వహించలేదు. మా ప్రభుత్వం వచ్చిన తర్వాత 563 మందికి నోటిఫికేషన్ ఇచ్చాం అన్నారు.బడి దొంగలను చూశాం.. కానీ అసెంబ్లీకి రాని వారిని చూడలేదు. రెండవ సారి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రెండవ విడత జర్నలిస్టులకు ఇళ్ళ స్థలాలు ఇస్తాం.' అని సీఎం తెలిపారు. పక్క రాష్ట్రాల నుంచి ఇతర ప్రాంతాల నుంచి గంజాయి రవాణా ను అడ్డుకోవడంలో రవాణా శాఖ కీలక పాత్ర పోషిస్తుంది.

### - కాంగ్రెస్‌ను అధికారంలోకి తేవడంలో మైనార్టీలే కీలకం

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశంలో ఉన్నవి రెండే పరివార్లు అని, ఒకటి మోదీ పరివార్, రెండోది గాంధీ పరివార్ అని అన్నారు. ప్రజల మధ్య వైషమ్యాలు రెచ్చగొట్టేందుకు మోదీ పరివార్ పనిచేస్తోందని, దేశ సమైక్యతకు గాంధీ పరివార్ కృషి చేస్తోందని రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. దేశ ప్రజలకు మెరుగైన విద్య అందించేందుకు ఆనాడు మౌలానా అబుల్ కలాం ఆజాద్ ఎడ్యుకేషన్ పాలసీని తీసుకొచ్చారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ముస్లింలను మేము ఓటర్లుగా చూడటంలేదని, సోదరులుగా, కుటుంబ సభ్యులుగా భావిస్తున్నామని అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఒక్క మైనారిటీని కూడా ఎమ్మెల్యేగా గెలిపించుకోలేదని, అందుకే మైనారిటీ మంత్రి ఇచ్చే అవకాశం లేకుండా పోయిందన్నారు. కానీ షబ్బీర్ అలీని ప్రభుత్వ సలహాదారులుగా చేసామని, అమీర్ అలీ ఖాన్‌కు ఎమ్మెల్సీ ఇచ్చామని, కార్పొరేషన్ పదవులు ఇచ్చామని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి తరువాత ఇప్పటి వరకు సీఎంవోలో మైనారిటీ అధికారిని నియమించలేదని, మన ప్రభుత్వంలో సీఎంవోలో ఒక మైనారిటీ అధికారిని నియమించామని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నా రు. దేశంలో మైనారిటీలకు ముఖ్యమంత్రులుగా, మంత్రులు గా కాంగ్రెస్ పార్టీ అవకాశం ఇచ్చిందన్నారు. మోదీ పరివార్‌తో ఉండా లో.. గాంధీ పరివార్‌తో ఉండాలో మీరే నిర్ణయించుకోండన్నా రు. మహారాష్ట్రలో కాంగ్రెస్ అధికారంలోకి తీసుకొచ్చేందుకు మైనారిటీ లు కృషి చేయాలని పిలుపిచ్చారు. దేశంలో కాంగ్రెస్‌తోనే అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని, మహారాష్ట్రలో మహావికాస్ అగాడి కూటమిని అధికారంలోకి తీసుకొచ్చేందుకు కృషి చేయాలన్నారు. దేశంలో మోదీని ఓడించి రాహుల్ గాంధీని ప్రధానిగా చూసే వరకు విశ్రమిం చొద్దని సీఎం రేవంత్ రెడ్డి పిలుపిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం మైనార్టీల సంక్షేమానికి ప్రాధాన్యం ఇస్తుందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. గతంలో వైఎస్సార్ ప్రభుత్వం 4శాతం రిజర్వేషన్లు ఇచ్చిందని అన్నారు. వాటిని తొలగించేందుకు బీజేపీ కుట్ర పన్నిందని ఆరోపిం చారు.మోదీ వర్గం గెలిస్తే మైనార్టీలకు రక్షణ ఉండదని అన్నారు. ప్రస్తుతం ఎన్నికలు జరుగుతున్న మహారాష్ట్ర, జార్ఖండ్?లో ఉన్న స్నేహితులకు, బంధువులకు కాంగ్రెస్‌ను గెలిపించాలని చెప్పాలని కోరారు. మోసాల బజారులో ప్రేమ దుకాణం తెరిచేందుకే రాహుల్ గాంధీ కన్యకుమారి నుంచి కాశ్మీర్ వరకు భారత్ జోడో యాత్ర చేశారని చెప్పారు. ఈ సందర్భంగా చార్మినార్ వద్ద జాతీయ జెండా ఎగురవేసి, హిందూ, ముస్లిం భాయి భాయి అని చాటారని చెప్పారు. అప్పుడు మాజీ ప్రధాని దివంగత రాజీవ్ గాంధీ కూడా సద్భావన యాత్ర సందర్భంగా చార్మినార్ వద్ద జెండా ఎగరవేశారని గుర్తు చేశారు. గాంధీ కుటుంబం భారతదేశంలోని అన్ని వర్గాలను కలుపుకొని పోతుందని అన్నారు. ప్రాంతీయ పార్టీల ముసుగులో షేర్వానీ వేసుకొని మీ మధ్య కూర్చొని బిర్యానీ తిన్నవాళ్లను నమ్మొద్దంటూ పరోక్షంగా కేసీఆర్‌ను ఉద్దేశించి విమర్శలు చేశారు. ఇక్కడ గెలిచిన వాళ్లు ఢిల్లీ వెళ్లి మోదీకి మద్దతు ఇస్తున్నారని చెప్పారు. ప్రస్తుతం మహారాష్ట్ర, జార్ఖండ్‌లో కాంగ్రెస్ సంకీర్ణ ప్రభుత్వాలు గెలువాలని అన్నారు.

# 2,94,427.25 కోట్లతో ఎపి వార్షిక బడ్జెట్

(మొదటి పేజీ తరువాయి..)

రెవెన్యూ లోటు 34,743.38 కోట్ల రూపాయలుగా అంచనా వేశారు. ద్రవ్య లోటు 68,742.65 కోట్ల రూపాయలుగా ప్రతిపాదించారు. రాష్ట్ర స్థూల దేశీయ ఉత్పత్తి (జి.ఎస్.డి.పి.) లో రెవెన్యూ లోటు 4.19 శాతంగానూ ద్రవ్యలోటు 2.12 శాతంగానూ ఉండవచు అంచనా కట్టారు. పాఠశాల విద్య – రూ.29,909 కోట్లు, వ్యవసాయం, అనుబంధ రంగాలకు రూ.11,855 కోట్లు, ఎస్సీ సంక్షేమం కోసం రూ.18,497 కోట్లు, ఎస్టీ సంక్షేమం – రూ.7,557 కోట్లు కేయించడం ద్వారా ఆయా రంగాలకు పెద్దపీట వేశారు. సవరించిన అంచనాల ప్రకారం 2023–24 ఆర్థిక సంవత్సరానికి రెవెన్యూ వ్యయం 2,12,450 కోట్ల రూపాయలు అయితే మూలధన వ్యయం 23,330 కోట్ల రూపాయలుగా ఉందని పేర్కొన్నారు. . 2023–24 ఆర్థిక సంవత్సరంలో రెవెన్యూ లోటు దాదాపు 38,682 కోట్ల రూపాయలు కాగా, ద్రవ్యలోటు దాదాపు 62,720 కోట్ల రూపాయలుగా పేర్కొన్నారు. ఇవి రాష్ట్ర స్థూల దేశీయ ఉత్పత్తి (జి.ఎస్.డి.పి.) లో వరుసగా 2.65 శాతంగానూ, 4.30 శాతంగానూ ఉన్నాయన్నారు. ఆంధ్రప్రదేశ్ అకౌంటెంట్ జనరల్ చెప్పిన లెక్కల ప్రకారం 2022–23 ఆర్థిక సంవత్సరానికి రెవెన్యూ లోటు 43,488 కోట్లు ఉంటే.. ద్రవ్యలోటు 52,509 కోట్ల రూపాయలుగా పేర్కొన్నారు. రెవెన్యూ లోటు, ద్రవ్యలోటు వరుసగా 3.3 శాతంగానూ, 3.98 శాతంగానూ తెలిపారు. గత మేలో ప్రభుత్వం ఏర్పడ్డ తరవాత ఓటాన్ అకౌంట్‌తో నడిపిస్తూ వచ్చారు. తాజాగా పూర్తిస్థాయి బడ్జెట్‌ను ప్రవేశ పెట్టారు. ఏపీ అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమయ్యాయి. శాసనసభలో ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ రాష్ట్ర బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. బడ్జెట్‌లో వివిధ కీలక రంగాలకు పెద్ద మొత్తంలో నిధులు కేటాయించారు. ఎన్ని సవాళ్లు ఎదురైనా ఇచ్చిన హామీలను అమలు చేసేందుకు సీఎం చంద్రబాబు నాయకత్వంలో కృషి చేస్తామని మంత్రి పయ్యావుల పేర్కొన్నారు. సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా 'తల్లికి వందనం' పథకానికి నిధులు కేటాయిస్తామన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో చదివే 1–12వ తరగతి విద్యార్థుల తల్లులకు ఆర్థిక సహాయం అందిస్తామని తెలిపారు. పేదరికం కారణంగా ఏ ఒక్కరూ విద్యకు దూరం కాకూడదనేది తమ ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. త్వరలో నే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని ప్రారంభిస్తున్నట్లు మంత్రి పేర్కొన్నారు. శాఖల వారీగా కేటాయింపులు ఇలా ఉన్నాయి. పాఠశాల విద్య – రూ.29,909 కోట్లు,వ్యవసాయం, అనుబంధ రంగాలు – రూ.11,855 కోట్లు, ఎస్సీ సంక్షేమం – రూ.18,497 కోట్లు, ఎస్టీ సంక్షేమం – రూ.7,557 కోట్లు, బీసీ సంక్షేమం – రూ.39,007కోట్లు, మైనార్టీల సంక్షేమం – రూ.4,376 కోట్లు, మహిళా శిశు సంక్షేమం – రూ.4,285 కోట్లు, మానవ వనరుల అభివృద్ధి – రూ.1,215 కోట్లు, ఉన్నత విద్య – రూ.2,326 కోట్లుఆరోగ్య రంగం – రూ.18,421 కోట్లు,పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధికి – రూ.16,739 కోట్లు, పట్టణాభివృద్ధి – రూ.11490 కోట్లు, గృహ నిర్మాణం – రూ.4,012 కోట్లు, జలవనరులు – రూ.16,705 కోట్లు,పరిశ్రమలు, వాణిజ్యం – రూ.3,127 కోట్లు,ఇంధన రంగం – రూ.8,207 కోట్లు, రవాణా, రోడ్లు, భవనాలు – రూ.9,554 కోట్లు, యువజన, పర్యాటక, సాంస్కృతికం – రూ.322 కోట్లు, పోలీస్ శాఖ – రూ.8,495 కోట్లు. పర్యావరణ, అటవీ, శాస్త్ర, సాంకేతిక శాఖ – రూ.687 కోట్లు, పోలీసు శాఖ– రూ. 8,495 కోట్లు కేటాయించారు. ఇకపోతే లోపభూయిష్టమైన ఎక్సైజ్, ఇసుక విధానాలతో ఆదాయానికి గండిపడిందని ఆర్థికమంత్రి వివరించారు. ప్రభుత్వ పన్నులు దారి మళ్ళించి 25 ఏళ్ల భవిష్యత్తు ఆదాయం తగ్గించడం, పరిమితికి మించి రుణాలను అధిక వడ్డీ రేట్లకు తీసుకోవడం,రేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాలు ఉల్లంఘించి రుణాలు తీసుకోవడం, కేంద్ర ప్రాయోజిత పథకాల నిధుల మళ్ళింపు వంటివన్నీ ఆర్థికరంగాన్ని కుదేలు చేశాయని అన్నారు. పిల్లల పౌష్టిక ఆహారం కోసం చిక్కి, వైద్య సామాగ్రి వంటి ముఖ్యమైన పథకాలకు చెల్లింపుల నిలుపుదల చేశారని మండిపడ్డారు. స్థానిక సంస్థల నిధుల మళ్ళింపు, ఉద్యోగులకు పేరుకుపోయిన బకాయిలు, వివిధ పనులకు చెందిన బిల్లుల బకాయిలు, ప్రాజెక్టుల నిధులు స్తంభింపజేయడంతో నీటిపారుదల రంగం కుదేలు కావడం,ఇంధన రంగ విధ్వంసం, బ్యాంకింగేతర ఆర్థిక సంస్థ ఏర్పాటుతో కార్పొరేషన్ల నిధుల మళ్ళింపు వంటివన్నీ దెబ్బతీసాయని అన్నారు.

# భారతీయ సాంస్కృతిక, భాషా వైవిద్యాన్ని రాష్ట్రీయ ఏక్తా పర్వ్ వేడుకలు ప్రతిబింబిస్తాయి

(మొదటి పేజీ తరువాయి..)

గౌరవనీయులైన ప్రధానమంత్రి మార్గదర్శకత్వంలో "ఏక్ భారత్, శ్రేష్ఠ భారత్" భావన కేంద్రంగా ఈరోజు మనం అందరం కలసి వచ్చామని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి అన్నారు. తిరుమలగిరిలోని పీఎం శ్రీ కేంద్రీయ విద్యాలయలో ఈ రోజు జరిగిన జాతీయ స్థాయి రాష్ట్రీయ ఏక్తా పర్వ్ ఉత్సవాలను కేంద్ర మంత్రి ప్రారంభించారు. ప్రతి కేంద్రీయ విద్యాలయాన్ని మినీ ఇండియాగా, శక్తి వంతమైన, పూర్తి సామర్థ్యంతో నిండినవిగా కేంద్రమంత్రి జి.కిషన్ రెడ్డి అభివర్ణించారు. కేంద్రీయ విద్యాలయాల ద్వారా విద్యను అందించడానికే పరిమితం కాకుండా జాతీయ ఏకతా స్ఫూర్తిని పెంపొందిస్తున్నాం. ఈ పాఠశాలలు భారతదేశ స్వభావమైన భిన్నత్వంలో ఏకత్వమనే సౌందర్యాన్ని సూచిస్తాయి. ఇక్కడ వివిధ భాషలు, సాంస్కృతిక నేపథ్యాలకు చెందిన విద్యార్థులు ఒక్క చోట చేరి, జీవితాంతం కొనసాగే బంధాలను ఏర్పరుచుకుంటారు. కేంద్రీయ విద్యాలయాలు విద్యాసంస్థల కంటే ఎక్కువ. ఎందుకంటే అవి జ్ఞానాన్ని, విలువలను, వ్యక్తిగత వృద్ధి అవకాశాలను పరస్పరం పంచుకునే సమూహాలు. కేంద్రీయ విద్యాలయకు చెందిన విద్యార్థుల ఉత్సుకత, సృజనాత్మకత అందరికీ స్ఫూర్తినివ్వడంతో పాటు దేశంలోని ఉత్తమ ప్రతిభను వారు ప్రదర్శిస్తున్నారని మంత్రి అన్నారు. శతాబ్ధాల నాటి మన సుసంపన్నమైన నాగరికత ప్రపంచాన్ని సానుకూలంగా ప్రభావితం చేసింది. విశ్వగురు – మార్గదర్శక వెలుగుగా, విశ్వ మిత్ర – ఎంతోమందికి స్నేహితునిగా వ్యవహరిస్తోంది. రాష్ట్రీయ ఏకతా పర్వ్‌లో భాగంగా, ఘనమైన దేశ సాంస్కృతిక, భాషా వైవిధ్యాన్ని మనం ప్రేమతో ఉత్సవంలా జరుపుకుంటున్నాము. భిన్నత్వం ఉన్నప్పటికీ వివిధ సమూహాలు, సంస్కృతులు, సంప్రదాయాల మధ్య గౌరవం, అవగాహన పెంపొందించడం కలసి ఉండటంలోనే మన బలం దాగి ఉంది. ఇదే మన దేశంలో సామరస్యాన్ని పెంపొందిస్తుంది. ఈ కార్యక్రమం మన విద్యార్థుల్లో సృజనాత్మకత, కళాత్మకతను పెంపొందించే లక్ష్యంతో భారత దేశ సాంస్కృతిక వైవిధ్యాన్ని అనుసంధానిస్తుంది. ప్రధానమమంత్రి నరేంద్రమోదీ ఆలోచనకు అనుగుణంగా మన సంస్కృతి మనల్ని ఏకం చేస్తుంది. అలాగే కాలతీతంగా అనుసరించాల్సిన విలువల ఆవశ్యకతను తెలియజేస్తుంది.

## ఫార్మాసిటీతో వ్యవసాయానికి ఉరి

### పచ్చని పంటపొలాలు ధ్వంసం చేయడం దారుణం

### వికారాబాద్ ఘటనపై మండిపడ్డ హరీష్ రావు



**హైదరాబాద్,నవంబర్11 వెలుతురు:** వికారాబాద్ జిల్లా ఫార్మాసిటీ ఘటనపై మాజీ మంత్రి హరీష్ రావు తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ.. గరీబీ హటావో అని ఇందిరా గాంధీ గారు పిలుపునిస్తే.. ఫార్మా సిటీ పేరుతో పచ్చని పంట పొలాల నుంచి కిసాన్ హటావో అని పిలుపు నిస్తున్నారు రేవంత్ రెడ్డి అని విరుచుకుపడ్డారు. రేవంత్ పాలన పిచ్చోడి చేతిలో రాయిలా తయారైందని అన్నారు. ఆ రాయి ఈరోజు ముఖ్యమంత్రి సొంత జిల్లా అయిన వికారాబాద్ రైతన్నల నెత్తిన పడిందన్నారు. అందుకే రైతులు రేవంత్ మీద ఉన్న కోపాన్ని జిల్లా కలెక్టర్, ప్రభుత్వ అధికారుల మీద చూపుతున్నారని తెలిపారు. ÷శివంత్ చేస్తున్న అసమర్థ పాలనకు ఐఏఎస్ లు, ప్రభుత్వ అధికారులు ప్రజాగ్రహానికి గురవుతున్నారని తెలిపారు. ఫార్మా సిటీ కోసం కేసీఆర్ హైదరాబాద్‌కు దగ్గరగా కాలుష్యం లేకుండా జీరో వ్యర్థాలతో 15 వేల ఎకరాలు సేకరించి సిద్ధం చేసినట్లు తెలిపారు. పర్యావరణం, అటవీ సహా అన్ని రకాల అనుమతులు వచ్చిన దాన్ని పక్కన బెట్టి పచ్చటి పొలాల్లో ఫార్మా చిచ్చు బెడుతున్నారంటూ మండిపడ్డారు. జహీరాబాద్ న్యాల్కల్ మండలంలోనూ దాదాపు ఇదే పరిస్థితి ఉందన్నారు. ఫార్మాసిటీ కోసం సేకరించిన భూమిని తన రియల్ ఎస్టేట్ దందా కోసం వినియోగించే కుట్రతో ఈ సమస్య మొదలైందన్నారు. 'నీ మీద, నీ పాలన మీద తిరగబడని వర్గం ఏదైనా ఉందా రేవంత్ రెడ్డి.. ఇప్పటికైనా పిచ్చి పనులు మాని పరిపాలన మీద దృష్టి పెట్టాలని, పచ్చని పొలాల్లో ఫార్మా కంపెనీ ఏర్పాటు నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి' అని హరీష్ రావు డిమాండ్ చేశారు.

## ఉద్రిక్తంగా ఫార్మా భూసేకరణ

### కలెక్టర్ తదితరులపై గ్రామస్థుల దాడి

**వికారాబాద్,నవంబర్11 వెలుతురు:** జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్‌పై దాడి జరిగింది. కలెక్టర్ తోపాటు పలువురు అధికారులను రాళ్లతో తరిమికొట్టారు. ఈ ఘటన దుద్యాల మండలంలోని లగచర్ల గ్రామంలో జరిగింది. ఫార్మా కంపెనీపై అభిప్రాయ సేకరణకు కలెక్టర్ ప్రతిక్ జైన్,కొడంగల్ ఏరియా డెవలప్ మెంట్ అథారిటీ ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి, పలువురు అధికారులు వెళ్లారు. ఫార్మా కంపెనీకి భూములు ఇవ్వాలంటూ రైతులను, గ్రామస్తులను కలెక్టర్, అధికారులు కోరారు. తాము భూములు ఇవ్వమంటూ ఒక్కసారిగా కలెక్టర్, అధికారులపై గ్రామస్తులు దాడికి పాల్పడ్డారు. దీంతో అక్కడి నుంచి వెళ్ళిపోతున్న కలెక్టర్, అధికారుల వాహనాలను వెంబడించి రాళ్ళు, కర్రలతో దాడికి యత్నించారు. ఈ దాడిలో అధికారుల పలు వాహనాలు ధ్వంసమయ్యాయి. ఈ ఘటనకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. ఈ



క్రమంలోలగ్గిచర్లలో ఫార్మా విలేజ్‌పై అభిప్రాయ సేకరణ తీవ్ర ఉద్రిక్తంగా మారింది. కలెక్టర్ ప్రతీక్ జైన్‌పై మహిళా రైతు చేయిచేసుకుంది. వెనుక నుంచి కలెక్టర్ భుజంపై కొట్టడం కలకలం రేపింది. ఫార్మా విలేజ్‌కు వ్యతిరేకంగా రైతులు ఆందోళనకు దిగారు. కలెక్టర్, అధికారుల కార్లపై రాళ్లు రువ్వారు. రైతుల దాడిలో మూడు వాహనాలు ధ్వంసమయ్యాయి. వికారాబాద్ జిల్లా కొడంగల్ నియోజకవర్గంలోని లగ్గిచర్ల, పోలేపల్లి, హీకంపేట మూడు గ్రామాల్లో ఫార్మా విలేజ్‌ను ఏర్పాటు చేసేందుకు మూడు వేల ఎకరాల సేకరణ కోసం అధికారులు కసరత్తు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో చాలా మంది రైతులు భూములను స్వచ్ఛంధంగా ఇచ్చేశారు. అయితే లగ్గిచర్ల గ్రామంలో ముందుగా ప్రజాభిప్రాయసేకణ చేసేందుకు అధికారులు సిద్ధమయ్యారు. గ్రామానికి రెండు కిలో మీటర్ల దూరంలో తాత్కాలిక సభను నిర్వహించేందుకు అధికారులు యత్నించారు. అయితే గ్రామానికి దూరంగా ఉండటం వల్ల రైతులు, గ్రామస్థులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ క్రమంలో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, రెవెన్యూ అధికారులు, పోలీసులు గ్రామానికి వచ్చి ప్రజాభిప్రాయ సేకరణకు ప్రయత్నించారు. ఇంతలోనే ఆందోళన మొదలైంది. ఈ క్రమంలో ఓ మహిళ.. కలెక్టర్ ప్రతీక్ జైన్ వెనుక నుంచి వచ్చి భుజంపై కొట్టింది. దీంతో ఆయన ముందకు తూలారు. ఈ క్రమంలో అక్కడ పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. గ్రామస్థులకు, అధికారులకు మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. గ్రామస్థులు తమ ఆందోళనను తీవ్ర తరం చేశారు. అధికారులకు సంబంధించిన మూడు కార్లను ధ్వంసం చేశారు. వెంటనే అప్రమత్తమైన పోలీసులు జిల్లా కలెక్టర్‌ను గ్రామస్థుల బారి నుంచి రక్షించి సురక్షిత ప్రాంతానికి తరలించారు. ప్రస్తుతం ఉద్రిక్తత కొనసాగుతోంది.

# అమెరికా టెక్నాలజీ తో నూతన రోడ్ల నిర్మాణాలకు ప్రభుత్వ నిర్ణయం

- మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి



( రాపర్తి భాస్కర్ గౌడ్)

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో. నవంబర్ 11:**

రాష్ట్రంలో పంచాయతీ రాజ్, రోడ్లు మరియు భవనాల రోడ్ల గుంతలు పూడ్చేందుకుఅమెరికా టెక్నాలజీతో గుంతలు పూడ్చి కొత్త రోడ్లను వేయుటకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. సోమవారం చిలుకూరు-తంగడపల్లి రోడ్డులో గల గుంతలను అమెరికన్ టెక్నాలజీమిషనరీతో పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గ్రామాల నుండి మండలాలకు ప్రతి తండాలలో కూడా సిసి రోడ్లు వేయుటకు టెండర్లను పిలవడం జరిగిందని , పనులు రెండు నెలల్లో ప్రారంభించడం జరుగుతుందని అన్నారు. గతసంవత్సరాలుగా గుంతలు ఉన్న రోడ్లలో అనేక ప్రమాదాలు జరిగి ప్రజలు హాస్పిటల్లో ఉంటున్నారని, ఈ ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి సారథ్యంలో అన్ని రోడ్లకు మరమ్మతులు చేయటము, కొత్త రోడ్లను వేయటం కొరకు మంచి నిర్ణయం తీసుకున్నామని అన్నారు. ఉప్పల్-నారపల్లి ఫ్లైఓవర్ గత మూడు సంవత్సరములలో పిల్లర్ల దశలోనే నిలిచిపోయిందని, తాము కేంద్ర ప్రభుత్వంతో సంప్రదించి 18నెలలు పూర్తి చేస్తున్నామని అన్నారు. ప్రభుత్వం 15 వేల కి.మీ రాష్ట్రంలో డబల్ రోడ్లు వేయుటకు టెండర్ల ప్రక్రియ ప్రారంభించనున్నామని తెలిపారు. ఇటీవలే రోడ్లు, భవనాల శాఖలోఅసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లుగా 156 మందిని నియమించి ఈ రోడ్ల నిర్మాణాల పనులు వేగవంతం చేయుటకై ఆదేశించినట్లు ఆయన తెలిపారు. గతంలో2020 సంవత్సరంలో రోడ్లు నిర్మాణం కొరకు 1800 కోట్లు మంజూరు అయినప్పటికీ పనులు ప్రారంభించలేదని, తాము ఆ పనులు వెంటనే ప్రారంభిస్తున్నామని మంత్రి తెలియజేశారు. ఈ పనులకు అటవీ అనుమతులు, ఎన్జీటీ గ్రీన్ బెల్ట్ క్లియరెన్స్ లేక పనులు పురోగతిలో లేవని, ఈ ప్రభుత్వం అన్ని అనుమతులు తీసుకుందని అన్నారు.ఈ కార్యక్రమంలో శాసన మండలి చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే కాలే యాదయ్య, రోడ్లు భవనాల శాఖ స్పెషల్ సెక్రటరీ డి.హరిచందన, సంబంధిత అధికారులు తదితరులుపాల్గొన్నారు.

# బస్తీ వాసుల సూచనలతో డ్రింకింగ్ వాటర్ వాల్స్ నిర్మాణాన్ని పూర్తి చేయించిన కార్పొరేటర్ మహాలక్ష్మి



**వెలుతురు. హిమాయత్ నగర్. నవంబర్ 11:**

హిమాయత్ నగర్ డివిజన్ లో రాజమౌహల్లా బస్తీ సమీపంలో గత కొంతకాలంగా డ్రింకింగ్ వాటర్ లీకేజ్ అవుతున్నది, ఈ ఇన్సమస్యని బస్తీ వాసులు జానకిరామ్, నరేందర్, మల్లికార్జున్, తదితరులు కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్ దృష్టికి తీసుకురావడంతో నారాయణగూడ జలమండలి అధికారులు డీజీఎం కృష్ణ ,మేనేజర్ ఉమామహేశ్వర లతో మాట్లాడి సోమవారం ఒక్క డ్రింకింగ్ వాటర్ వాల్ టోటల్ సెట్ ని కొత్తగా మార్పించడం జరిగింది, బస్తీ వాసులు జానకిరామ్, మల్లికార్జున్, ఈ యొక్క పని తొందరగా జరుగుతుండడంతో హర్షం వ్యక్తం చేశారు.

# వర్తకుల సహకారంతో మార్కెట్‌ని మరింత అభివృద్ధి చేస్తాం

- మార్కెట్ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి



**వెలుతురు, రంగారెడ్డిజిల్లా. నవంబర్ 11:**

సోమవారం నాడు పాలకవర్గం మరియు అధికారులతో కలిసి బాటసింగారం పండ్ల మార్కెట్ లో నడుస్తున్న క్రయ విక్రయాలను పరిశీలించిన మార్కెట్ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి. మార్కెట్ లో ఉన్న ప్రతి వర్తకుడి అమ్మకాలను తనిఖీ చేసి కొనుగోలుదారులకు రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చిన చైర్మన్ మధు సూదన్ రెడ్డి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం చేసిన నిర్వాహకం వలన వ్యాపారులు రోడ్డున పడ్డారని...వ్యాపారం సరిగ్గా లేక వర్తకులు చాలా నష్టపోయారని అన్నారు. ఈ ప్రజా ప్రభుత్వంలో రైతులకు మొదటి ప్రాధాన్యత ఇస్తామని.కొహెడ లో నూతన మార్కెట్ నిర్మాణానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని అన్నారు.నూతన పాలకవర్గం సహకారంతో రైతులకు న్యాయం చేస్తామని..వచ్చే మామిడి సీజన్ లో రైతులకు ఇబ్బంది లేకుండా చూసేందుకు పై స్థాయి అధికారులతో మాట్లాడి ఒక ప్రణాళిక తో ముందుకు వెళ్తామని మధు సుద న్ రెడ్డి అన్నారు.ఎక్కువ కమిషన్ తీసుకునే వర్తకులపై చర్యలు తప్పవని అన్నారు.రైతు శ్రేయాస్సే మాకుముఖ్యమనిఅన్నారు.అధికారులు..వర్తకులు..కొనుగోలుదారులు..రైతులు..పాలకవర్గంతో సమన్వయం చేసుకొని ముందుకు వెళ్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ బాస్కర చారి,మార్కెట్ డైరక్టర్లు జైపాల్ రెడ్డి .అంజయ్య.మేకం లక్ష్మి.మచ్చేందర్ రెడ్డి.రఘుపతి రెడ్డ,గణేష్నాయక్ ,నరసింహ..గోవర్ధన్ రెడ్డి.వెంకట్ గుప్తా,ఇబ్రహీం.ప్తో పాటు మార్కెట్ ఉన్నత శ్రేణి కార్యదర్శి శ్రీనివాస్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

# తెలంగాణ ను అభివృద్ధి పథంలో నడిపించడంలో హిందూ ముస్లింలు రెండు కళ్ళు: సీఎం రేవంత్ రెడ్డి

**రవీంద్ర భారతి లో జరిగిన మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలో పాల్గొన్న సీఎం**

**మౌలానా జయంతి జాతీయ విద్యా దినోత్సవం గా జరుపుకోవడం సంతోషంగా ఉంది**

**దేశంలో ఆధునిక విద్యా కు పునాది వేశారు.**

**11 సంవత్సరాల పాటు విద్యా శాఖ మంత్రిగా పనిచేశారు**

**2019 నుంచి 2024 వరకు మౌలానా అవార్డు లను పలువురికి అందించిన సీఎం**







( రాపర్తి భాస్కర్ గౌడ్)

**వెలుతురు. హైదరాబాద్ బ్యూరో. నవంబర్ 11:**

తెలంగాణను అభివృద్ధి పథంలో నడిపించడంలో రాష్ట్రంలోని హిందూ ముస్లింలను ప్రభుత్వం రెండు కళ్లలా భావిస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. విద్య, వైద్యం, ఉపాధి అవకాశాల్లో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించడానికి అందరి సహకారం కావాలని సీఎం రేవంత్ రెడ్డి కోరారు. భారతరత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతిని పురస్కరించుకుని రవీంద్రభారతిలో జాతీయ విద్యా దినోత్సవం, మైనారిటీ సంక్షేమ దినోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సీఎం మౌలానా అబుల్ కలాం చిత్రపటానికి నివాళులు అర్పించారు. అనంతరం సీఎం మాట్లాడుతూ, దేశంలో ఆధునిక విద్యకు మౌలానా అబుల్ కలాం బలమైన పునాది వేశారని గుర్తుచేశారు. ప్రధానమంత్రి జవహర్ లాల్ నెహ్రూ నాయకత్వంలో 11 సంవత్సరాల పాటు విద్యా శాఖ మంత్రిగా పనిచేసిన మౌలానా దేశానికి అత్యుత్తమ విద్యా విధానాన్ని అందించారని చెప్పారు. హిందూ ముస్లింల మధ్య విభజన రాజకీయాలు దేశానికి నష్టం చేకూర్చుతుందని, అలాంటివి దేశాన్ని బలహీనపరిచే చర్యలుగా వివరించారు. తమ ప్రభుత్వంలో మైనారిటీలకు తగిన ప్రాధాన్యతను ఇస్తున్నామని అందుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. తెలంగాణ మైనారిటీస్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూషన్స్ సొసైటీ (టీజీమ్రేస్) రూపొందించిన ఇంటిగ్రేటెడ్ కమాండ్ సెంటర్‌ను సీఎం ప్రారంభించారు. 2019 నుంచి 2024 వరకు ప్రతి ఏటా అందించే మౌలానా అబుల్ కలాం ఆజాద్ అవార్డులను, మఖ్దూమ్ అవార్డును, 21 మంది ప్రముఖులకు లైఫ్‌టైమ్ అవార్డులను ఈ వేదిక నుంచి సీఎంగారి చేతుల మీదుగా అందించారు. ఈ కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, ఎమ్మెల్సీ ఆమెర్ అలీ ఖాన్, మాజీ ఎంపీ వి.హనుమంతరావు, టీజీమ్రేస్ ప్రెసిడెంట్ ఫహీమ్ ఖురేషీ, తెలంగాణ ఉర్దూ అకాడమీ ప్రెసిడెంట్ తాహెర్ బిన్ అహ్మద్ ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ ఫహీం, ఇతర నేతలు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# 'సంపూర్ణతా అభియాన్' కార్యక్రమాల అమలు భేష్....

**క్షేత్రస్థాయిలో ఫలితాలు ఇలానే ఉంటే నీతి అయోగ్ ర్యాంకుల్లో అగ్రభాగాన ఉండే అవకాశం**

**పలిమెల, మహాముత్తారం మాత్రమే కాకుండా జిల్లా అంతటిని సమగ్రాభివృద్ధి చేయండి**

**అటవీ ప్రాంతమని నిర్లక్ష్యం చేయొద్దు**

**భవిష్యత్తులు భూతద్దం పెట్టి వెతికినా వెనుకబాటు కన్పించొద్దు..**

**ప్రతి ఒక్కరినీ అభివృద్ధిలో భాగస్వాములను చేయండి**

**కేంద్ర పథకాలను విస్తృతంగా జనంలోకి తీసుకెళ్లండి**

**కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి పనిచేస్తేనే సమగ్రాభివృద్ధి సాధ్యం**

**3 నెలల తరువాత మళ్లీ వస్తా**

**'సంపూర్ణతా అభియాన్' కార్యక్రమాల అమల్లో భూపాలపల్లి అగ్రభాగాన నిలపండి**

**కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్**

**భూపాలపల్లి జిల్లా కలెక్టరేట్ లో 'సంపూర్ణతా అభియాన్' కార్యక్రమాలపై సమీక్ష**

**మహాముత్తారంలో క్షేత్రస్థాయి పరిశీలన చేసిన కేంద్ర మంత్రి**











**భూపాలపల్లి జిల్లా వెలుతురు నవంబర్ 11:**

భూపాలపల్లి జిల్లాలో 'సంపూర్ణతా అభియాన్' పేరిట కార్యక్రమాలు అమలు తీరు బాగుందని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అభినందించారు. అధికారులిచ్చిన ప్రజెంటేషన్ తోపాటు క్షేత్రస్థాయిలోనూ ఇదే విధమైన ఫలితాలు వెలువడితే 'నీతి అయోగ్' ఇచ్చే ర్యాంకుల్లో ములుగుకు చోటు దక్కుతుందని పేర్కొన్నారు. ఆస్పిరేషనల్ (ఆకాంక్షిత) బ్లాకులను(మండలాలను) మాత్రమే కాకుండా ములుగు జిల్లాను సమగ్రంగా అభివృద్ధి చేయాలని సూచించారు. భవిష్యత్తులో నీతి అయోగ్ భూతద్దం పెట్టి వెతికినా భూపాలపల్లి జిల్లాలో అభివృద్ధికి నోచుకోని మండలాలు ఉండకుండా జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపర్చాలని కోరారు. మరో 3 నెలల తరువాత మళ్లీ ఇదే అంశంపై ల్లాకు వస్తానని, మరింత కష్టపడి పనిచేయాలని సూచించారు.

సంపూర్ణతా అభియాన్ లో భాగంగా సోమవారం రోజున సాయంత్రం భూపాలపల్లి జిల్లాకు విచ్చేసిన కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ కు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మసహా అధికారులు ఘన స్వాగతం పలికారు. జిల్లా పోలీసుల నుండి కేంద్ర మంత్రి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం జిల్లా కలెక్టరేట్ లో ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధ్యక్షతన జరిగిన ఈ సమీక్షలో వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బండి సంజయ్ కుమార్ సంపూర్ణతా అభియాన్ ఉద్దేశాలను, ఆస్పిరేషనల్ బ్లాక్ లుగా గుర్తించిన మహాముత్తారం, పలిమెల మండలాల్లో కొనసాగుతున్న అభివృద్ధి కార్యక్రమాల పురోగతిపై ఆరా తీశారు. వైద్యశాఖకు సంబంధించి గర్భిణీలకు అందిస్తున్న పోషకాహారం, మందుల వివరాలను, చిన్నారులకు అందిస్తున్న టీకాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. భూసార పరీక్షల వివరాలు, ఎంత మంది రైతులకు కార్డులిచ్చారనే వివరాలపై ఆరా తీశారు. మహాముత్తారం, పలిమెల మండలాల్లో స్కూల్ పిల్లలకు పాఠ్యపుస్తకాలు సకాలంలో అందించారా? లేదా? అని ప్రశ్నించారు. ఎన్ని స్కూళ్లకు ఆయా మండలాల్లో కరెంట్ సదుపాయం ఉందని ఆరా తీశారు. ఎన్ని మహిళా స్వయం సంఘాలున్నాయి? ఎంత మందికి రివాల్వింగ్ ఫండ్ ఇచ్చారనే వివరాలను తెలుసుకున్నారు. ఆయా కార్యక్రమాల అమలులో ఎదురవుతున్న ఇబ్బందులేమిటి? ప్రజల జీవన ప్రమాణాలు పెంచేందుకు, జిల్లా సమగ్రాభివృద్ధి కోసం కేంద్రం నుండి ప్రజలు ఇంకా ఏం ఆశిస్తున్నారో సూచనలు ఇవ్వాలని కోరారు. అధికారులిచ్చిన ఫీడ్ బ్యాక్ ప్రకారం 97 నుండి 100 శాతం మేరకు గర్భిణీలకు పౌష్టికాహారం, పాఠ్యపుస్తకాలు అందిస్తున్నారని, ఎంపికైన స్కూళ్లకు 100 శాతం కరెంట్ సౌకర్యం కల్పించాలని అధికారులు చెప్పారు. అధికారులిచ్చిన లెక్కలను పరిశీలించిన కేంద్ర మంత్రి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ రెండు మండలాలతోపాటు భవిష్యత్తులో జిల్లాను పూర్తిస్థాయిలో సమగ్రాభివృద్ధి చేసేలా క్రుషి చేయాలని కోరారు. అటవీ ప్రాంతమని నిర్లక్ష్యం చేయొద్దని, ప్రతి ఒక్కరినీ అభివృద్ధిలో భాగస్వాములను చేయాలని కోరారు.

పలిమెలలో పీహెచ్ సీ మంజూరైనా పోస్టుల మాత్రం మంజూరు కాలేదని డీఎంహెచ్ఓ తెలిపారు. కొన్నిచోట్ల అంగన్ వాడీ కేంద్రాలకు సొంత భవనాలు అవసరమని ఐసీడీఎస్ అధికారులు చెప్పారు. ఆ వివరాలను కేంద్ర మంత్రి వ్యక్తిగత కార్యదర్శి, ఐఏఎస్ అధికారి ఆంధ్ర వంశీ నోట్ చేసుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ 'సంపూర్ణతా అభియాన్' సమీక్షపట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్ సహా అధికారులందరినీ అభినందించారు. ఇదే విధమైన పనితీరును కొనసాగిస్తే నీతి అయోగ్ ర్యాంకుల్లో అగ్రభాగాన నిలిచే అవకాశముందని పేర్కొన్నారు.












# సంపాదకీయం..

## కాశ్మీర్‌ను రావణకాష్టం చేయడమే వారి లక్ష్యం !

కాశ్మీర్‌ను రావణకాష్టంగా రగల్చడమే అక్కడి రాజకీయ పార్టీల లక్ష్యంగా ఉంది. దానిని రగల్చడం ద్వారా చలి మంటలు కాచుకున్న అబ్దుల్లాలు, ముఫ్తీలు ఇప్పుడు 370 రద్దుతో దిక్కుతోచకుండా ఉన్నాయి. పాక్ తీవ్రవాదులకు వత్తాసు పలికేలా రాజకీయ పార్టీల చర్యలు ఉన్నాయి. ఇందుకు కాంగ్రెస్ పార్టీ కూడా మినహాయింపు కాదు. అడపాదడపా అది చి÷–చు పెడుతూనే ఉంటుంది. ఉగ్రవాదులను ప్రాణాలతో పట్టుకో వాలని ఫరూక్ అబ్దుల్లా అంటారు. అలాగే పాక్‌తో చర్చలు జరపాలని కూడా ఆయన కోరుకుంటాడు. 370 ఆర్టికల్ ఎత్తేయాయలని సిఎం పీఠం అధిష్టించిన చిన్న అబ్దుల్లా పట్టుబడుతున్నారు. కాంగ్రెస్ సహా అన్ని పార్టీలకు కాశ్మీర్ భూతల స్వర్గంగా ఉండాలి. అక్కడి హిందువులు ఊచకోతలకు గురవ్వాలి. మతమార్పిళ్లకు ఆజ్యం పోయాలి. ఇలా దాదాపుగా 70 ఏళ్ల అరాచకం సాగింది. మరోమారు దానినే కొనసాగించాలని ఈ పార్టీలు పట్టుబడుతున్నాయి. జమ్మూకశ్మీర్ అసెంబ్లీలో 370 ఆర్టికల్ పునరుద్దరణ కోరుతూ యుద్ధవాతా వరణం సృష్టించారు ఆర్టికల్ 370 పునరుద్ధరించాలంటూ ఇంజనీర్ రషీద్ సోదరుడు, అవామీ ఇత్తెహాద్ పార్టీ ఏకైక ఎమ్మెల్యే ఖుర్షీద్ షేక్ ప్లకార్డు ప్రదర్శించి తమ కుత్సిత బుద్ధిని ప్రదర్శించారు. ఎమ్మెల్యేలు పరస్పరం దాడి చేసుకోవడం దారుణం కాక మరోటి కాదు. ఐదేళ్ళక్రితం కేంద్రం తొలగించిన 370, 32 (ఏ)లను తిరిగి పునరుద్దరించాలంటూ పీడీపీ అసెంబ్లీలో తీర్మానం ప్రవేశపెట్టింది. బీజేపీ అడ్డుపడటంతో రచ్చ సాగింది. నేషనల్ కాన్ఫరెన్స్,కాంగ్రెస్ జాతి వ్యతిరేకశక్తులతో, ఉగ్రవాదులతో చేయికలిపారంటూ బిజెపి పార్టీ విమర్శలు చేయడం జరిగింది. నిజానికి ఇక్కడ జరుగుతున్నది ఇదే. జమ్మూకశ్మీర్ అసెంబ్లీలో ప్రత్యేక ప్రతిపత్తి అంశం ఘర్షణకూ, గందరగోళానికీ కారణాకి కాంగ్రెస్, నేషనల్ కానఫరెన్స్‌లు బాధ్యత వహించాలి. 370 ఆర్టికల్ ఉంటే ఇష్టారాజ్యంగా ఏలవచ్చన్నది ఈ రెండు పార్టీల వ్యూహం. గత 70 ఏళ్లలో ఇది రుజువయ్యింది. ఒమర్ అబ్దుల్లా ప్రభుత్వం ఉగ్రవాద నిర్మూలనకు పాటుపడకుండా ఇప్పుడు తేనెతుట్టెను కదపడం మంచిది కాదు. ఇప్పటికైనా కాశ్మీర్‌లో రాజకీయ అధికారం అనుభవించిన పార్టీలు బుద్ధి తెచ్చుకోకుంటే ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని గుర్తించాలి. కేంద్రం కూడా పరిణామాలను చూసి జాగ్రత్తగా అడుగులు వేస్తోంది. కంఠంలో ప్రాణం ఉండగా ప్రత్యేకప్రతిపత్తికి సంబంధించిన 370 ఆర్టికల్ పునరుద్దరణ జరగదని ప్రధాని మోదీ హెచ్చరించారు. ఆర్టికల్ 370 ముగిసిన చరిత్ర. ఇది పెట్టడం ద్వారా నాటి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ పెద్ద తప్పిదమే చేశారు. దానిని సరిదిద్దడం ద్వారా ప్రధాని నరేంద్రమోదీ, హోంమంత్రి అమిత్ షాలు దేశానికి మేలు చేశారు. అందుకే దాని ఊసెత్తడమే దేశద్రోహమని ఖచ్చితంగా బీజేపీ నేతలు, దేశ ప్రజలు ఆగరహిస్తున్నారు. మరోపక్క ప్రత్యేకప్రతిపత్తిని అభ్యర్థించడం ద్వారా ఎన్నికల ప్రచారంలో తాను ప్రజలకు ఇచ్చిన హామీకి అనుగుణంగా నేషనల్ కాన్ఫరెన్స్ అడుగులు వేసినట్టూ అయింది. ప్రత్యేకప్రతిపత్తి, ఇతర రాజ్యాంగబద్ధమైన హామీలు కల్పించే విషయంలో కొత్తగా ఎన్నికైన జమ్మూకశ్మీర్ ప్రజాప్రతినిధులతో కేంద్రం చర్చలు ఆరంభించాలని ఆ తీర్మానం కోరింది. అలనాటి 370 రద్దు నిర్ణయాన్ని తప్పుబట్టకుండా, ఇప్పుడు ఆ సంఖ్యను ప్రస్తావించ కుండా తీర్మానం చేయడం వల్ల ఏ ప్రయోజనమూ లేదని పీడీపీ వాదిస్తోంది. 370 ఆర్టికల్ ద్దు తరవాత ఐదేళ్ళుగా అక్కడ పరిస్థితులు ఇప్పుడిప్పుడే దారికి వస్తున్నాయి. అయితే దీనిని వమ్ము చేయాలని పాక్ ప్రేరేపిత తీవ్రవాదులు యత్నిస్తూనే ఉన్నారు. ఒమర్ అబ్దుల్లా ప్రభుత్వం ఈ వ్యవహారాన్ని పక్కన పెట్టి అక్కడ శాంతిభద్రతల పరిరక్షణతో పాటు, ఉగ్రవాదులను ఏరివేసే చర్యలకు దిగడం మంచిది. ఆ పార్టీ నేతృత్వంలోని కూటమి ఎన్నికల్లో మెజార్టీ స్థానాలు గెలిచి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. జమ్ము కాశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తి కల్పిస్తూ రాజ్యాంగంలో 370 ఆర్టికల్ పొందుపర్చడం ద్వారా నెహ్రూ అక్కడ అగ్గి రాశారు. ఆక్రమిత కాశ్మీర్ గురించి మాట్లాడకుండా 370 గురించి మాట్లాడడం దారుణం కాక మరోటి కాదు. కేంద్రంలో రెండవ తడవ 2019లో బిజెపి అధికారంలోకి రాగానే ఏకపక్షంగా 370 ఆర్టికల్‌ను, అందుకనుగుణమైన 35–ఎను తొలగించింది. ఒక రాష్ట్రంగా ఉన్న జమ్ము కాశ్మీర్‌ను జమ్మూకాశ్మీర్, లడఖ్ అనే రెండు కేంద్ర పాలిత ప్రాంతాలుగా విభజించింది. దీంతో దేశవ్యాప్తంగా హర్షాతిరేకాలు వ్యక్తం అయ్యాయి. ఇది ప్రజల ఆకాంక్ష అన్నది విపక్ష పార్టీలు గుర్తించాలి. 370 ఆర్టికల్ ద్వారా జమ్ము కాశ్మీర్‌కు లభించిన ప్రత్యేక హోదాను పునరుద్ధరించాలని కోరుకోవడంలో అర్థం లేదు. అసలు ప్రత్యేక హోదాలన్న డిమాండ్లు లేకుండా చేయాలి. 370 ఆర్టికల్ రద్దు చేశాక నెలల పర్యంతం భద్రతా బలగాల పహారాలో ఉగ్రవాదుల ఏరివేత కొనసాగుతోంది. అయినా పక్కలో బల్లెంలా పాక్ తన కుయుక్తులను ఆపడం లేదు. దీనిని నిలదీయాల్సిన కాంగ్రెస్, నేషనల్ కాన్ఫరెన్స్ పార్టీలు అది పక్కన పెట్టి పాత 370 కోసం డిమాండ్ చేయడం కేవలం రాజకీయ లబ్ది కోసమే అన్నది వేరుగా చెప్పాల్సిన పనిలేదు. ఇన్నేళ్లుగా తిరుగులేని అధికారం అనుభవించిన కాశ్మీర్ పార్టీలు,కాంగ్రెస్‌లు తమ విద్వేష రాజకీయాలను కొనసాగిస్తోంది. జమ్ము కాశ్మీర్‌కు రాష్ట్ర హోదా పునరుద్ధరణ ద్వారా అక్కడి ప్రజల ఆకాంక్షలను నెరవేర్చాలి. అలాగే ప్రత్యేక హోదాను కాశ్మీర్‌కే కాకుండా దేశంలోని ఏ ఇతర రాష్ట్రాలకు ఆమోదించరాదు. ఇది దేశ ఐక్యతను దెబ్బతీస్తుంది. రాజ్యాంగంపై వారికి నమ్మకం కలిగించడం, ఈ దేశ పౌరులమన్న విశ్వాసం పెంపొందించడం ద్వారా కాశ్మీరీలు రాజకీయ పార్టీల కుయుక్తులకు దూరంగా ఉండాలి. కాశ్మీర్ భారత్‌లో అంతర్భాగం. దీనిని ఎవరూ కాదనలేరు. పాక్ ఆక్రమిత కాశ్మీర్‌ను కూడా రాబట్టాలి. ఇప్పుడు అందుకోసం పోరాడాలి. అపపుడే పాక్ కుయుక్తులను కట్టిపెట్టలం.

# అన్నదాతలకు చుక్కలు చూపిస్తున్న పాలకులు

### ధాన్యం పండించినా కొనుగోళ్లు అంతంతమాత్రమే

### ఏటా చిత్తవుతున్న వరి, పత్తి, సోయా రైతులు



**హైదరాబాద్,నవంబర్11( వెలుతురు):**
ఆరుగాలం క ష్టపడి కష్టనష్టాలకోర్చి పంట పండిస్తే చివరిలో అమ్ముకునేందుకు అన్నదాతలు అష్టకష్టాలు పడుతున్నారు. ప్రభుత్వం ఏదైనా పంటలు అమ్ముకోవడం దుర్లభంగా మారుతోంది. కెసిఆర్ అధికారంలో ఉన్నప్పుడు ఊరూరా ధాన్యం కొనుగోలు కేంద్రాలంటూ ఊదరగొట్టారు. మిల్లర్లకు మద్దతుగానే నిలిచారు. ఇప్పుడు అదే పరిస్తితి ఉంది. మార్కెట్ కమిటీలు ఉత్సవ విగ్రహాల్లా మారాయి. వరి కావచ్చు, పత్తి, సోయా, కంది ఇలా ఏ పంటయినా రైతులు చిత్తవ్వాల్సిందే. వానాకాలంలో పంటలు బాగా పండి దిగుబడులు ఆశాజనకంగా ఉండటంతో ఈసారి చేసిన అప్పులైనా తీరుతాయని అనుకుంటున్న రైతులకు ఆశాభంగమే ఎదురవుతోంది. ఓ పక్క పంట చేతికొచ్చే సమయంలో అకాలవర్షాలు దెబ్బతీస్తుం టే..మరోపక్క మిల్లర్లు సిండికేట్‌గా మారి మద్దతు ధరకు మంగళం పాడుతున్నారు. మద్దతు ధరతో పాటు ఐదువందల రూపాయలు బోనస్ ఇస్తామని ప్రభుత్వం అంటున్నా రైతుకు మద్దతు దక్కడం లేదు. వరికోతలు ప్రారంభమైన తొలినాళ్ళలో సన్నరకం వడ్లు క్వింటా రూ.2500 నుండి రూ.2600 వరకు ధర పలికింది. కోతలు ముమ్మరంగా జరుగుతుండటం.. వందల ట్రాక్టర్లలో ధాన్యం మిల్లులకు వస్తుండటంతో మిల్లర్లు ఒక్కసారిగా ధరను తగ్గించేశారు. నల్లగొండ జిల్లా,మిర్యాలగూడ ప్రాంతంలోని మిల్లర్లు అంతా సిండికేట్‌గా మారి మిల్లులకు వచ్చిన ధాన్యం కొనుగోలు చేయకుండా కృత్రిమ కొరత సృష్టిస్తూ మద్దతు ధరను తుంగలో తొక్కుతున్నారు. దీంతో ఆగ్రహించిన అన్నదాతలు రోడ్డెక్కారు. అయినా ప్రభుత్వ అధికారులు, మంత్రులు చర్యలకు దిగలేదు. మంత్రులు మాటలతోనే కాలం వెళ్లబుచ్చు తున్నారు. సన్నరకం వడ్లు మిల్లులకు ఇబ్బడిముబ్బడిగా వస్తుండటాన్ని ఆసరాగా తీసుకున్న మిల్లర్లు ధరను పడేశారు. ఇప్పుడు క్వింటా ధర కేవలం రూ.2100 నుండి రూ.2200 రూ పాయల వరకే పలుకుతోంది. అన్నదాతలు తప్పనిసరి స్థి తుల్లో వచ్చినకాడికి చాలు అన్నట్లుగా అమ్ముకుంటున్నారు. కానీ మిల్లర్లు అంతా ఒక్కటై అసలు కొనుగోళ్ళే నిలిపివేశారు. దీంతో వందల ట్రాక్టర్లు మిల్లుల ముందు బారులు తీరాయి. మిర్యాలగూడ మిల్లుల వద్ద ట్రాక్టర్లను రోడ్లపై పెట్టి ధర్నా చేశారు. నార్కట్‌పల్లి టు అద్దంకి.. మిర్యాలగూడ టు హుజూర్‌నగర్ రహదారిపై గంటపాటు రాస్తారోకో చేయడంతో భారీగా ట్రాఫిక్ స్తంభించింది. ధాన్యం కోనుగోళ్ళు ప్రారంభించడంతో పాటు మద్దతు ధర పెట్టాలని అన్నదాతలు డిమాండ్ చేశారు. అధికారులు, పోలీసులు అక్కడకు చేరుకోని రైతన్నలకు నచ్చచెప్పి రాస్తారోకో విరమింపజేశారు. అనంతరం మిల్లుల్లో ధా న్యం కొనుగోలు ప్రారంభించడంతోధర్నాను విరమించారు. నిజానికి ప్రభుత్వంలో ఎవరు ఉన్నా పక్కాగా ధాన్యం కొనుగోళ్లు సాగడం లేదు. తేమ శాతం 17లోపు ఉండాలనే నిబంధన పెట్టింది. సన్నధాన్యం కోసింది కోసినట్లుగానే పచ్చివడ్లు వస్తుండటంతో కొనుగోలు కేంద్రాల్లో వాటిని కొనుగోలు చేయడంలేదు. దీంతో అన్నదాతలు కొంతరేటు తక్కువైనా మిల్లులకు తరలించి అమ్ముకుంటున్నారు. ఇప్పటివరకు ఏఒక్క సెంటర్‌లో కూడా సన్నధాన్యం గింజ కూడా కొనుగోలు చేయలేదు. కానీ అధికారులు ట్రక్‌షీట్లు మాయచేసి కొనుగోలు చేసినట్లుగా బోనస్ కొట్టేసే ప్రమాదం ఉందని రైతులు అభిప్రాయపడుతున్నారు. ఇకమరోవైపు పత్తి రైతులదీ ఇదే దారి. మద్దతు ధరలు దక్కడం లేదు. సోమవారం నుంచి రాష్ట్ర వ్యాప్తంగా పత్తి కొనుగోళ్లు బంద్ చేస్తున్నట్టు జిన్నింగ్ మిల్లులు ప్రకటించాయి. సీసీఐ, రాష్ట్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా ఇకపై పత్తి కొనుగోలు చేయబోమని రాష్ట్ర జిన్నింగ్, స్పిన్నింగ్ మిల్లుల యాజమాన్యాల సంఘం ప్రకటించింది. ఆదివారం సమావేశమైన సంఘం నేతలు పత్తి కొనుగోళ్ల నిలిపివేతకు సంబంధించి కేంద్ర మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్, సీసీఐ సీఎండీకి లేఖ రాశాయి. పత్తి కొనుగోలులో కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా(సీసీఐ) అమలు చేస్తున్న అడ్డదిడ్డ నిర్ణయాలకు వ్యతిరేకంగా ఈ నిర్ణయం తీసుకున్నట్టు లేఖలో పేర్కొన్నాయి. ఈ సీజన్‌లో తెలంగాణలో రైతుల నుంచి పత్తి కొనుగోలుపై సీసీఐ ఎన్నడూ లేని విధంగా కొర్రీలు పెడుతున్నది. రెండు రోజుల క్రితం సీసీఐ తీసుకున్న నిర్ణయం ఇటు మిల్లులకు, అటు రైతులకు శరాఘాతంగా మారింది. మొన్నటి వరకు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 318 జిన్నింగ్ మిల్లుల్లో పత్తి కొనుగోలు చేసేది. క్లస్టర్ల వారీగా విభజించి మొదటి మిల్లులో సామర్థ్యం మేరకు కొనుగోళ్లు పూర్తయిన తర్వాతే మరో మిల్లులో కొనుగోళ్లు ప్రారంభిస్తుంది. అప్పటి వరకు మిగిలిన మి ల్లుల్లో ఎలాంటి కొనుగోళ్లు ఉండవు.దఈ విధం గా నల్గొండ జిల్లాలో మొత్తం 23 జిన్నింగ్ మిల్లులు ఉండగా కేవలం 7 మిల్లుల్లోనే కొనుగోళ్లు జరుగుతున్నాయి. దీంతో మిగిలిన మిల్లుల పరిధిలోని రైతులు ఈ ఏడు మిల్లులకు రావాల్సిన పరిస్థితి ఏర్పడింది. తద్వారా రైతులపై రవాణా భారం పడుతున్నది. ఈ కొత్త విధానాన్ని ఎత్తేయాలని జిన్నింగ్ మిల్లులు, రైతులు డిమాండ్ చేస్తున్నారు. అయితే పత్తి కొనుగోలు భారం నుంచి తప్పించుకొనేందుకే సీసీఐ ఉన్నతాధికారులు ఇలాంటి కుట్రలు చేస్తున్నట్టుగా ఆరోపణలు వినిపిస్తున్నాయి. రైతులు నష్టపోయినా పర్వాలేదు.. ప్రభుత్వానికి నష్టం రావొద్దనే విధంగా వ్యవహరిస్తున్నారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

# మొక్కుబడిగా కొనుగోలు కేంద్రాలు

### అయినకాడికి అమ్ముకుంటున్న వైనం

### సిసిఐ తీరుతో మండిపడుతున్న పత్తిరైతులు



**గుంటూరు,నవంబర్11( వెలుతురు):**
మొక్కుబడిగా పత్తి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి భారీగా ఆంక్షలు విధించడంతో కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా సిసిఐ తీరుపై రైతులు, రైతు సంఘాల నాయకులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం పత్తి క్వింటాలుకు రూ.7,521 మద్దతు ధర ప్రకటించినా రూ.5,500 దాటి కొనడం లేదు. ఈ ఏడాది ఎకరాకు రూ.50 వేల నుంచి రూ.60 వేల వరకూ పెట్టుబడి అయిందని చెప్పారు. ఎకరాకు కనీసం 15 క్వింటాళ్ల దిగుబడి వస్తే కొంతవరకు కోలుకుంటామని, ఇటీవల కురిసిన అధిక వర్షాలకు బాగా నష్టం వాటిల్లిందని తెలిపారు. తేమ శాతం 8 నుంచి 12 లోపు ఉంటేనే సిసిఐ కేంద్రాల్లో పత్తిని కొనుగోలు చేస్తున్నారని, 12 శాతం దాటితే వెనక్కి పంపిస్తున్నారని రైతులు చెప్తున్నారు. ఎ÷–లాస్టిక్ గోతాల్లో కాకుండా లూజుగా పత్తి కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని ఆంక్షలు విధిస్తున్నారు. తేమ శాతం 18 శాతం ఉన్నా కొనుగోలు చేయాలని వారు కోరుతున్నారు. సిసిఐ నిబంధనలు కఠినంగా ఉన్నాయని, వాటిని వెంటనే సడలించాలని ఎపి రైతు సంఘం గుంటూరు జిల్లా కార్యదర్శి కంచుమాటి అజరుకుమార్ డిమాండ్ చేశారు. గుంటూరు, పల్నాడు జిల్లాల్లో 80 జిన్నింగ్ మిల్లులు ఉన్నాయి. వాటిలో కేవలం 12 జిన్నింగ్ మిల్లుల్లోనే సిసిఐ కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఈ కేంద్రాలకు వచ్చిన వారికి ఆంక్షలు తీవ్ర ఆటకంగా మారాయి. సిసిఐ ఆంక్షలను సాకుగా చూపి దళారులు పెద్ద ఎత్తున రంగప్రవేశం చేశారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలు, వాతావరణంలో మార్పులతో పత్తి నాణ్యత తగ్గిందంటున్నారు. ప్రధానంగా తేమ శాతం 12 శాతం మించరాదని సిసిఐ నిబంధన విధించింది. ప్రస్తుతం 18 నుంచి 20 శాతం వరకు తేమ ఉన్నట్టు అధికారులు చెబుతున్నారు. దీంతో, రైతులు పత్తిని ఆరబెట్టుకుని ఇళ్లలో నిల్వ చేసుకోవడం ఇబ్బందిగా మారింది. ఆరబెట్టుకోవడానికి, నిల్వ చేసుకోవడానికి స్థలం లేక పొలం నుంచి ఇంటికి తీసుకొచ్చిన వెంటనే అమ్ముకోవాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయి. మద్దతు ధరకు కొనేనాథుడు కరువయ్యాడు. గుంటూరు, పల్నాడు జిల్లాల్లో 4.40 లక్షల ఎకరాల్లో పత్తి సాగు చేయాల్సి ఉండగా, ఈ ఏడాది విస్తీర్ణం గణనీయంగా తగ్గింది. గుంటూరు జిల్లాలో 53,500, పల్నాడు జిల్లాలో 1.65 లక్షల ఎకరాల్లోనే సాగు చేశారు. మొత్తంగా దాదాపు 50 శాతం విస్తీర్ణంలో సాగు తగ్గినా ధర పెరగడం లేదు. ఎకరాకు సగటున 15 క్వింటాళ్లు ఉత్పత్తి వస్తుందని ఆశించినా ఈ ఏడాది పది క్వింటాళ్లు కూడా రావడం లేదని రైతులు వాపోతున్నారు. పెరిగిన ఖర్చులు, తగ్గిన దిగుబడులతో క్వింటాలుకు రూ.10 వేలు ధర ఉంటే తప్ప గిట్టుబాటు కాదని పెదకూరపాడు రైతు ఎం.రామారావు తెలిపారు.

# ఎక్కువ మందికి దర్శనం కలిగించేలా చర్యలు

## టిటిడి పలు రకాల నిర్ణయాలతో భక్తులకు ఊరట



**తిరుమల,నవంబర్11( వెలుతురు):**
సామాన్యులు ఎక్కువ మందికి శ్రీవారి దర్శనం కల్పించేలా టిటిడి చర్యలు తీసుకుంటోంది. ఈ క్రమంలో కొంత ఫలితం కనిపిస్తోంది. సుప్రభాతం నుంచి ఏకాంత సేవవరకు పలు సేవలు విఐపి బ్రేక్ దర్శనాలు, సర్వదర్శనాలు కలిపి శ్రీవారిని భక్తులు దర్శించుకునేందుకు టిటిడి ఎంతో ప్రయత్నిస్తోంది. క్యూలైన్ మేనేజ్మెంట్ లో కొత్త కొత్త ఆలోచనలు చేస్తోంది. ఎక్కువమంది సామాన్య భక్తులకు వెంకన్న దర్శనం కల్పించాలని తపిస్తోంది. వారాంతపు రోజుల్లో శని, ఆదివారాల్లో అత్యధిక మంది భక్తులకు శ్రీవారిని దర్శించుకునేలా టీటీడీ చర్యలు చేపట్టినట్లు ప్రకటన విడుదల చేసింది.ఈ నేపథ్యంలో గత శని, ఆదివారాల్లో 1,72,565 మందికి టీటీడీ శ్రీవారి దర్శనం కల్పించగా శనివారం 88,076 మంది, ఆదివారం 84,489 మంది భక్తులు స్వామి వారిని దర్శించుకునే అవకాశం కల్పించింది. ఇందుకు ప్రత్యేక చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగానేరెండు రోజుల్లో 1,72,565 మందికి శ్రీవారి దర్శనం కల్పించినట్లు టిటిడి పేర్కొంది.శ్రీవారి దర్శనాల్లో సామాన్య భక్తులకు పెద్దపీట వేసే ప్రయత్నం చేసినట్లు కొత్త విధానాన్ని తెరమీదికి తెచ్చింది. నారాయణగిరి షెడ్ల వద్ద ఏర్పాటు చేసిన సర్వీస్ లైన్ ను భక్తులకు అందుబాటులోకి తెచ్చింది. సర్వీస్ లైన్ ద్వారా క్యూలైన్ లో వేచి ఉండే సమయం తగ్గించింది. వైకుంఠం క్యూ కాంప్లెక్స్ లు, నారాయణగిరి షెడ్లు నిండిపోయాక భక్తులను ఆలయం బయట కిలోమీటర్ల కొద్ది క్యూ లైన్‌లో నడిపించ కుండా సర్వీస్ లైన్ ను వినియోగించింది. వైకుంఠం క్యూ కాంప్లెక్స్, ఔటర్ క్యూలైన్లు, నారాయణగిరి షెడ్ల ను నిరంతరం పర్యవేక్షించిన టీటీడీ సిబ్బంది, శ్రీవారి సేవకుల సహకారంతో భక్తులకు క్యూలైన్లలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చర్యలు చేపట్టింది. క్యూలైన్లలోని భక్తులకు అల్పాహారం, పాలు, తాగు నీటిని 24 గంటలు పంపిణీ చేసిన టిటిడి భక్తులకు స్వామివారిని దర్శించుకునేందుకు అన్నీ ఏర్పాట్లు చేసింది. దీంతో సర్వీస్ లైన్ సామాన్య భక్తుడికి నడక సమయాన్ని సేవ్ చేసింది. ఎక్కువ సమయం క్యూలైన్ లో ఉండకుండా శ్రీవారిని దర్శించుకునే భాగ్యం కలిగింది.తిరుమలలో రద్దీ ఉండే రోజు లు, వారాంతపు సెలవు దినాలు, పర్వదినాల్లో టీటీడీ ఎక్కు వమంది భక్తులకు గతంలోనూ దర్శన అవకాశం కల్పిం చింది. సుప్రభాతం నుంచి ఏకాంత సేవ వరకు పలు సేవలు, విఐపి సిఫారసు లేఖలు, శ్రీవాణి టికెట్స్, ప్రత్యేక ప్రవేశ దర్శనం టైం స్లాటెడ్ టోకెన్లు, సర్వదర్శనం టోకెన్లతో భక్తులు శ్రీవారిని దర్శించుకునే భక్తులు రోజుకు 90 వేల దాకా కూడా దర్శించుకున్నట్లు లెక్కలు చెబుతున్నాయి. ఇందుకు టిటిడి క్యూలైన్ మేనేజ్మెంట్ చేసింది. ఇప్పుడు సర్వీస్ లైన్ సహకారంతో రెండు రోజులకు లక్ష 70 వేల మంది భక్తులకు దర్శనం కల్పించిన టిటిడి రెండు రోజులకు దాదాపు 1.80 లక్షల మందికి పైగానే భక్తులకు స్వామివారి దర్శనాన్ని కల్పించింది.

## శ్రీ బ్రహ్మసూత్ర మరకత శివాలయంలో పోటెత్తిన భక్తులు





**శంకర్‌పల్లి వెలుతురు నవంబర్ 11**

శంకర్‌పల్లి మండల పరిధిలోని చందిప్ప గ్రామ శివారులో గల 11వ శతాబ్దపు చాళుక్య రాజులు ప్రతిష్టించిన మహిమగల శ్రీ బ్రహ్మసూత్ర మరకత శివాలయంలో కార్తీక మాసం రెండవ సోమవారం పురస్కరించుకొని భక్తులు వేకువజాము నుంచే ఆలయానికి చేరుకొని స్వామివారికి ప్రత్యేక రుద్రాభిషేకం నిర్వహించారు. స్వామి దర్శనం కొరకు క్యూలైన్లో భక్తులు గంటల తరబడి వేచి ఉన్నారు. భక్తులు స్వామి వారికి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ అర్చకులు సాయిశివ మాట్లాడుతూ కార్తీక మాసం మహాశివునికి పవిత్రమైన రోజులుగా భావిస్తారని, సోమవారం భారీగా భక్తులు దర్శించుకుంటున్నారని తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ కమిటీ సభ్యులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు.

## ఆండర్ పాస్ గోడలపై రంగుల చిత్రాలను తిలకిస్తున్న ఏమ్మెల్యే



**వెలుతురు, ఎల్ బి నగర్, నవంబర్ 11:**

ఎల్.బి.నగర్ నియోజకవర్గ పరిధిలోని ఎల్.బి.నగర్ నుంచి మంద మల్లమ్మ కు వెళ్ళే అండర్ పాస్ దారి కి ఇరువైపులా ఉన్న గోడలపై ప్రత్యక ఆకర్షణీయమైన రంగులతో అందమైన చిత్రాలు నిర్మిస్తున్న నేపథ్యంలో ఆప్రదేశంలో ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి సోమవారం నాడు పరిశీలించారు. ఈ సందర్భంగా ఏ మ్మెల్యే సుధీర్ రెడ్డి మాట్లాడుతూ నగరం అందంగా కనిపించాలి, రోడ్లపై ప్రయాణించే ప్రయాణికులకు రోడ్లు శుభ్రంగా ఉండి కనువిందు చేసే విధంగా తీర్చిదిద్దుతామని తెలిపారు. ఎల్.బి.నగర్ నియోజకవర్గ రూపురేఖలు మార్చి అద్భుతంగా తీర్చిదిద్దుతాము అని తెలపడానికి ఇదే నిదర్శనం అని తెలిపారు. ప్రతి చిన్న అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించి పనులు చేయడం జరుగుతుందని అన్నారు.అలాగే చింతలకుంట అండర్ పాస్ ప్రక్కన మరియు నాగోల్ బ్రిడ్జి వద్ద కూడా గోడలపై పెయిటింగ్ పనులు ప్రారంభించడం జరుగుతుందాని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వనస్థలిపురం డివిజన్ మాజీ కార్పొరేటర్ జిట్టా రాజశేఖర్ రెడ్డి, మధు సాగర్,సత్తిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## దేశ తొలి విద్యాశాఖ మంత్రి జయంతి వేడుకలు



**తుర్కయంజాల్, వెలుతురు నవంబర్ 11 :**

భారతదేశానికి తొలి విద్యాశాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన మౌలానా అబుల్ కలాం ఆజాద్ 136వ జయంతి సందర్భంగా తుర్కయంజాల్ మున్సిపాలిటీ 22వ వార్డు పరిధిలో గల వెంకటేశ్వర కాలనీ అధ్యక్షులు దూదిమెట్ల వెంకటేష్ అధ్యక్షతన తెలంగాణ మైనారిటీస్ రెసిడెన్సియల్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్ సొసైటీలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఇబ్రహీంపట్నం నియోజకవర్గ ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి పాల్గొని చిత్రపటానికి నివాళులర్పించడం జరిగింది. అనంతరం విద్యార్థుల వస్తువులపై ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గుండ్లపల్లి ధన్ రాజ్ గౌడ్, ప్రశాంత్ మరియు వివిధ కాలనీ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, శంకర్, సురేష్ రెడ్డి,మైనారిటీ పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థినిలు పాల్గొన్నారు.

## నేడు నుంచి బ్రహ్మోత్సవాలు



**తుర్కయంజాల్,వెలుతురు : నవంబర్ 11**

తుర్కయంజాల్ మున్సిపాలిటీ ఏవీ నగర్ లో శ్రీ భూనీల సమేత శ్రీ.ఆది వెంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాలు 12 మంగళవారం నుంచి 21 గురువారం వరకు బ్రహ్మోత్సవాలు జరగనున్నాయి. ప్రతి ఏటా నిర్వ హించే బ్రహ్మోత్సవాలకు చుట్టుపక్కల గ్రామాల నుంచి భక్తులు రావడం విశేషం ఈసారి 25వ బ్రహ్మోత్సవాలు కావడంతో భక్తుల తాకిడి అధిక సంఖ్యలో ఉండొచ్చని భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవడం జరిగిందని ఆలయ మేనేజింగ్ ట్రస్టీలు నోముల అశోక్ గౌడ్ తెలిపారు. భునీల సమేత శ్రీ. ఆది వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం 18వ తేదీన సోమవారం సాయంత్రం నిర్వహించడం జరుగుతుంది. అనంతరం భక్తులకు అన్నదానం కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామి వారి కృపకు పాత్రులు కాగలరని అధికారులు తెలిపారు.

## రంగారెడ్డి కలెక్టరేట్ ప్రజావాణి లో 67 ఫిర్యాదులు: కలెక్టర్ నారాయణరెడ్డి

**వెలుతురు.రంగారెడ్డి జిల్లా, నవంబర్ 11:**

సోమవారం నాడు జరిగిన రంగారెడ్డి జిల్లా ప్రజావాణికి (67 ) ఫిర్యాదులు అందినట్లు జిల్లా కలెక్టర్ సి, నారాయణ రెడ్డి తెలిపారు,ప్రజావాణి కార్యక్రమం ద్వారా ప్రజల నుండి స్వీకరించిన ఫిర్యాదులను పెండింగ్ లేకుండా పరిష్కరించాలని కలెక్టర్ సి. నారాయణ రెడ్డి అధికారులకు సూచించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయా భవనంలోని సమావేశమ మందిరంలోనిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా తమ సమస్యలు తెలపడానికి వచ్చిన ప్రజల వద్ద అస్నుంచి జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి, జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్, జిల్లా రెవెన్యూ అధికారి సంగీతలతో కలిసి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే స్పందిస్తూవెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా వెంటవెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రజావాణిలో వివిధ అంశాలపై 67 దరఖాస్తులు



వచ్చాయనికలెక్టర్ తెలిపారు. రెవెన్యూ శాఖ – 56 , ఇతర శాఖలకు – 11 మొత్తం 67 దరఖస్తులు అందాయని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ అధికారులు మండల తహశీల్దారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ కు అభినందనల విలువ



**శంకర్ పల్లి వెలుతురు నవంబర్ 11**

తెలంగాణ గవర్నమెంట్ టీ జి పి ఎస్ సి నిర్వహించిన అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ పరీక్షలో ఎంపిక కాబడి, రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి చేతుల మీదుగా హైదరాబాదులో గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ట్రాన్స్పోర్ట్ భవన్ లో ఏ ఎం వి ఐ నియామక పత్రాన్ని అందుకున్న శంకర్పల్లి, హనుమాన్ నగర్ కి చెందిన మాల బాలయ్య కుమారుడు మాల కిరణ్ కుమార్ కు తల్లిదండ్రులు మాల బాలయ్య, విజయలలిత, కుటుంబ సభ్యులు రమ్య, శ్రీధర్ బంధుమిత్రులు పెంటయ్య, శంకరయ్య, మర్పల్లి అశోక్, నర్సింలు, రాములు, శంకర్పల్లి మాజీ ఎంపీపీ నర్సింహులు, మాజీ సర్పంచ్ బిసోల్ల శ్రీధర్, స్నేహితులు , కాలనీవాసులు అభినందనలు తెలపడం జరిగింది. గత నెలలో గ్రౌండ్ వాటర్ డిపార్ట్మెంట్ లో అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గా నియామకమై మేడ్చల్ జిల్లాలో విధులు నిర్వహిస్తూ, మళ్లీ నెల రోజుల వ్యవధిలోనే అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ గా మరో ఉద్యోగానికి ఎంపిక కావడం పట్ల తల్లిదండ్రులు హర్షాన్ని వ్యక్తపరుస్తూ, తన బిడ్డ పట్టుదలకు, శ్రమకు, వినయ, విధేయతల కు ఎంతగానో గర్వపడుతూ బంధుమిత్రులతో వారి సంతోషాన్ని పంచుకోవడం జరిగింది.




## పాపిరెడ్డి నగర్ బస్తీ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తా

### - మాజీ అధ్యక్షుడు చంద్రారెడ్డి

**కూకట్ పల్లి నవంబర్ 11 వెలుతురు:**

కూకట్ పల్లి డివిజన్ పరిధిలోని పాపిరెడ్డి నగర్ బస్తీని అన్ని విధాలుగా అభివృద్ధి పరిచి ఆదర్శమైన బస్తీగా తీర్చిదిద్దేందుకు అహర్నిశలు కృషి చేస్తానని బస్తీ మాజీ అధ్యక్షుడు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఊట్ల చంద్రారెడ్డి అన్నారు . స్థానిక ప్రజాప్రతినిధుల ఆదేశాల మేరకు సంబంధిత అధికారులు సోమవారం బస్తీలోని బి.బ్లాక్ 13, 21 తో పాటుగా సి. బ్లాక్ 15 లలో ప్రారంభించిన సిసి రోడ్ నిర్మాణ పనులను బస్తి నేతలతో కలిసి చంద్రారెడ్డి పరిశీలించారు. ప్రజలకు ఇబ్బందులు కలిగించకుండా అభివృద్ధిలను పూర్తి చేసి సకాలంలో అందుబాటులోకి తీసుకురావాలని ఈ సందర్భంగా చంద్రారెడ్డి తెలిపారు. అదే విధంగా సిసి రోడ్ నిర్మాణ పనులు చేపట్టే సంబంధిత అధికారులకు, కాంట్రాక్టర్లకు బస్తీ ప్రజలు సహకరించాలని చంద్రారెడ్డి సూచించారు. బస్తీ అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ తీసుకొని మౌలిక



వనరులను ఏర్పాటు చేయిస్తున్న స్థానిక ప్రజాప్రతినిధులకు, సంబంధిత అధికారులకు బస్తీ ప్రజల తరపున చంద్రారెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో భగవంతు రెడ్డి, నరసింహులు ముదిరాజ్, ధర్మారావు, తాటి కిరణ్ , చంద్రయ్య, శేఖర్ రెడ్డి, రాజయ్య, వి. యాదవ రెడ్డి , మల్లేష్ మేస్త్రి, వనం ఆంజనేయులు, శ్రీనివాస్ రెడ్డి, ఎస్.యాదగిరి జైపాల్ రెడ్డి, జి. వసంత రెడ్డి యాదవ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కుల గణన సర్వేకు ప్రజలు సహకరించాలి

### కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్..



**కూకట్ పల్లి నవంబర్ 11 వెలుతురు:**

సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేకు ప్రజలు సహకరించాలని ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ కోరారు. శేర్లింగంపల్లి నియోజకవర్గం ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని శిల్ప బృందవనంలో డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్, అధికారులతో కలిసి సోమవారం సర్వే కార్యక్రమాన్ని ప్రారంభించి, మొదటగా కార్పొరేటర్ తన వివరాలు నమోదు చేస్తూ దరఖాస్తు నింపారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కులగణన సర్వేలో భాగంగా ప్రతీ కుటుంబం నుండి సమగ్ర కుటుంబ సమాచారాన్ని సేకరించి ప్రభుత్వానికి నివేదించడం జరుగుతుంది కాబట్టి ప్రజలందరూ సిబ్బందికి సహకరించాలని అన్నారు. ఆధార్, బ్యాంకు ఖాతా, మొబైల్ నెంబర్ లతో పాటు స్థిరాస్తి, భూమి, వాహనాల వివరాలు తీసుకున్న రుణాలు మొదలగు అన్ని వివరాలు సేకరించి ప్రభుత్వానికి ఇస్తారు కాబట్టి భవిష్యత్తులో ప్రభుత్వ పథకాలు లబ్ది పొందే అవకాశం ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్, సమ్మారెడ్డి, శివరాజ్ గౌడ్, షౌకత్ అలీ మున్నా, మల్లేష్, ఫారూఖ్, ఖలీమ్, శివ, నరసింహులు, ఎఇ నిఖిల్, సి.ఒ ముస్తఫా, ఆర్.పి లు, ఎన్యుమరేటర్ లు తదితరులు పాల్గొన్నారు.

## ఫార్ములా ఈ రేసింగ్ తో తెలంగాణకు వచ్చిన ప్రయోజనం ఏంటి..?

### - టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం.

**కూకట్ పల్లి నవంబర్ 11 వెలుతురు:**

కష్టపడి ఫార్ములా ఈ రేసింగ్ ను ఏర్పాటు చేసామన్న కేటీఆర్ అసలు ఈ రేసింగ్ తో తెలంగాణకు వచ్చిన ప్రయోజనం ఏంటని టీపీసీసీ అధికార ప్రతినిధి డాక్టర్ సత్యం శ్రీరంగం ప్రశ్నించారు. ఫార్ములా ఈ కారు రేస్ లకు సంబంధించి నిధుల విడుదలలో ఏ తప్పు జరగలేదని, తప్పు జరిగితే జైలుకి వెళ్లేందుకు కూడా సిద్ధంగా ఉన్నానని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ సోమవారం గాంధీభవన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో టీపీసీసీ అధికార ప్రతినిధులు డా. సత్యం శ్రీరంగం, లింగం యాదవ్ లు మాట్లాడుతూ ఈ ఫార్ములా ఈ రేసు వ్యవహారంలో తనను జైల్లో పెట్టి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పైశాచికానందం పొందాలనుకుంటే అందుకు సిద్ధమని కేటీఆర్ అనడం అరెస్టు అవుతానని కేటీఆర్ ముందుగానే మానసికంగా సిద్ధం అవుతున్నారని, తప్పుచేస్తే చట్టం ఎవ్వరిని వదిలిపెట్టదని, ఎవరికైనా శిక్ష తప్పదని అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో తప్పు చేసిన ఏ నాయకుడైన శిక్ష అనుభవించక తప్పదని హెచ్చరించారు. ఎలక్ట్రిక్ వాహనాలను ప్రోత్సహించినట్లుగా ఉంటుందని కష్టపడి ఫార్ములా ఈ రేసింగ్ ను




ఏర్పాటు చేసామన్న కేటీఆర్ అసలు ఈ రేసింగ్ తో తెలంగాణకు వచ్చిన ప్రయోజనం ఏంటని ఆయన ప్రశ్నించారు. కార్ల రేసింగ్ పై అనేక విమర్శలు వచ్చాయని అన్నారు. తెలంగాణ ప్రజలు కర్రుకాల్చి వాతపెట్టినట్లు చేసినా బిఆర్ఎస్ కు సిగ్గు రాలేదని, బిఆర్ఎస్ పాలనలో సామాన్యులు మంత్రులను కలిసే పరిస్థితి ఉండేది కాదని, ప్రస్తుతం కాంగ్రెస్ పాలనలో మంత్రులతో సహా స్వయంగా ముఖ్యమంత్రితో కూడా ప్రజలకు కలిసే అవకాశం ఉందని అన్నారు. పదకొండు నెలలు అధికారంలో లేకపోతే కేటీఆర్, హరీష్ రావ్ లు తట్టుకోలేక నిస్సహాయ స్థితిలో మాట్లాడుతున్నారని అన్నారు. కేటీఆర్ కి ఇన్ని లక్షల కోట్ల సంపద ఎక్కడి నుంచి వచ్చిందో తెలంగాణ ప్రజలకి తెలుసనీ సత్యం శ్రీరంగం పేర్కొన్నారు.

## సత్యం శ్రీరంగం ఆధ్వర్యంలో ఘనంగా కాంగ్రెస్ మహిళా నాయకురాళ్ల జన్మదిన వేడుకలు...

**కూకట్ పల్లి నవంబర్ 11 వెలుతురు:**

కూకట్ పల్లి నియోజకవర్గం ఏ. బ్లాక్ మహిళా అధ్యక్షురాలు రమాదేవి, మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా మహిళా సెక్రటరీ రమ్య ల జన్మదిన వేడుకలు సోమవారం టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం ఆధ్వర్యంలో వారి నివాసంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బి. బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, బాలాజీ నగర్ డివిజన్ అధ్యక్షులు కృష్ణ రాజ్ పుత్, ఏఎంసి వైస్ చైర్మన్ ప్రకాష్ ముదిరాజ్, ఏఎంసి డైరెక్టర్ అరుణ్ గౌడ్, యూత్ కాంగ్రెస్ నాయకులు పర్వేజ్, పవన్, మహమ్మద్ నజీర్, అక్బర్, బి బ్లాక్ మహిళా అధ్యక్షురాలు సంధ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు స్వరూప గౌడ్, డివిజన్ మహిళా అధ్యక్షురాళ్లు రజిత, కృష్ణవేణి, రేణుక, భారతమ్మ తదితరులు పాల్గొని వారిని ఘనంగా శాలువాతో సత్కరించి కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.



## ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు వెంటనే విడుదల చేయాలి

### బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి లింగంగౌడ్ డిమాండ్

**హైదరాబాద్ వెలుతురు నవంబర్ 11:**




గత నాలుగు సంవత్సరాలుగా ఫీజు రీయింబర్స్మెంట్ చెల్లించకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని వెంటనే పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్స్ ,ఫీజు రీయంబర్స్మెంట్ విడుదల చేయాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ డిమాండ్ చేశారు. విద్యార్థుల భవిష్యత్తు పట్టించుకోరా అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కళాశాలలో పూర్తి ఫీజు కడితేనే ఒరిజినల్ ధ్రువపత్రాలు ఇస్తామని కళాశాల యాజమాన్యాలు కరాకండిగా చెబుతున్నాయని లింగం గౌడ్ పేర్కొన్నారు. చదువు పూర్తయిన సర్టిఫికెట్లు రాకపోవడంతో విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు. ఫీజు రియంబర్స్మెంట్కు అర్హత ఉన్నా కొత్తగా కాలేజీల్లో అడ్మిషన్ పొందే విద్యార్థుల దగ్గర నుంచి ముక్కు పిండి మరీ డబ్బులు వసూలు చేస్తున్నారని అన్నారు.

## గేట్ మీద పడి మృతి చెందిన విద్యార్థి కుటుంబానికి 5 లక్షల పరిహారం చెక్ ను అందించిన కలెక్టర్



**వెలుతురు, రంగారెడ్డి జిల్లా. నవంబర్ 11:**

రంగారెడ్డి జిల్లా హయత్ నగర్ ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఒకటవ తరగతి చదువుతున్న అజయ్ అనే విద్యార్థి ప్రమాదవశాత్తూ పాఠశాల గేట్ పడి మరణించినందున విద్యార్థి కుటుంబానికి 5 లక్షల రూపాయల పరిహారము చెక్కును జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు. అధికారులు పాల్గొన్నారు.

## జోరుగా టీడీపీ పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం..



**కూకట్ పల్లి నవంబర్ 11 వెలుతురు:**

తెలుగుదేశం పార్టీ హయాంలోనే అన్ని వర్గాల అభివృద్ధి జరిగిందని తెలుగుదేశం పార్టీ మాజీ కార్య నిర్వాహక కార్యదర్శి కంకణాల వెంకటసుబ్బయ్య అన్నారు. సోమవారం కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలోని బాలాజీ నగర్ డివిజన్ లోని మహారాష్ట్ర బ్యాంక్ ఎదురుగా బాలాజీ నగర్ డివిజన్ అధ్యక్షుడు సురేష్ బాబు ఆధ్వర్యంలో పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు కంకణాల వెంకటసుబ్బయ్య, చందర్ రావు, వాసిరెడ్డి ప్రసాద్, గుప్తా, ఐటిడిపి నాయకులు పాల్గొని సభ్యత్వ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ డివిజన్ ప్రజలు పార్టీ పై అభిమానంతో స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సభ్యత్వం తీసుకుంటున్నారని ఆనందం వ్యక్తం చేశారు.

## రాబోయే ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పని చేయాలి..

**కూకట్ పల్లి నవంబర్ 11 వెలుతురు:**



రాబోయే ఎన్నికల్లో తెలంగాణలో బిఆర్ఎస్ గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలని తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి బిఆర్ఎస్ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర రావు పిలుపునిచ్చారు. శేర్లింగంపల్లి వివేకానంద నగర్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు రావు కార్తీక్ రావు ఆదివారం కెసిఆర్ ని ఆయన వ్యవసాయ క్షేత్రంలో మర్యాదపూర్వకంగా కలిసి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా కార్తీక్ రావు మాట్లాడుతూ రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో లేదని ఎవరు ఆ ధైర్య పడవద్దని తర్వాత వచ్చేది మన ప్రభుత్వమేనని బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు అంతా రెట్టింపు ఉత్సాహంతో ప్రజలతో మమేకమై ఉండాలని టిఆర్ఎస్ పార్టీ అధినేత కెసిఆర్ సూచించారు అని తెలిపారు.

## నారాయణపూరం మండల మాదిగ జర్నలిస్ట్ ఫోరమ్(MJF) కమిటీ నియామకం

అధ్యక్షునిగా చింతకింది సుధాకర్

ప్రధాన కార్యదర్శిగా సిరిపంగి బాలరాజు



**సంస్థాన్ నారాయణపూరం మండలం వెలుతురు నవంబర్ 11:** సంస్థాన్ నారాయణపూరం మండల మాదిగ జర్నలిస్టు ఫోరం (MJF) కమిటీని సోమవారం ఎన్నుకున్నారు. మండల కమిటీ అధ్యక్షునిగా చింతకింది సుధాకర్, ప్రధాన కార్యదర్శిగా సిరిపంగి బాలరాజు, ఉపాధ్యక్షుడిగా ఉప్పలపల్లి బాలు, గౌరవాధ్యక్షునిగా వలిగొండ యాదయ్య, సహాయ కార్యదర్శిగా అనిల్, కోశాధికారిగా కురుమతి రమేష్ లను ఎన్నుకున్నారు. ఎం.జె.ఎఫ్ ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షులు జీడిమడ్ల రవీందర్ హాజరై నియామక పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో కలకొండ సంజీవ, రేవనపల్లి బుగ్గరాములు,వలిగొండ మాధవ్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ పై పేట పోలీస్ స్టేషన్లో పిర్యాదు..

**సీఎం, మంత్రి పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని BRS శ్రేణుల డిమాండ్..**



**వెలుతురు న్యూస్ సూర్యాపేట నవంబర్ 11:** BRS అధినేత కేసీఆర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి లపై చట్టపరమైన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తూ BRS శ్రేణులు సూర్యాపేట పట్టణ పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేశారు. ఈ సందర్భంగా సోమవారం పలువురు BRS శ్రేణులు స్థానిక పోలీస్ స్టేషన్ లో పిర్యాదు అందజేసి సీఎం రేవంత్, మంత్రి వెంకట్ రెడ్డి వ్యాఖ్యలను ఖండించారు. ఈ కార్యక్రమంలో BRS రాష్ట్ర కార్యదర్శి వై. వెంకటేశ్వర్లు, పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు సవరాల సత్యనారాయణ, బూర బాలసైదులు గౌడ్, కౌన్సిలర్లు తాహెర్ పాషా, మడిపెల్లి విక్రమ్, నాయకులు ఆకుల లవకుశ, బత్తుల జానీ యాదవ్, గండూరి కృపాకర్, బత్తుల రమేష్, అబ్దుల్ రహీం (పిల్లు), దేశగాని శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## చదువుతోపాటు, క్రీడలను ప్రోత్సహించాలి

క్రీడలు మానసిక దృడత్వానికి దోహదపడతాయి

అడిషనల్ ఎస్పీ నాగేశ్వరావు





**వెలుతురు న్యూ సూర్యాపేట నవంబర్ 11**

విద్యార్థులు చదువుతోపాటు క్రీడల పట్ల శ్రద్ధ చూపాలని అడిషనల్ ఎస్పీ నాగేశ్వరావు అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ఎస్ జి ఎం క్రికెట్ అకాడమీ కుడ కుడ రోడ్డులో నిర్వహించిన నారాయణ ప్రీమియం లీగ్ నల్గొండ జోన్, ఎన్ పి ఎల్ జోన్ లెవెల్ క్రీడలు ప్రారంభించి మాట్లాడారు. విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలు మానసిక ఎదుగుదలను పెంపొందిస్తాయని క్రీడల ద్వారా శరీర, మానసిక దృఢత్వం పెంపొందించుతుందని అన్నారు. ప్రతి విద్యార్థి క్రీడల పట్ల శ్రద్ధ చూపాలని కోరారు. నారాయణ స్కూలు ఇలాంటి క్రీడలు నిర్వహించడం చాల అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో డిజిఎం రమణారెడ్డి, ఏజిఎం రమేష్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, ప్రిన్సిపల్ లు పుష్పలత, నరేష్, హరిత, సైదులు, దివ్య, కోహిత తదితరులు పాల్గొన్నారు.

# నేడు ఢిల్లీకి సిఎం రేవంత్

## కాంగ్రెస్ అగ్రనేతలతో భేటీ

**హైదరాబాద్,నవంబర్11( వెలుతురు):**



తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరోసారి ఢిల్లీ బాట పట్టనున్నారు. మంగళవారం ఉదయం హైదరాబాద్ నుంచి ఆయన ఢిల్లీ బయలుదేరి వెళ్లనున్నారు. అందులోభాగంగా దేశ రాజధాని ఢిల్లీలోని ఏఐసీసీ పెద్దలతో ఆయన సమావేశం కానున్నట్లు తెలుస్తోంది. తెలంగాణలో చోటు చేసుకుంటున్న రాజకీయ పరిణామాలను ఏఐసీసీ ముఖ్య నేతలకు సీఎం రేవంత్ వివరించనున్నట్లు సమాచారం. మరోవైపు సీఎం రేవంత్ మళ్లీ హస్తినకు పయనం కావడం రాష్ట్ర రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. రాష్ట్రంలో త్వరలో ఎమ్మెల్సీ ఎన్నికలు షెడ్యూల్ విడుదల కానుంది. ఈ నేపథ్యంలో సీఎం రేవంత్ ఢిల్లీ టూర్.. రాష్ట్ర పార్టీ నేతల్లో తీవ్ర ఆసక్తికరంగా మారింది. ఈ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పార్టీ తరుపున బరిలో దిగేందుకు చాలా మంది ఆసక్తి కనబరుస్తున్నారు. దీంతో ఆయా ఆశావాహుల్లో తీవ్ర ఉత్కంఠ నెలకొంది.

# పిల్లలమర్రి శివాలయాలకు పోటెత్తిన భక్తజనం

భారీగా శివ దీక్షా స్వీకరించిన స్వాములు

ప్రత్యేక రుద్రాక్షాలంకరణలో సాంబ శివుడు

**వెలుతురు న్యూస్ సూర్యాపేట నవంబర్ 11 :** సూర్యాపేట మున్సిపల్ పరిధిలోని పిల్లలమర్రి శివాలయాలకు కార్తీక సోమవారం పురస్కరించుకొని భక్తులు పోటెత్తారు. తెల్లవారు జామున 3 గంటల నుండే భక్తులు తరలివచ్చి కార్తీక దీపాలు వెలిగించారు. ముందుగా కార్తీక దీపాలు వెలిగించి రుద్రాభిషేకంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.

**భజనలతో హెూరెత్తించిన స్వాములు**

శివ, అయ్యప్ప దీక్షా స్వాములు దేవాలయంలో భజనలు చేస్తూ భక్తి పారవశ్యంలో మునిగితేలారు. పరమశివున్ని కీర్తిస్తూ పాటలు పాడారు. అధిక సంఖ్యలో శివ స్వాములు దీక్షను స్వీకరించారు.



**రుద్రాక్షాలతో ప్రత్యేకాలంకరణ**

పిల్లలమర్రి ఎరకేశ్వర స్వామి దేవాలయంలో సాంబశివున్ని ప్రత్యేకంగా అలంకరించిన రుద్రాక్షలతో దర్శనం ఇచ్చారు.



# ధాన్యం రైతుల ధర్నా , వికారాబాద్ ఘటన , కాంగ్రెస్ వైఫల్యాల పై మండిపడ్డ మాజీమంత్రి జగదీష్ రెడ్డి




**వెలుతురు న్యూస్ సూర్యాపేట నవంబర్ 11**

కాంగ్రెస్ సంవత్సర పాలనలో పరిస్థితులు తారుమారైయ్యాయి. అభివృద్ధి ఆగి ప్రభుత్వ శాఖలన్ని పడకేసాయి,కేవలం వైఫల్యాల పై గొంతెత్తున్న వారిని అణచివేసేందుకు పోలీస్ శాఖ మాత్రమే పనిచేస్తుంది. ప్రభుత్వ శాఖలన్ని వైఫల్యం చెందాయి.ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన ఆహారం లేక విద్యార్థులు ఆసుపత్రి పాలు అవుతున్నారు,ప్రభుత్వ ఆసుపత్రుల్లో మందులు లేవు, సాగు నీరు లేక , మద్దతు ధర లేక రైతులు రోడ్డెక్కి ప్రభుత్వం పై తిరుగుబాటు చేస్తున్నారు.కొత్తగా ఇళ్ళు కట్టించేదిపోయి ఉన్నయి కూలగొడుతున్నారు. వికారాబాద్ ఫార్మా కంపెనీకి వ్యతిరేకంగా స్థానికులు అధికారులను ప్రతిఘటిస్తున్నారు.ధాన్యం , పత్తి కొనే దిక్కులేదు నామ మాత్రంగా కొనుగోలు కేంద్రాలు ప్రారంభిస్తున్నారు అని ఎద్దేవా చేశారు. ప్రభుత్వ నిర్లక్ష్యం దళారులకు కొమ్ముకాస్తున్నట్లుగా ఉంది. దళారుల చేతుల్లో రైతుల దోపిడీకి కారణం మంత్రులే,రైతులను దోపిడీ సొమ్ము వందల కోట్లు చేతులు మారుతున్నాయి,చివరి గింజ వరకు మద్దతు ధరకు కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు బొనస్ ని బోగస్ చేసి రైతులను దళారుల పాలు చేశారు అన్నారు.రైతుల దగా పై ప్రభుత్వ కుట్రను త్వరలోనే బయటపెడతాం అన్నారు. వికారాబాద్ లో ప్రభుత్వ దుర్మార్గాన్నీ ఎదిరించి ఆత్మరక్షణకై రైతులు దాడులకు దిగాల్సిన పరిస్థితి వచ్చింది అన్నారు.ప్రభుత్వ పరిపాలనకు వికారాబాద్ దాడి ఘటనే నిదర్శనం,ఇచ్చిన హామీల పై నిలదీస్తుంటే బాంబులు వేస్తామంటున్నారు.రేవంత్ మాటలు సీఎం హోదాను దిగజార్చేలా ఉన్నాయి. సంపుతాం,నరకుతామనే కాంగ్రెస్ పాలసీని మేము పాటించి ఉంటే శవాలు దొరక్కుండా చేసేవాళ్ళం త్వరలోనే నల్లగొండ మంత్రి సహా సీఎం వరకు అందరి బండారం బయటపెడతాం. మూసీ కంటే దుర్గంధమైన నోరుతో కేసీఆర్ ని దూషిస్తున్నారు.అడ్డగోలుగా దూషిస్తే విసునూరు గడిలో శత్రువుల నోట్లో దుర్గంధం పోసినట్లు మీ నోళ్ళల్లో మూసీ నీళ్ళు పోయడం ఖాయం.ఏడాదిలోనే ప్రభుత్వం ఫెయిల్ అయినందుకు సిగ్గుపడండి. ఇక్కడ మీ నిర్వాకం చాలదని పక్క రాష్ట్రాల్లో ప్రచారం చేసి అక్కడ ఎసరు పెడుతున్నారు. రేవంత్ వ్యవహారంతో కాంగ్రెస్ కి ఇక చివరి రోజులే అని హెచ్చరించారు.

# ఆంధ్ర ప్రాంత ఉద్యోగులను వెంటనే రిలీవ్ చేయాలి

**నిబంధనలకు విరుద్ధంగా పాలమూరులో 11 ఏళ్లుగా విధులు**

**రేపటిలోగా రిలీవ్ చేయకుంటే చీఫ్ సెక్రటరీని కలిసి ఫిర్యాదు చేస్తాం**

**బిసి పొలిటికల్ జెఎసి చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్**

**మహబూబ్ నగర్ వెలుతురు నవంబర్ 11:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి అధికారికంగా కేటాయించబడినప్పటికీ కొంతమంది ఎక్సైజ్ కానిస్టేబుళ్లు ఇంకా మహబూబ్‌నగర్ జిల్లాలోనే కొనసాగుతున్నారని, వారిని తక్షణమే రిలీవ్ చేయాలని బిసి పొలిటికల్ జెఎసి చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు సోమవారం మహబూబ్ నగర్ జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి గారికి మరియు జిల్లా ఎక్సైజ్ అధికారి కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. అనంతరం రాచాల మీడియాతో మాట్లాడుతూ కె.రామచంద్ర (కర్నూలు ఆంధ్ర ప్రదేశ్), కె. వేణుగోపాల్ (కర్నూలు ఆంధ్ర ప్రదేశ్), కె.వెంకటేశులు (అనంతపురం ఆంధ్ర ప్రదేశ్), కె సూర్యనారాయణ (కర్నూలు ఆంధ్ర ప్రదేశ్) ఆర్.నర్సింహ (నల్గొండ తెలంగాణ) లను 11/01/2013న మహబూబ్‌నగర్ జిల్లా నుండి అధికారికంగా రిలీవ్ చేసి, ఆంధ్రప్రదేశ్‌లోని వారి సంబంధిత అధికారులకు నివేదించమని ఆదేశించినప్పటికీ, కొంతమంది అధికారులు రిలీవింగ్ ప్రక్రియను ఆలస్యం చేశారని అవేదన వ్యక్తం చేశారు. ఈ కానిస్టేబుళ్ల కొనసాగింపు తెలంగాణ రాష్ట్ర సిబ్బందికి సరైన ఉపాధి మరియు సీనియారిటీ ప్రయోజనాలకు ఆటంకం కలిగించిందని, బాధిత తెలంగాణ ఉద్యోగులు లేవనెత్తిన అభ్యంతరాలను విస్మరించి, స్థానిక అభ్యర్థులను పట్టించుకోకుండా సంబంధిత కానిస్టేబుళ్లకు అనుకూలమైన స్థానాలు, సీనియారిటీని అధికారులు



కేటాయించారని ఆరోపించారు. గౌరవ జస్టిస్ అభినంద్ కుమార్ షావిలి మరియు జస్టిస్ లక్ష్మీ నారాయణ అలిశెట్టి గార్లతో కూడిన హైకోర్టు ధర్మాసనం తేది 22/10/2024న ఆంధ్ర ఉద్యోగులు వేసిన రిట్ పిటిషన్ WP (TR) నం. 216 ఆఫ్ 2017 ను కొట్టివేసిందని, కానిస్టేబుళ్ల కేటాయింపును కోర్టు సమర్థించిందని, 10/01/2013 నాటి ప్రొసీడింగ్స్ ప్రకారం వారి సంబంధిత స్థానిక జిల్లాలు, ఆంధ్ర విభజనతో ఇప్పుడు ఆంధ్రప్రదేశ్‌కు చెందినవని, వారు తెలంగాణలో న్యాయబద్ధంగా ఉండలేరని, ఆంధ్రప్రదేశ్‌లోని వారికి కేటాయించిన జిల్లాలకు తక్షణమే తరలించాలని ఆదేశించింది అని తెలిపారు. తెలంగాణలో వారి సేవలను కొనసాగించడానికి అనుమతించడంలో అర్హత లేదని నిర్ధారించింది ఇతర ప్రాంతాల కానిస్టేబుళ్లను మహబూబ్‌నగర్ జిల్లా నుండి తక్షణమే రిలీవ్ చేయాలని లేనిపక్షంలో ఈ విషయాన్ని చీఫ్ సెక్రటరీ మరియు ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో బిసి పొలిటికల్ జెఎసి నాయకులు గోనెల శ్రీనివాస్ ముదిరాజ్, అంజన్న యాదవ్, మహిందర్ నాయుడు, రమేష్ సాగర్, బంజారా గిరిజన విద్యార్థి సమాఖ్య రాష్ట్ర ఇంచార్జి సంతోష్ రాథోడ్ తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు పెద్ద మాయగాడు

## ట్విటర్ వేదికగా పలు విమర్శలు సంధించిన వైఎస్ జగన్



**అమరావతి, నవంబర్ 11 వెలుతురు:**

చంద్రబాబు ఎన్ని వేషాలైనా వేస్తాడు.. మాయచేస్తాడు.. మభ్యపెడతాడు.. ఇది ఆయన నైజాం.. అని మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ట్విటర్ వేదికగా విమర్శించారు. తాజాగా విజయవాడ నుంచి శ్రీశైలం వరకూ సీ–ప్లేన్ ద్వారా చేసిన పర్యటన ఇలాంటిదే. సెల్‌ఫోన్, కంప్యూటర్లు కూడా తానే కనిపెట్టానని రెండు దశాబ్దాలుగా కబుర్లు చెప్తున్న చంద్రబాబు, ఇప్పుడు సీ–ప్లేన్ మీద కూడా కహానీలు మొదలెట్టేశారు. దేశంలోనే తొలిసారి అన్నట్టు, మరెక్కడా లేనట్టు, సీ–ప్లేన్ నడిపితే చాలు రాష్ట్రాభివృద్ధి జరిగిపోయినట్టు బిల్డప్ ఇస్తున్నారు. చంద్రబాబు బిల్డప్, ఎల్లోమీడియా డప్పాలు చూస్తుంటే పిట్టలదొర డైలాగులు గుర్తుకు వస్తున్నాయి. ఓవైపు వైఎస్ఆర్సీపీ ప్రభుత్వంలో ప్రజల సంపదగా నిర్మిస్తూ సృష్టించిన మెడికల్ కాలేజీలు, పోర్టులను ప్రైవేటీకరిస్తూ, స్కాంలు చేస్తూ తన మనుషులకు తెగనమ్ముతూ, మరోవైపు దీనిమీద ప్రజల్లో చర్చ జరగకూడదనే సీ–ప్లేన్‌తో అభివృద్ధి ఏదో జరిగి పోయినట్లు పబ్లిసిటీ స్టంట్లు చేస్తున్నారు అని జగన్ వ్యాఖ్యానించారు. ప్లేన్ ఇప్పటిది కాదు. దాదాపు 114 ఏళ్ల క్రితమే 1910లో నడిచింది. మన దేశంలో కేరళలో 2013లో మొదలయ్యి తర్వాత నిలిపేశారు. గుజరాత్‌లో 2020లో సర్వీసులు నడవటం మొదలుపెట్టినా అవి కూడా పలుమార్లు నిలిచిపోయాయి. ప్రతిరాష్ట్రంలోనూ అనేక రిజర్వాయర్లు, డ్యాంలు ఉన్నాయి. మరి ఎందుకు ఆయా రాష్ట్రాల్లో ఇలాంటి ప్రయోగాలు కొనసాగడం లేదు? అని వైఎస్ జగన్ ప్రశ్నించారు. సీప్లేన్ ఆపరేషన్స్‌లో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, సాంకేతిక సమస్యలు, ప్రయాణికుల భద్రతాపరమైన అంశాలతోపాటు నిర్వహణా భారం దీనికి ప్రధాన కారణాలని అనేక మీడియా సంస్థలు కథనాలను ప్రచురించాయి. ఇలాంటి 14 మంది ప్రయాణికుల సీ–ప్లేన్ సర్వీసులను అభివృద్ధికి ఒక ప్రమాణంగా చంద్రబాబు గొప్పగా చెప్పుకోవడం, దాన్ని ఎల్లోమీడియా కీర్తించడం, పరస్పరం డప్పాలు కొట్టుకోవడం కాదా? అని జగన్ నిలదీశారు. సంపద సృష్టించడమంటే ప్రభుత్వ రంగంలో పోర్టులు నిర్మించి తద్వారా అభివృద్ధిచేసి ప్రభుత్వానికి ఆదాయం కల్పించడం, ప్రభుత్వరంగంలో మెడికల్ కాలేజీలు కట్టి ప్రజలకు అందుబాటులోకి ఉచితంగా నాణ్యమైన, అత్యాధునిక వైద్యాన్ని అందించడం లాంటి కార్యక్రమాలు చంద్రబాబూ? సీ–ప్లేన్‌మీద పబ్లిసిటీ స్టంట్లు కావ అని జగన్ ఎద్దేవా చేశారు. చంద్రబాబు రూ.8,480 కోట్లతో ప్రభుత్వ రంగంలో, మారుమూల ప్రాంతాల్లో అత్యాధునిక వైద్యాన్ని అందుబాటులోకి తెస్తూ, తద్వారా మల్టీ స్పెషాల్టీ ఆస్పత్రిని తీసుకొస్తూ, కొత్తగా 17 మెడికల్ కాలేజీలు కట్టడం సంపద సృష్టి అవుతుందా? లేక వాటిని ప్రైవేటీకరిస్తూ మీ మనుషులకు స్కామ్‌లు చేస్తూ అమ్మాలనుకోవడం సంపద సృష్టి అవుతుందా? అని జగన్ ప్రశ్నించారు.

# పి ఆర్ సి ని వెంటనే అమలు చేయాలి.

రాష్ట్ర అధ్యక్షులు మట్టపల్లి రాధాకృష్ణ



ప్రధాన కార్యదర్శి కడపర్తి శ్రీనివాస్ నాయుడు — నిమ్మల శ్రీనివాస్ అధ్యక్షుడు,

**వెలుతురు న్యూస్ సూర్యాపేట నవంబర్ 11:** ఉపాధ్యాయ, ఉద్యోగులకు పిఆర్సి ని వెంటనే అమలు చేయాలని టి పి టి యు రాష్ట్ర అధ్యక్షులు మట్టపల్లి రాధాకృష్ణ ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం జిల్లాకేంద్రంలోని టి పి టి యు కార్యాలయంలో ఏర్పాటు చేసిన జిల్లా సర్వసభ్య సమావేశంనకు హాజరై మాట్లాడారు. జీవో నెంబర్ 317 పై క్యాబినెట్ సబ్ కమిటి నివేదికను అమలుపర్చాలని, ఉద్యోగులకు సంబందించిన అన్ని రకాల పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. మోడల్ స్కూలు ఉపాద్యాయులకు 010 హెడ్ ద్వారా వేతనాలు చెల్లించాలని అన్నారు. అనంతరం సూర్యపేట జిల్లా నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారిగా కల్లూరి నాగయ్య, పరిశీలకులుగా ఏ రమేష్ వ్యవహారించారు. గౌరవ అధ్యక్షులు గా చిలుక శ్రీనివాస్, జిల్లా అధ్యక్షులు గా నిమ్మల శ్రీనివాస్, సహ అధ్యక్షులు గా ముంత శ్రీనివాస్, సిహెచ్ పద్మ , ఎస్ అరుణ , బచ్చుపల్లి శంకర్రావు జెడ్ పి హెచ్ ఎస్ పాత సూర్యాపేట ఉపాధ్యక్షులుగా సైదులు,ధర్మయ్య,స్వరూప, ప్రధాన కార్యదర్శిగా కడపర్తి శ్రీనివాస నాయుడు. ఆర్థిక కార్యదర్శి గా గుణగంటి కృష్ణ, కార్యదరులుగా స్నేహలత, హరికృష్ణ, సైదులు, నవీన, మీడియా ఇన్ చార్జీ గా ఏ సత్యనారాయణ తదితరులు ఎన్నికయ్యారు. వీరికి ఎన్నికల పరిశీలకులు కే నాగయ్య నియామక పత్రాలు అందించారు. ఈ సమావేశంలో వివిధ మండలాల భాద్యులు ఉదయ్, కేశయ్య. ఉపేందర్, వాసు, రమేష్, వీరన్న, వీరబాబు బోసు, ఫర్దార్సింగ్, బుట్రశ్రీను, శ్రీనివాస్ రెడ్డి, అంజయ్య, ధర్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# జగన్ తీరు అవివేకానికి, అజ్ఞానానికి నిదర్శనం

ప్రజలు ఓట్లేసింది.. ఇంట్లో కూర్చోవటానికా..?

ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల



**విజయవాడ, నవంబర్ 11 వెలుతురు:** మాజీ మంత్రి తీరు చూస్తుంటే అవివేకానికి, అజ్ఞానానికి నిదర్శనంగా ఉందని ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల అన్నారు. అత్త మీద కోపం దుత్త మీద చూపించినట్లుంది వైసీపీ అధ్యక్షులు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తీరు అంటూ సెటైర్ విసిరారు. అసెంబ్లీ మీద అలగడానికో.. మైకు ఇస్తేనే పోతానని మారం చేయడానికో కాదు ప్రజలు ఓట్లేసింది.. ఇంట్లో కూర్చొని సొంత మైకుల్లో మాట్లాడేందుకు కాదు మిమ్మల్ని ఎమ్మెల్యేగా గెలిపించింది అని అన్నారు. “మీ స్వయం కృతాపరాధం మిమ్మల్ని ప్రతిపక్ష హోదాకి దూరం చేస్తే... ఆ హోదా ఇస్తేనే అసెంబ్లీలో అడుగుపెడతా అనడం మీ అవివేకానికి, అజ్ఞానానికి నిదర్శనం. అసెంబ్లీ అనేది ప్రజాస్వామ్య దేవాలయం. ప్రజల పట్ల, ప్రజా సమస్యల పట్ల అధికార పక్షాన్ని నిలదీసేందుకు ప్రజలు ఇచ్చే గొప్ప అవకాశం” అని చెప్పుకొచ్చారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలకు దిక్కులేదని విమర్శించారు. మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీలు అమలుకు నోచుకోలేదన్నారు. రాష్ట్రంలో శాంతి భద్రతలకు విఘాతం కలుగుతోందన్నారు. మహిళలపై దాడులు ఆగడం లేదని... ఇసుక మాఫియా రాజ్యమేలుతోందని వ్యాఖ్యలు చేశారు. బెల్టు షాపుల దందాను అరికట్టలేదని... ఐదు నెలలైనా ఒక్క ఉద్యోగం భర్తీ కాలేదన్నారు. రోజు రోజుకు నిరుద్యోగం పెరుగుతోందన్నారు. ప్రభుత్వ వైఫల్యాలపై ప్రజా గొంతుక అయ్యే అవకాశం వైసీపీకి ప్రజలు ఇస్తే... ప్రతిపక్షం ఇస్తేనే వస్తాం అనడం సిగ్గు చేటన్నారు. ప్రతిపక్షం లేకుంటే సభలోనే ప్రజాపక్షం అవ్వాలన్న ఇంగితం కూడా లేకపోవడం బాధాకరమన్నారు.

# తెలంగాణలో 13మంది ఐఎఎస్‌ల బదిలీ

**జీహెచ్ఎంసీ కమిషనర్‌గా ఇలంబరితి**

**బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శిగా ఇ.శ్రీధర్**

**పర్యాటక శాఖకు స్మితా సబర్వాల్**

**హైదరాబాద్,నవంబర్11( వెలుతురు):** తెలంగాణలో 13 మంది ఐఏఎస్ అధికారులను రాష్ట్ర ప్రభుత్వం బదిలీ చేసింది. జీహెచ్ఎంసీ కమిషనర్‌గా ఇలంబరితిని నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శిగా ఇ.శ్రీధర్‌ను నియమిస్తూనే....దేవాదాయ శాఖ కమిషనర్‌గా ఇ. శ్రీధర్‌కు అదనపు బాధ్యతలు అప్పగించారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఉత్తర్వులు జారీ చేశారు. పర్యాటకం, సాంస్కృతిక, యువజన సర్వీసులు కార్యదర్శిగా స్మిత సబర్వాల్‌ను నియమించారు. రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ కార్యదర్శిగా అదనపు బాధ్యతల్లో స్మిత సబర్వాల్ కొనసాగనున్నారు. మహిళ, శిశు సంక్షేమం, ఎస్సీ అభివృద్ధి శాఖ కార్యదర్శిగా అనిత రామచంద్రన్, రవాణాశాఖ కమిషనర్‌గా కె. సురేంద్ర మోహన్, ఎక్సైజ్ శాఖ డైరెక్టర్‌గా సీహెచ్ హరికిరణ్, ట్రాన్స్ కో సీఎండీగా డి. కృష్ణ భాస్కర్ నియమిస్తూనే డిప్యూటీ సీఎం ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా అదనపు బాధ్యతల్లో కృష్ణభాస్కర్ కొనసాగనున్నారు. ఆరోగ్యశ్రీ ట్రస్టు సీఈవోగా శివశంకర్, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి డైరెక్టర్‌గా సృజన, ఇంటర్ బోర్డు కార్యదర్శిగా ఎస్. కృష్ణ ఆదిత్యలు నియమితులయ్యారు.

## సహ ఉద్యోగి సురేష్ కు శ్రద్ధాంజలి ఘటించిన మేడ్చల్ మల్కాజ్గిరి కలెక్టరేట్ స్టాఫ్ మరియు అదనపు కలెక్టర్ రెవిన్యూ విజయేందర్ రెడ్డి



**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా వెలుతురు నవంబర్ 11:**
సోమవారం రోజున మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టరేట్ మీటింగ్ హాల్ లో మత్స్య శాఖ లో జూనియర్ అసిస్టెంట్ గ పని చేస్తున్న సురేష్ నిన్న సాయంత్రం మరణించడం జరిగినందున ఆయనకి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్బంగా ఏ ఓ రామ్ మోహన్ మాట్లాడుతూ సురేష్ చాల మంచి వ్యక్తి అని తమ వృత్తి పట్ల మంచి పేరు సంపాదించుకున్నది అలాగే మన అందరం కూడా తమ తమ వ్యక్తిగత ఇబ్బందులు ఎన్ని ఉన్న ఉద్యోగంలో ఒత్తిడి ఉన్న ఎవరికీ వారు తమ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని ఎప్పటికప్పుడు హెల్త్ చెకప్ చేపించుకొని జాగ్రత్తగా ఉండాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో డి ఎం సివిల్ సుప్లిఎస్ ఎల్ సుగుణ భాయ్ తదితరులు పాల్గొన్నారు.

## పొజిషన్లో ఉన్నవారికి ఇళ్ల పట్టాలు మంజూరు చేయాలి.
### - బికేఏంయు





**సంగారెడ్డి జిల్లా వెలుతురు నవంబర్ 11:**
సదాశివపేట లోని సర్వే నెం 260లో వేసుకొన్న పూరి గుడిసె వేసుకుని పోసిషన్ లో ఉన్న వారికి పట్టాలు మంజూరు చేయాలని బికేఏంయు ఆధ్వర్యంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ మాధురి గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా బికేఏంయు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వినోద తాజుద్దీన్ సంయుక్తంగా మాట్లాడుతూ గత ఏడు సంవత్సరాల క్రితం పూరి పాకాలు వేసుకొని అక్కడే నివసిస్తున్న నిరుపేదలకు పట్టాలు మంజూరు చేయాలని గత ప్రభుత్వ హయాంలో అనేక దఫాలుగా మొర పెట్టుకున్నప్పటికీ పట్టాలు మంజూరు కాలేదు గత ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే పేదలు వేసుకున్న గుడిసెలకు పట్టాలు మంజూరు చేస్తాం అలాగే స్థలం ఉన్న కట్టుకొని స్థితిలోలే ని వారికి గృహ నిర్మాణానికి ఆరు లక్షల రూపాయలు ఇస్తామని హామీ ఇచ్చారు అట్టి ఆమెని రాష్ట్ర ప్రభుత్వం నిలబెట్టుకోవాలని వారుప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అక్కడ ఎలాంటి మౌలిక సదుపాయాలు లేకున్న ఎండకు వానకు చలికి అక్కడే నివాసాలు ఉండి జీవితాలలు గడుపుతున్న నిరుపేదలకు వెంటనే రాష్ట్ర ప్రభుత్వం పోసిషన్ పట్టాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు ఇంకా ఈ కార్యక్రమంలో పాండు, అజిత్ ఖాన్, వీరేశం యాకబ్అలి, సాదిక్ అలీ, టేకు లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## అశోక హొటల్ లో ఘనంగా కేక్ మిక్సింగ్ ఫెస్ట్




**వెలుతురు హైదరాబాద్ నవంబర్ 11:**
క్రిస్మస్ వేడుకలకు భాగ్యనగరం సిద్ధమవుతోంది. లకిడికపుల్ లోని అశోక హొటల్ లో కేక్ మిక్సింగ్ ఫెస్ట్ తో క్రిస్మస్ సంబరాలు ప్రారంభించారు వివిధ రకాల డ్రై ఫ్రూట్స్, దేశీయ మద్యంతో పాటు ఖరీదైన వైన్ తో కేక్ తయారీకి అవసరమైన మిక్సింగ్ను తయారు చేశారు ఈ కేక్ మిక్సింగ్ను డిసెంబర్ రెండో వారం వరకు నానబెట్టి సోక్ చేసి చివరగా కేక్ తయారీని ప్రారంభిస్తామని హొటల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ తేజస్విని రెడ్డి , వైస్ ప్రెసిడెంట్ మహమ్మద్ జావేద్ లు తెలిపారు ఈ సందర్భంగా హొటల్ సిబ్బంది ఉల్లాసంగా ఉత్సాహంగా పోటీపడి కేక్ మిక్స్ చేశారు.

## బాచారంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన బీఆర్ ఎస్ నాయకులు



**వెలుతురు. అబ్దుల్లా పూర్ మెట్, నవంబర్ 11:**
అబ్దుల్లాపూర్ మెట్ మండలంలోని బాచారం గ్రామంలో ప్రారంభించిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సోమ వారం సందర్శించిన మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కొత్త కిషన్ గౌడ్ , తాము జిల్లా బిఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు మంచి రెడ్డి కిషన్ రెడ్డి ఆదేశాల మేరకు పార్టీ నాయకులతో కలిసి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు పూజారి చక్రవర్తి గౌడ్ ,ధనుంజయ్ గౌడ్ ,బొడిగే రమేష్,మాజీ ఎంపీటీసీ సీక సాయి గౌడ్ ,శ్రీనివాస్, నరసింహ చారి, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్న వడ్లతో పాటు పెద్ద వడ్లను కొనుగోలు చేసి, రైతులకు గిట్టుబాటు ధర ఇవ్వాలని అధికారులను కోరారు

## బస్తీ దవాఖానా, మోడల్ మార్కెట్, గాజులరామారంలో
# మెడికల్ ఆఫీసర్ పదవి నుండి తొలగింపు

**మెడ్చల్-మల్కాజ్గిరి జిల్లా వెలుతురు నవంబర్ 11:**
బస్తీ దవాఖానా, మోడల్ మార్కెట్, గాజులరామారం, మెడ్చల్-మల్కాజ్గిరి జిల్లా లో మెడికల్ ఆఫీసర్ గా ఉన్న డాక్టర్ జి. ప్రణీత్ తన విధుల పట్ల నిర్లక్ష్యం ప్రదర్శించారని మరియు పలు సార్లు గమనింపజేసినా, తన విధులు నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరించారని, బాధ్యత మరియు నిబద్ధత లోపించినట్లు








గుర్తించబడింది. జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారి ఆకస్మిక తనిఖీ జరపగా, డాక్టర్ ప్రణీత్ నియమిత సెలవుల మంజూరు లేకుండా గైర్హాజరు అయినట్లు మరియు సదరు దవాఖానాలో పరిపాలనా నియమాలు పాటించలేదని , ఈ నిర్లక్ష్యం కారణంగా రోగులకు, ముఖ్యంగా రెగ్యులర్ చెక్-అప్స్ మరియు టి-డయాగ్నస్టిక్స్ కోసం వచ్చే రోగులకు తీవ్ర అసౌకర్యం కలిగింది. ప్రజా ఆరోగ్యాన్ని కాపాడడానికి, నిరంతర వైద్య సేవల అందుబాటును నిర్ధారించడానికి ఈ నిర్ణయం తీసుకోవలసి వచ్చింది. దీంతో, డాక్టర్ జి. ప్రణీత్ ను మెడికల్ ఆఫీసర్ పదవి నుండి తక్షణమే తొలగిస్తున్నట్టు ఆదేశాలు జారీ చేశారు అదనంగా, మెడ్చల్-మల్కాజ్గిరి జిల్లా వైద్య సేవల్లో పనిచేసే డాక్టర్లు మరియు సిబ్బంది అందరూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలను ఖచ్చితంగా పాటించాలని డాక్టర్ రఘునాథ్ స్వామి ఆదేశించారు. ప్రజలకు సేవల అందించడంలో ఏదైనా లోపం ఉంటే, సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు.

# రాజ్య సభ సభ్యుడు లక్ష్మణ్ ను కలిసిన భూ నిర్వాసితులు



**వెలుతురు. చౌటుప్పల్, నవంబర్ 11:**
చౌటుప్పల్ ట్రి బుల్ ఆర్ భూనిర్వాసిత రైతులు,ప్లాట్ ఓనర్లు రాజ్యసభ సభ్యుడు,బిజెపి రాష్ట్ర మాజీ అధ్యక్షులు ,డాక్టర్ కే లక్ష్మణ్ ను సోమవారం చౌటుప్పల్ మార్కెట్ యార్డులో కలిశారు. ఈ సందర్భంగా రైతులు నార్త్ సైడ్ ట్రి బుల్ ఆర్ అలైన్మెంట్ నీ ఓ ఆర్ ఆర్ నుండి 28 కిలోమీటర్ల కి పరిమితం చేశారని దీని వల్ల చౌటుప్పల్, భువనగిరి ,గజ్వేల్ మున్సిపాలిటీలు రెండు ,మూడు భాగాలుగా విడిపోతున్నవని,40 కిలోమీటర్లకు అలైన్మెంట్ మార్చితే మున్సిపాలిటీ విడిపోకుండా గ్రామీణ ప్రాంతాలు కూడా అభివృద్ధి చెందుతాయని గ్రీన్ ఫీల్డ్ రోడ్ అంటేనే గ్రామీణ ప్రాంతాలను కలుపుకోవాలి అని, మున్సిపాలిటీ లోని భూముల బహిరంగ మార్కెట్ వాల్యూ సుమారుగా 2-5 కోట్లు, హెచ్ఎండిఏ ప్లాట్లు గజానికి సుమారుగా 20 వేలు ఉండగా, ప్రభుత్వం మాత్రం నష్టపరిహారము ఎకరాకి 20 నుంచి 30 లక్షలు, హెచ్ఎండి ప్లాట్లలో గజానికి 5-6 వేలు వరకే ఇస్తా మంటున్నారని, గతంలో తమ భూములను ప్రభుత్వ ప్రాజెక్టులు అయిన నేషనల్ హైవేల కోసం, విద్యుత్ స్తంభాల కోసం మరియు నీటి కాలువల కోసం కోల్పోయామని ఇప్పుడు ట్రి బుల్ ఆర్ వలన ఉన్న కాస్త భూములను కోల్పోతున్నామని దీనివలన రైతులు బిచ్చగాళ్ళు అయిపోయే పరిస్థితి వచ్చిందని లక్ష్మణ్ కు వివరించారు.సౌత్ వైపు ట్రిబుల్ ఆర్ అలైన్మెంట్ ఓఆర్ఆర్ నుండి 40 కిలోమీటర్లకు చేస్తున్నట్లుగా నార్త్ సైడ్ అలైన్మెంట్ ని కూడా శాస్త్రీయబద్ధంగా 40 కిలోమీటర్లుకి మార్చాలని లేదా బహిరంగ మార్కెట్ రేటు ప్రకారం నష్టపరిహారం ఇస్తూ జీవనోపాధి ఇప్పించాలని కోరారు. తర్వాత డాక్టర్ లక్ష్మణ్ సానుకూలంగా స్పందిస్తూ రైతులకు తగు న్యాయం జరిగేటట్లుగా రాష్ట్ర ప్రభుత్వం తో మాట్లాడతాననీ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భూ నిర్వాసితులు సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి,బిజెపి రాష్ట్ర నాయకులు దోనూరు వీరా రెడ్డి.మండల బిజెపి పార్టీ నాయకులు రామనగోని శంకర్,గుజ్జుల సురేందర్ రెడ్డి, చినకాని మల్లేశ్ యాదవ్, దూడల భిక్షం గౌడ్, మరియు భూ నిర్వాసితులు నాయకులు చింతల సంజీవ రెడ్డి ,జాల శ్రీశైలం యాదవ్,జాల జంగయ్య యాదవ్, జాల చిన్న వెంకటేష్ యాదవ్, జాల మెస్సయ్యా యాదవ్, జాల నరసింహ యాదవ్ తదితరులు పాల్గొన్నారు

# దుర్గా మల్లేశ్వర స్వామి ప్రత్యేక పూజలు

**మేడిపల్లి, వెలుతురు:-**
పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 3వ డివిజన్ సత్యనారాయణపురం నందు గల శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామీ దేవాలయ ముఖద్వారం (కమాన్) ప్రారంభోత్సవానికి బీఆర్ఎస్ నాయకులు జక్క వెంకట్ రెడ్డి, కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి పాల్గొన్నారు.. ఈ మేరకు దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి ఆశీర్వాదాలు తీసుకున్నారు... అనంతరం కమాన్ దాత బోడిగే ఉదయ్ కుమార్ గౌడ్ పుట్టినరోజు సందర్భంగా వారికి శాలువా కప్పి సన్మానించి ఆయన పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో శ్రీ దుర్గామల్లేశ్వరస్వామి దేవాలయ కమిటి అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రామ్ రెడ్డి, సత్యనారాయణపురం కాలనీ అధ్యక్షులు శశిధర్ రెడ్డి, ప్రధాన



కార్యదర్శి ధీరజ్ రెడ్డి, వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు మల్లారెడ్డి, ప్రాధాన కార్యదర్శి కృష్ణ రెడ్డి, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# గురుకుల పాఠశాలలో నిర్మానించిన క్రీడా ప్రాంగణం ప్రారంభించిన ఎమ్మెల్యే సంజీవరెడ్డి



**వెలుతురు నారాయణఖేడ్ నవంబర్ 11 :**
నారాయణఖేడ్ నియోజకవర్గం అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం క్రీడలకు పెద్దపీట వేస్తుందని గతంలో ఎన్నడూ లేని విధంగా 364 కోట్ల రూపాయల నిధులను క్రీడా శాఖకు కేటాయించడం గొప్ప విషయమన్నారు.జిల్లాకు స్పోర్ట్ యూనివర్సిటీ ఖేడ్ నియోజకవర్గంలో ఇండోర్, అవుట్ డోర్ స్టేడియాలు నిర్మించడానికి ప్రణాళిక సిద్ధం చేశామని, త్వరలో గ్రామీణ స్థాయిలో క్రీడాకారులను వెలికి తీసేందుకు రాష్ట్రవ్యాప్తంగా సీఎం కప్ నిర్వహించబోతున్నామని చెప్పారు. గత ప్రభుత్వం క్రీడలను పూర్తిగా గాలికి వదిలేసి, అన్ని గ్రామాల్లో క్రీడా ప్రాంగణాలని బోర్డులు మాత్రమే పెట్టి చేతులు దులుపుకున్నారన్నారు. తెలంగాణ నుండి ఒలంపిక్స్ వంటి పోటీలకు క్రీడాకారులు ఎంపిక కావాలంటే గ్రామ స్థాయిలోనే టాలెంట్ గుర్తించడం అవసరమని పేర్కొన్నారు. సీఎం కప్ పోటీల ద్వారా గ్రామ, మండల, జిల్లా స్థాయిలో నైపుణ్యత పొందిన క్రీడాకారులను ఎంపిక చేసి రాష్ట్ర, అంతరాష్ట్ర స్థాయిలలో ఒలంపిక్స్ లో వెళ్లే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రోత్సహిస్తుందన్నారు. స్టూడెంట్స్ వ్యసనాలను బానిసలు కాకుండా విద్యతోపాటు క్రీడలకు ప్రాధాన్యత ఇవ్వాలని క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఆనందాన్ని ఇస్తాయన్నారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి, అడిషనల్ కలెక్టర్ చంద్రశేఖర్, నారాయణఖేడ్ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ స్వరూప్ షట్కర్, మున్సిపల్ వైస్ చైర్మన్ దారం శంకర్,రమేష్ చౌహాన్, శంకర్ ముదిరాజ్,పల్లవి పరశురాం సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్టాఫ్, స్టూడెంట్స్ పాల్గొన్నారు.



## ఆలయ ముఖద్వారం ప్రారంభం



**మేడిపల్లి, వెలుతురు:-**
పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పర్వతపూర్ లోని సత్యనారాయణపురం రోడ్ నెంబర్ 12 లో గల దుర్గ మల్లేశ్వర స్వామి ఆలయ సత్యనారాయణపురం ముఖద్వార ప్రారంభోత్సవ కార్యక్రమానికి టీపీసీసీ ఉపాధ్యక్షులు,మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జి వజ్రేష్ యాదవ్ ముఖ్య అథిదిగా హాజరయ్యారు.. ఈ సందర్భంగా ఆయన ముఖద్వారాన్ని ప్రారంభించారు.. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఇంత గొప్ప కార్యానికి దాత ముందుకు వచ్చి బొడిగె ఉదయ్ రాజ్ ను వజ్రేష్ యాదవ్ అభినందించారు.. ఈ కార్యాక్రమంలో ఆయనతోపాటు.. నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు మలిపెద్ది సుదీర్ రెడ్డి, బి బ్లాక్ అధ్యక్షులు వేముల మహేష్ గౌడ్, పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి, మేయర్, డిప్యూటీ మేయర్, కార్పొరేషన్ కార్పొరేటర్లు, బొడిగె రాందాస్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, యువజన నాయకులు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## పార్టీలతో సంబంధం లేదు.. అర్హులందరికి ప్రభుత్వ పథకాలు అందుతాయి
### - తోటకూర వజ్రేష్ యాదవ్



**మేడిపల్లి, వెలుతురు:**
ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరం లాంటిదని మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గం ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ అన్నారు. సోమవారం నాడు కీసర మండల పరిధిలోని కరీంగూడకు గ్రామానికి చెందిన రాజేశ్వర్ రెడ్డికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన రూ.60 వేల రూపాయల చెక్కును ఆయన అందచేశారు.. ఈ సందర్భంగా వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో పేదలకు ఏ ఆపతి వచ్చినా కాంగ్రెస్ పార్టీ అడగా ఉంటుందని తెలిపారు.. పార్టీల సంబంధం లేకుండా రాష్ట్ర సర్కారు విడుదల చేసిన ప్రతీ పథకం అర్హులైన వారందరికి అందుతాయని.. ప్రతిపక్ష లీడర్లు చేస్తున్న చెడు ప్రచారాలను ప్రజలు ఎవ్వరు నమ్మొద్దని ఆయన కోరారు.. ఈ కార్యక్రమంలో కీసర మండలం అధ్యక్షులు కోళ్ల కృష్ణ యాదవ్, మంచాల ప్రవీణ్ కుమార్, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పకడ్బందీగా కుల గణన
### అందుబాటులో ఉంటూ సమాచారం ఇవ్వాలి
### సర్వేకు ప్రతి ఒక్కరూ సహకరించాలి
### బోడుప్పల్ మేయర్ తోటకూర అజయ్ యాదవ్



**మేడిపల్లి, వెలుతురు:**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన కుల గణన సర్వే పకడ్బందీగా చేపట్టాలని బోడుప్పల్ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ అన్నారు. సోమవారం నాడు బోడుప్పల్ 6వ డివిజన్ లో చేపట్టిన కుల గణన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.. ఈ సందర్భంగా ఆయన దగ్గరుండి కులగణన వివరాలను సేకరించారు.. ప్రజలతో మాట్లాడి వారికి ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన ఈ కులగణనకు ప్రతీ ఒక్కరు సహకరించాలని ఆయన కోరాడు.. ఈ కార్యక్రమంలో కమీషనర్ జీ.రామలింగం, కార్పొరేటర్ భుక్యా సమన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## వివేకానంద నగర్ డివిజన్ లో సివరేజ్ పైప్ లైన్ పనులు చేపట్టాలి...
### - కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు...



**కూకట్ పల్లి నవంబర్ 11 వెలుతురు:**
శేర్లింగంపల్లి నియోజకవర్గం వివేకానంద నగర్ డివిజన్ లోని సివరేజ్ లైన్స్ సమస్యలపై హెచ్ ఎండబ్ల్యు ఎస్ అండ్ ఎస్ జనరల్ మేనేజర్ప్రభాకర్ నీ వివేకానంద నగర్ డివిజన్ కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు కలసి సోమవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ వివేకానంద నగర్ డివిజన్ లో ఈనాడు కాలనీ, విశాల్ టవర్స్ లో నుండి కూకట్పల్లి స్మశాన వాటిక మెడికల్ సొసైటీ వరకు, వివేకానంద నగర్ కాలనీలో, రిక్షా పుల్లర్స్ కాలనీ, రామకృష్ణ నగర్, కుమ్మరి బస్తీ, వివి నగర్ కాలనీ అపార్ట్మెంట్స్ లలో తరచుగా మురుగునీరు రోడ్డు మీద పొంగి ప్రవహిస్తుంది కావున వీలైనంత త్వరగా సివరేజ్ పైప్ లైన్ పనులు చేపట్టి ప్రజలకు ఇబ్బంది లేకుండా చేయాలనీ కోరారు.

## మున్సిపల్ కాంట్రాక్టు కార్మికుల పెండింగ్ పీఫ్, ఈఎస్ఐ వెంటనే జమచేయాలి..

పీఫ్ విత్ డ్రాల్ సమస్యను పరిష్కరించాలి..

సీఐటీయూ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఏ ఓ కి వినతి..

వెంటనే సమస్యను పరిష్కరించాలని కమీషనర్ ని ఆదేశించిన ఏ ఓ...



**జహీరాబాద్ వెలుతురు నవంబర్ 11:**
మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికుల పెండింగ్ పిఎఫ్, ఈఎస్ఐ డబ్బులను వెంటనే జమచేయాలని, పీఎఫ్ విత్ డ్రా సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సోమవారం సిఐటియు ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఏ ఓ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈసందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి జి. సాయిలు మాట్లాడుతూ గత అనేక సందర్భాల్లో పి.ఎఫ్ విత్ డ్రా సమస్యపై ఆందోళన నిర్వహించిన పరిష్కరించకుండా, డబ్బుల్ని జమ చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరైనది కాదని, తక్షణమే పెండింగ్లో ఉన్న పీఎఫ్ ఈఎస్ఐ డబ్బులు జమ చేయాలని డిమాండ్ చేశారు. పీఫ్ విత్ డ్రా సమస్యను కూడా పరిష్కారం చేయకుండా నిర్లక్ష్యం చేయడమెంటని ప్రశ్నించారు. అధికారులు కార్మికుల పట్ల ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరైనది కాదని తక్షణమే సమస్య పరిష్కారం చేయాలని, లేని పక్షంలో ఆందోళనను ఉధృతం చేస్తామని అన్నారు. అనంతరం ఏ ఓ మున్సిపల్ కమీషనర్ తో మాట్లాడి వెంటనే ఈ సమస్యల్ని పరిష్కరించాలి ఆదేశించారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.మహిపాల్, యాదగిరి, మున్సిపల్ యూనియన్(సీఐటీయూ) నాయకులు యశోద, సంజీవ్, నాగమ్మ, తుకారాం , సందీప్, తదితరులున్నారు.

## సదర్ ఉత్సవాలల్లో పాల్గొన్న రాష్ట్ర సెట్విన్ చైర్మన్ గిరిధర్ రెడ్డి



**జహీరాబాద్ వెలుతురు నవంబర్ 11:**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణంలో ఆదివారం యాదవ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం నిర్వహించిన సదర్ ఉత్సవాల వేడుకలకీ ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్.గిరిధర్ రెడ్డి హాజరయ్యారు. యాదవ సంఘం సోదరులందరూ సెట్విన్ చైర్మన్ యన్.గిరిధర్ రెడ్డికి ఘనస్వాగతం పలికారు. అనంతరం యాదవ సంఘం సోదరులందరికీ సదర్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో జహీరాబాద్ మున్సిపల్ మాజీ చైర్మన్ మంకాల్ సుభాష్, యూత్ కాంగ్రెస్ & యన్.యస్.యూఐ నాయకులు, యాదవ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వైద్య రంగంలో సీటు సాధించిన గ్రామీణ విద్యార్థి

**వెలుతురు నారాయణఖేడ్ నవంబర్ 11 :**




నారాయణఖేడ్ నియోజకవర్గం కంగ్టి మట్టిలో మాణిక్యం అని పెద్దలు ఊరికే అనలేదు' సంగారెడ్డి జిల్లా మారుమూల ప్రాంతమున్నటువంటి కంగ్టి మండలములోని తడ్కాల్ గ్రామనికి చెందిన జ్యోతిబాయి సునీల్ సొలంకర్ దంపతులకు జన్మించిన శుభమ్ ఈ ఏడాది నిర్వహించిన నీట్ పరీక్షలో మొదటి దశలోనే గవర్నమెంట్ మెడికల్ కాలేజీ సంగారెడ్డి లోనే సీటు సాధించాడు, ఈ సందర్బంగా గ్రామస్థులు హర్ష వ్యక్తం చేశారు, మారుమూల గ్రామంలోని వ్యవసాయ కుటుంబనికి చెందిన వ్యక్తి వైద్య రంగంలో సీటు సాధించడం గొప్ప విషయం అని పలువురు పేర్కొన్నారు.

## భారత తొలి విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ జయంతి వేడుకలు.....



**జహీరాబాద్ వెలుతురు నవంబర్ 11:**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ శాసనసభ్యులు కోనింటి మాణిక్ రావు ఆదేశాల మేరకు సోమవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గొప్ప విద్యావేత్త, భారత తొలి విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ జయంతి సందర్భంగా మహనీయునికి బి ఆర్ ఎస్ నాయకులు ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం లో జహీరాబాద్ మండల పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ, పాక్స్ చైర్మన్ మచ్చేందర్, సీనియర్ నాయకులు నామ రవికిరణ్, ఎస్సీ సెల్ అధ్యక్షులు బండి మోహన్, మాజి పట్టణ అధ్యక్షులు యాకూబ్, మాజి సర్పంచ్ ఫోరమ్ అధ్యక్షులు సురేష్ ,ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షులు శివప్ప, నాయకులు చిన్నారెడ్డి, సయీద్, అజీముద్దీన్, దీపక్, లక్ష్మీకాంత్, వెంకట్ సాగర్, లవన్ సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి అంటె కుల్చడామా

అభివృద్ధిపేరిట చిరు వ్యాపారుల పొట్ట కోడుతున్నారు,,

చిరు వ్యాపారులకు ప్రత్యామ్నాయం,నష్ట పరిహారంచేల్లించాలి,,

చిరువ్యాపారులకు అండగా బి.ఆర్.ఎస్ పార్టీ మాజీఎమ్మెల్యే, పెద్దపల్లి జిల్లా, బి.ఆర్.ఎస్ పార్టీ రామగుండం బి.ఆర్.ఎస్ ఇంచార్జ్ కోరుకంటి చందర్,,



**గోదావరిఖని, వెలుతురు,నవంబర్. 11**
ప్రగతి సాధించడం అభివృద్ధి...ప్రజలను వెదింవడంకాదు. నిర్మించండం అభివృద్ధి... కుల్చడంకాదని... పాలకులు అభివృద్ధి పెరిటచిరు వ్యాపారుల పోట్టకోడుతున్నరని, చిరు వ్యాపారులకు న్యాయం జరిగేంతా వరకు పోరాటం చేస్తామని మాజీ ఎమ్మెల్యే, పెద్దపల్లి జిల్లా బి.ఆర్.ఎస్ పార్టీ రామగుండం బి.ఆర్.ఎస్ ఇంచార్జ్ కోరుకంటి చందర్, అన్నారు. సోమవారం, గోదావరిఖని ప్రధాన చౌరస్తలో చిరువ్యాపారులు ప్రత్యామ్నాయం నష్టం పరిహారం చేల్లించాలని డిమాండ్ చేస్తూ మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ నిరసన దీక్ష చేపట్టారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ... రామగుండం కార్పొరేషన్, పరిధిలో అభివృద్ధి పేరిట ఇటీవల అధికారులు, ఇష్టాను సారంగా కూల్చివేతలు చేపట్టారని, దీంతో వ్యాపారస్తులు రోడ్డున పడ్డారని ఆరోపించారు. వ్యాపారస్తులకు ఎలాంటి ప్రత్యామ్నాయ, మార్గాలు చెప్ప కుండాకూల్చి వేయడంతో దిక్కుతోచని, స్థితిలో వ్యాపారస్తులు, ఉన్నారని అన్నారు. వెంటనే చిరువ్యాపారులకు ప్రత్యామ్నాయ మార్గాలు చూపించాలని డిమాండ్ చేశారు. దశాబ్దాల కేసీఆర్, పాలనలో రామగుండం కార్పోరేషన్ కుఅధిక మెత్తంలో నిధులను కెటాయించి అభివృద్ధి పథంలో నడిపించారు. కె.టీ.ఆర్ రామగుండం కార్పోరేషన్ కు 100 కోట్లు టి యు ఎఫ్ డి ఈ,ద్వారా నిధులు మాంజూరుచేసిఈ ప్రాంత అభివృద్ధి కి కృషి చేశామని గుర్తు చేశారు. ఎన్టీపీసీ, మేడిపల్లి సెంటర్లో చిరువ్యాపారులకు ఎలాంటి ప్రత్యామ్నాయం చూపకుండా వారి దుఖణాలు కుల్చివారి జీవితాలను రోడ్డు మీదపడేశారు. గోదావరిఖని పట్టణంలో ఓల్డ్ అశోక్ టాకిస్, గాంధీ నగర్, హనుమాన్ నగర్లో చిరువ్యాపారుల దుకణాలను కుల్చారు. గతంలో బడికెల రాజలింగం, చైర్మన్గా ఉన్న, సమయంలో చిరువ్యాపారులకు గాంధీ నగర్, ఏరియాలో నూతన దుకణాలను ఎర్పాటు చేశారని గుర్తుచేశారు. గోదావరిఖనిలో చిరువ్యాపారులకు ఎలాంటి ప్రత్యామ్నాయ చూపకుండా దుకణాలను కుల్చడం దారుణం అన్నారు. ప్రజలకు అన్యాయం జరుగుతుంటే చూస్తూ ఉరుకోమన్నారు. అధికార పక్షం ప్రతిపక్షాల పై కేసులు పేడుతూ నోరునోక్కే, ప్రయత్నం చేస్తుందన్నారు. అహంకారపు పాలనను, సాగిస్తున్న అధికారపార్టీ, కిప్రజలు బొందపెట్టేందుకు సిద్ధం కావాలన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం వందలాది కేసులు పెట్టినా బెదరకుండా కోట్లాడినామని చిరువ్యాపారులకు ప్రత్యామ్నాయం చూపి వారికి నష్టపరిహారం చెల్లించానాకే దుకణాలు కుల్చాలని డిమాండ్ చేశారు. చిరవ్యాపారులకు అండగ, బి.ఆర్.ఎస్ పార్టీ నిలుస్తుందన్నారు. నిరసనదీక్షకు న్యూ ఇండియాపార్టీ నాయకులు, జె.వి.రాజు,వెముల అశోక్,లుసంఘీబావం తెలిపారు.ఈ నిరసన దీక్ష లోరామగుండం నగర డిప్యూటీ మేయర్,నడిపెల్లి అభిషేక్ రావు,మాజీ జడ్పీటీసీ, నారాయణ, కార్పోరేటర్లు,పెంట రాజేష్, పాముకుంట్ల భాస్కర్,బాదే అంజలి కల్వచర్ల కృష్ణ వేణీ, కుమ్మరి శ్రీనివాస్, గాధం విజయ, అయుత శివకుమార్ జనగామ కవిత,సరోజినీ,మజీ వైస్ఎంపీపీ మట్ట లక్ష్మి మాజీ సర్పంచ్ లు,ధరని రాజేష్ బండారి ప్రవీన్ పల్లె శ్రీనివాస్, ఆర్శనపల్లి శ్రీనివాస్ మేకలపోశం కొలిపాక మధుకర్,రెడ్డి, బి.ఆర్.ఎస్,పార్టీ నాయకులు గోపు అయులయ్య యాదవ్,జె.వి.రాజు, తాళ్లరాజయ్య, నారాయణదాసు మారుతి?అచ్చేవేణు,నూతి తిరుపతి చెలకలపల్లి శ్రీనివాస్, మేతుకు దేవరాజ్, బోడ్డుపల్లి శ్రీనివాస్, బోడ్డురవీందర్ రెడ్డి, బొబ్బలి సతీష్, జక్కులతిరుపతి, మేడిసదయ్య,సింహ చలం,రత్నాకర్, ముల్కల కోంరయ్య, సట్టు శ్రీనివాస్,శేషగిరి, ముద్దసానిసంధ్యారెడ్డి, దొమ్మేటీ వాసు,పిల్లి రమేష్, బుర్ర శంకర్,యాసర్ల తిమ్మెతి, సారయ్య, నాయక్,అల్లం అయులయ్య బచ్చాల రాములు, గుంపులలక్ష్మి, కిరన్ జీ,ఆవునూరి కొడి రామకృష్ణ, వెంకటేష్, కర్రీ ఓదేలు కుమార్,రామరాజు, పాల్గొన్నారు..

# ప్రభుత్వానికి మద్దతు ఇస్తున్నప్పటికి సిపిఐ పార్టీ ప్రజలతోనే ఉంటుంది

బీజేపీ, బిఆర్ఎస్ లు ఏకమై కాంగ్రెస్ పార్టీ కి వ్యతిరేకం గా కుట్రలు చేస్తున్నాయి.

అర్హులైన నిరుపేదలకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలి...

లేని పక్షంలో ఎక్కడ ఖాళీ స్థలం కనిపిస్తే ఎర్ర జెండా పాతి గుడిసెలు వేసుకొంటాం...

సీపీఐ కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివ రావు...



**జహీరాబాద్ వెలుతురు నవంబర్ 11:**
హైడ్రా ను వ్యతిరేకించక పోయినా కొద్దిగా చెడు జరుగుతోందని, ఎక్కువ మంచి జరగాలని కోరుకుంటున్నామని, పేదల ఇల్లు కూలుస్తున్నారని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనం నేని సాంబశివరావు పేర్కొన్నారు. సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ లో సిపిఐ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రెస్ మీట్ లో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనం నేని సాంబశివారావు మాట్లాడగ, సిపిఐ జిల్లా, రాష్ట్ర నాయకులు టి నర్సింహా, వి. ప్రకాష్ రావు, జలాలుద్దిన్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ పట్టణంలో అర్హులైన నిరుపేదలకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని ఆయన అన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా ఇండ్ల స్థలాల కొరకై అధికారులకు వినతిపత్రాలు ఇచ్చిన అధికారులో ఉలుకు లేదు పలుకు లేదని అందుకని ప్రభుత్వ స్థలాలు ఎక్కడ ఉంటే అక్కడ ఎర్ర జండాలు పాతి గుడిసెలు వేస్తామని ఆయన అన్నారు. ఒకే కుటుంబంలో నలుగురు అన్న తమ్ముళ్ల నివాసముంటున్న వారికి ఇరుకుగా ఉండవలసి వస్తుందని అందుకని ప్రభుత్వ స్థలాల్లో అర్హులైన నిరుపేదల కొరకై ఉద్యమిస్తామని ఆయన అన్నారు. ప్రతి చోట ఉన్న భూ దాన్, అసైన్ భూములు ఉన్నాయని వాటిని పేదలకు పంచాలని, ఎన్నో మంచి పనులు చేయడానికి అవకాశం ఉన్నాయని, ప్రభుత్వం వాటి పై ఫోకస్ పెట్టాలన్నారు. కమ్యూనిస్ట్ పార్టీ వందో సంవత్సరం లోకి అడుగు పెడుతోందని, 100 ఏళ్ళ వీరోచిత చరిత్ర కమ్యూనిస్ట్ పార్టీ కి ఉందని చెప్పారు. ప్రభుత్వానికి మద్దతు ఇస్తున్నప్పటికి, ప్రజల తోనే ఉంటామని, వెనక్కి పోమన్నారు. ప్రజా సమస్యల పై పోరాడతామని స్పష్టం చేశారు. బీజేపీ, బిఆర్ఎస్ లు ఏకమై కాంగ్రెస్ పార్టీ కి వ్యతిరేకం గా కుట్రలు చేస్తున్నాయని, ఇటీవల ముఖ్యమంత్రి ని మారుస్తారని బీజేపీ ముఖ్య నాయకుడు పేర్కొనడం పట్ల, ఆ నాయకుడు కాంగ్రెస్ పార్టీ కి చెందినవ్యక్తా అని ప్రశ్నించారు. హిందూ విగ్రహాన్ని ద్వంసం చేసిన, ఇతర మతాలపై దాడులు జరిగిన ఖండిస్తామన్నారు. ఇంకా ఎప్పుడు, మత రాజకీయాలె చేస్తారా, ప్రజల కోసం ఏమి చేయరా అని బీజేపీ ని ప్రశ్నించారు. ప్రతిపక్షం గా అడిగే హక్కు బిఆర్ఎస్ పార్టీ కి ఉన్నా, ఆ హక్కు హద్దులు మీరుతోందని, వారు 10సంవత్సరాల పాలనలో చేసిన పాపాల నుండి ఎలా బయట పడాల అని కాంగ్రెస్ ప్రభుత్వం కొట్టుకుంటుందని అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం ఆరంభలో కొంత అభివృద్ధి దిశగా వెళ్లినా, ఆ తరువాత అప్పులు, కుంభకోణాల మయంగా మారిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇంకా పాలనలో సర్దుకోవడం చేత కావడం లేదని, అవగాహనా కుదరడం లేదని అభిప్రాయం వ్యక్తం చేశారు. పేదలకు ఇచ్చిన హామీలు అమలు చేయకపోతే అధికార పార్టీని నిలదీసేందుకు వెనకాడబోమని కూనంనేని హెచ్చరించారు. ఈ కార్యక్రమములో సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇ.టి.నర్సింహ సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు వి.ప్రకాష్ రావు సీపీఐ జిల్లా కార్యదర్శి సయ్యద్ జలలొద్దిన్ సీపీఐ డివిజన్ కార్యదర్శి కె.నర్సిములు, అజర్, ఆనంద్, చిరంజీవి, అశోక్, రూబిన, గౌస్ తదితరులు పాల్గొన్నారు.



# మైనారిటీ గురుకుల బాలుర పాఠశాలలో ఘనంగా జాతీయ విద్యా దినోత్సవం

**వెలుతురు నారాయణఖేడ్ నవంబర్ 11 :**
నారాయణఖేడ్ పట్టణం లోని మైనారిటీ బాలుర ఉన్నత పాఠశాలలో మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు దీనికి ముఖ్య అతిథిగా నారాయణఖేడ్ మున్సిపాలిటీ చైర్మన్ ఆనంద్ స్వరూఫ్ శెట్కార్, వైస్ చైర్మన్ దారం శంకర్ సెట్ మరియు ఖేడ్ ముస్లిం యాక్షన్ కమిటీ సభ్యులు హాజరయ్యారు. చైర్మన్ ఆనంద్ స్వరూఫ్ శెట్కార్ మాట్లాడుతూ మౌలానా అబుల్ కలం ఆజాద్ గొప్ప విద్యా వేత్త





అనీ ఆయన సేవలను స్మరించుకుంటూ పిల్లలు కూడా మంచిగా చదువుకొని ఉన్నత స్థాయి కి ఎదగాలాని కోరారు. వైస్ చైర్మన్ శంకర్ సెట్ మాట్లాడుతూ ఈ పాఠశాలకు తన వంతుగా ఇరవై వేయిల రుపాయలు ఇస్తానని హామీ ఇచ్చారు, ముస్లిం యాక్షన్ కమిటీ సభ్యులు పాఠశాలకు కూర్చునే నాలుగు సిమెంట్ బెంచీలు బహుమానంగా ఇవ్వడం జరిగింది, వారందరినీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు యం.ఏ. ఖాదర్ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమానికి నారాయణఖేడ్ మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తహెర్ అలీ, ముస్లిం యాక్షన్ కమిటీ అధ్యక్షులు మైనోద్దీన్ ఖురేశి,యునుస్,యూసుఫ్, ఇతర కాంగ్రెస్ నాయకులు మరియు పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు వారి తల్లిదండ్రులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటడమే లక్ష్యం

## ఖేడ్ ఎంఐఎం అధ్యక్షులు మోహీద్ పటేల్

**వెలుతురు నారాయణఖేడ్ నవంబర్ 11 :**
నారాయణఖేడ్ ఎంఐఎం పార్టీ కార్యాలయం వద్ద ఆదివారం సాయంత్రం జరిగిన ఎంఐఎం పార్టీ కార్యకర్తల సమావేశంలో నారాయణఖేడ్ ఎంఐఎం పార్టీ అధ్యక్షులు న్యాయవాది మోహీద్ పటేల్ మాట్లాడుతూ రాబోయే మున్సిపాలిటీతో పాటు సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పిటిసి ఎన్నికల్లో మొట్టమొదటిసారిగా ఎంఐఎం పార్టీ పోటీ చేయబోతోందని తెలిపారు. ఎంఐఎం పార్టీ అధినేత పార్లమెంటు సభ్యులు బారిస్టర్ అసదుద్దీన్ ఒవైసీ సూచనల మేరకు నారాయణఖేడ్లో ఎంఐఎం పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నామని వివరించారు. నారాయణఖేడ్ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారంలో ఎల్లప్పుడూ ప్రజల మధ్యలో ఉంటూ, ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు ఎంఐఎం పార్టీ నిరంతరం కృషి చేస్తుందని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ సత్తా చాటేందుకు కార్యకర్తలు కష్టపడాలని పిలుపునిచ్చారు. ప్రజల ఆదరణ పొందేలా కుల, మతాలకు అతీతంగా ప్రజాసేవ అందించే దిశగా ఎంఐఎం పార్టీ నారాయణఖేడ్లో పనిచేస్తోందని మోహీద్ పటేల్ స్పష్టం చేశారు. రాష్ట్ర ఎన్నికల సంఘం స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు నిర్వహించినా ఎంఐఎం పార్టీ కార్యకర్తలు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంఐఎం నాయకులు షేక్ అంజద్, చంద్ పాషా, అబ్దుల్ జబ్బార్, యువ నాయకులు సల్మాన్ పటేల్, ఇమ్రాన్ పటేల్, అబ్దుల్ అహద్, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.





## పసుపు పండించే రైతులకు బిఎస్సి హార్టికల్చర్ ద్యార్థులచే అవగాహనా





**జహీరాబాద్ వెలుతురు నవంబర్ 11:**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మండలం రంజోల్ గ్రామంలో మల్లా రెడ్డి యూనివర్శిటీ లో బి ఎస్ సి హార్టికల్చర్ చదువుతున్న విద్యార్థులు వారి మూడు నెలల వ్యవసాయ విద్యార్థుల గ్రామీణ ఖుషీ అనుభవ శిక్షణ కార్యక్రమంలో భాగంగా పసుపు పండించే రైతులకు అవగాహనా కలిగించారు. ఇందులో భాగంగా పసుపు అంటుకునే ఉచ్చులు (జిగుడు అట్ట ముక్కలూ ) ద్వార తెల్ల దోమ, ఆకు పచ్చ దోమ, పెను బంక పురుగులను నియంత్రించడంలో చాలా ఉపయోగ పడతాయని తెలిపారు. జిగుడు అట్ట ముక్కలూ ద్వార పంట నష్టాన్ని తగ్గించవచ్చని, వీటిని ఒక ఎకరానికి నాలుగు నుండి ఎనిమిది అంటుకునే ఉచ్చులు వరకు అమలుపరుచుకోవచ్చని వివరించారు. ఇటీవలే బొప్పాయి పంటలో తెల్ల దోమ వల్ల వైరస్ వచ్చి చాలా నష్టం జరిగిందని, రంజోల్ రైతులు అందరు పంట మోతాన్ని తీసేయాల్సిన పరిస్థితి వచ్చిందని అన్నారు. వ్యవసాయ విద్యార్థుల గ్రామీణ కృషి అనుభవ కార్యక్రమంలో బాగంగా వ్యవసాయ విస్తరణ అధికారి ప్రదీప్ కుమార్ రావు, మల్లారెడ్డి విద్యార్థులు ప్రీతి, పూజిత, ఫ్రైసీ, వైష్ణవి, స్నేహిత, అలేఖ్య మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.

## గోడకూలి ఇద్దరు వ్యక్తులు మృతి

**మెదక్,నవంబర్11( వెలుతురు):**
కోళ్లఫారం గోడకూలి ఇద్దరు వ్యక్తులు అక్కడికక్కడే మృతి చెందారు. ఈ సంఘటనలో మరో ఇద్దరు తీవ్రగాయపడ్డారు. ఈ సంఘటన మెదక్ జిల్లా, చిన్నశంకరంపేట మండలం, కామారం గిరిజన తండాలో సోమవారం చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. మండల పరిధి కామారం తండా పంచాయతీలో కోళ్లఫారం నిర్మాణంలో జార్ఖండ్ రాష్ట్రం, బాస్నా గ్రామం గంజ్ వలస కూలీలు పనులు చేస్తున్నారు. సోమవారం గోడకూలింది. కూలిన సిమెంట్ ఇటుకలు యువకులపై పడ డంతో అక్కడికక్కడే ఇద్దరు మృతి చెందారు. సంఘటన స్థలాన్ని పరిశీలించి మృతదేహాలను పంచనామా చేసి పోస్టుమార్టం నిమిత్తం రామాయంపేట ప్రభుత్వ ఆస్పత్రికి తరలించినట్లు తెలిపారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## నవంబర్ 18 లోపు ఒకేషనల్ ఓపెన్ టెన్త్ పరీక్షలకు ఫీజు చెల్లించాలి

### జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి

**పెద్దపల్లి, వెలుతురు,నవంబర్ -11:**
నవంబర్ 18 లోపు ఒకేషనల్ ఓపెన్ టెన్త్ పరీక్షలకు ఫీజు చెల్లించాలని జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. డైరెక్టర్ పరీక్షల విభాగం తెలంగాణ నోటిఫికేషన్ ప్రకారం టెన్త్, ఒకేషనల్ , ఓపెన్ ఎస్ఎస్సి 2025 పరీక్షలు రాసే విద్యార్థులు నవంబర్ 18లోగా ఫీజు చెల్లించాలని, 50 రూపాయల ఫైన్ తో డిసెంబర్ 2 వరకు, 200 రూపాయల ఫైన్ తో డిసెంబర్ 12 వరకు, 500 రూపాయల లేట్ ఫీజ్ తో డిసెంబర్ 21 వరకు ఫీజు చెల్లించవచ్చని తెలిపారు. పరీక్ష ఫీజు దరఖాస్తుల వివరాలు సంబంధిత స్కూల్ ప్రధానోపాధ్యాయుల వద్ద లభిస్తాయని, రెగ్యులర్ విద్యార్థులు 125 రూపాయలు, మూడు సబ్జెక్టులు రాసే విద్యార్థులు 110 రూపాయలు, మూడు కన్నా ఎక్కువ సభ్యులు రాసేవారు 125 రూపాయల ఫీజు చెల్లించాలని, ఇవి కాకుండా అదనంగా ఫీజులు విద్యార్థుల నుండి వసూలు చేయరాదని, అలా వసూలు చేసిన పాఠశాలలపై శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా విద్యాశాఖ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తిచేయాలి

### అధికారులను ఆదేశించిన జిల్లాజాయింట్ కలెక్టర్, మున్సిపల్ కమిషనర్, అరుణ శ్రీ,



**గోదావరిఖని, వెలుతురు, నవంబర్ 11:**
అబివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయాలని పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు, రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ ఎఫ్ ఎ సి,అరుణ శ్రీ ఇంజనీరింగ్ అధికారులను, కాంట్రాక్టర్లను ఆదేశించారు. సోమవారం, రామగుండం,నగర పాలక సంస్థ పరిధిలోని వివిధ డివిజన్‌లలో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. మార్కండేయ కాలనీలో పెద్దకాలువ నిర్మాణపనులు , దుర్గానగర్‌లో పూర్తయిన, సి సిరోడ్డు పనులు ,ప్యాచ్, వర్కులు, గౌతమినగర్, నుండి ఎఫ్,సి,ఐ, క్రాస్, రోడ్స్,వరకు జరుగుతున్న మీడియన్, నిర్మాణపనులు, ఖాజీపల్లిలో భూగర్భ, మురుగునీటి కాలువ నిర్మాణ పనులు, సప్తగిరికాలనీలో పూర్తయిన సిసిరోడ్డును పరిశీలించారు . రాజీవ్, రహదారి వెంబడ వైద్య కళాశాల సమీపంలో ఎన్ పి డి సి, ఎల్, సంస్థ వేసిన విద్యుత్, స్థంబం కారణంగా ఏర్పడిన నీటి సరఫరా పైప్, లైన్ లీకేజీని పరిశీలించారు ఈ సంధర్భంగా నగర పాలకసంస్థ, ఇ ఇ రామన్,డిఇ,జమీల్ అహ్మద్,ఎ ఇ షోయమ్,మీర్ , ఉన్నారు.

## 28 సంవత్సరాల సర్వీస్ పూర్తిచేసుకున్న అధికారులకు శుభాకాంక్షలు తెలిపిన సిపి శ్రీనివాస్,



**గోదావరిఖని, వెలుతురు,నవంబర్ .11**
రామగుండం పోలీస్ కమిషనర్ పరిధిలో పనిచేస్తున్న1996 బ్యాచ్ లోఎంపికైన ఏ ఆర్ ఏ సి పి,ప్రతాప్, టాస్క్‌ఫోర్స్‌ఏసిపి మల్లారెడ్డి,ట్రాఫిక్ ఏసిపి నరసింహులు, పీసీఆర్ఇన్స్పెక్టర్, రవీందర్,లు సోమవారం, తో28సంవత్సరాల పోలీస్,సర్వీస్ పూర్తయినసందర్భంగా రామగుండంపోలీస్ కమిషనర్,ఎం.శ్రీనివాస్,ఐపిఎస్ఐజి,ని మర్యాదపూర్వకంగా కలవడంజరిగింది. ఈసందర్భంగాసిపి, అధికారులతోకేక్ కట్ చేపించిశుభాకాంక్షలు తెలపడంజరిగింది. ప్రజలలోపోలీస్,శాఖ పట్లనమ్మకాన్ని, గౌరవాన్నిపెంచే విధంగాఉండాలని సీపి,అన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాలమేరకు కష్టపడిపనిచేసి పోలీసుశాఖకు మంచి పేరు తీసుకురావాలని కోరారు.ప్రజలకుసేవ చేయడంలోప్రతి ఒక్కరూతమవంతు కృషిచేయాలని, కష్టపడిపనిచేస్తే ఎప్పటికైనామంచి గుర్తింపులభిస్తుందని, ఇప్పటివరకుఎలాంటి క్రమశిక్షణతోవిదులు నిర్వహించారో అదేవిధంగామిగతా సర్వీస్,పూర్తిచేసి మరిన్నిపదోన్నతులు పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్,డీసీపీ అడ్మిన్,సిరాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసిపి రాఘవేంద్రరావు, ఏ ఆర్ ఏ సి పి,ప్రతాప్, టాస్క్‌ఫోర్స్‌ఏసిపి మల్లారెడ్డి ట్రాఫిక్ ఏసిపి,నరసింహులు, పీసీఆర్ఇన్స్పెక్టర్ రవీందర్.లు పాల్గొన్నారు.

## నాలాపై నిర్మాణం చేసిన సాయిలీల బార్ అండ్ రెస్టారెంట్ పై చర్యలు తీసుకోవాలి

### కమిషనర్,అరుణ శ్రీ, వినతి పత్రం ఇచ్చిన, ఏఐవైఎఫ్, జిల్లా ప్రధాన కార్యదర్శి మార్కపురి సూర్య,

**గోదావరిఖని, వెలుతురు,నవంబర్. 11**



రామగుండం కార్పొరేషన్, పరిధిలోఅక్రమంగా ప్రధాననాలను కుదించిదానిపైభవన నిర్మాణాన్నిచేపట్టిన సాయిలీలబార్అండ్ రెస్టారెంట్, పైచర్యలు తీసుకోవడంతోపాటు ఆనిర్మాణాన్ని తొలగించాలని అఖిల భారత యువజన సమాఖ్య, ఏఐవైఎఫ్, సోమవారం, రామగుండం నగరపాలక సంస్థ ఇంచార్జ్ కమిషనర్ అరుణ శ్రీ, కివినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈసందర్భంగా ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మార్కపురి సూర్య మాట్లాడుతూ రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో ఎఫ్ సి ఐ, ప్రజల అవసరాల రీత్యా వ్యర్థాలను వదలడానికి పారిశ్రామిక ప్రాంతంలో ప్రవహిస్తున్న ప్రధాన నాలా30నుండి40 ఫీట్లు వెడల్పు ఉండేదని అయితే ఈ ప్రధాననాలను, సాయిలీల బార్ అండ్, రెస్టారెంట్, నిర్మించడానికి ఐదు నుండి 10 ఫీట్లకు కుదించి ఎలాంటి సెట్ బాక్, వదలకుండా సాయిలీల బార్ అండ్ రెస్టారెంట్ ,వారు భవనాన్ని నిర్మించడం జరిగిందని తెలిపారు. వినతి పత్రం ఇచ్చిన వారిలోఆసాల నవీన్, సాదులశివ,రాణవేణి సుధీర్, ఉన్నారు.

## ఇంటింటి సర్వే వివరాలను పకడ్బందీగా సేకరించాలి

### ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా జరిగేలా చూడాలి

### పెద్దపల్లి మండలంలో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**పెద్దపల్లి,వెలుతురు,నవంబర్ -11:**
ప్రభుత్వం చేపట్టిన ఇంటింటి సర్వే ద్వారా జిల్లాలోని కుటుంబాల వివరాలను పకడ్బందీగా సేకరించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్దపల్లి మండలంలో విస్తృతంగా పర్యటించి ధాన్యం కొనుగోలు కేంద్రాలు, సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ను పరిశీలించారు. పెద్దపల్లి మండలంలోని కాపులపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రం, కాసులపల్లి, పాలితం గ్రామాలలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలు, గ్రామంలో జరుగుతున్న సమగ్ర ఇంటింటి సర్వే ను కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణ పక్కగా చేయాలని, ప్రతి కుటుంబం వివరాలు పక్కాగా సేకరించాలని, ఏ ఒక్క కుటుంబం కూడా మిస్ కావడానికి వీల్లేదని కలెక్టర్ అధికారులకు సూచించారు. ప్రతి రోజు 15 కుటుంబాల వివరాలు సేకరించాలని కలెక్టర్ తెలిపారు. కొనుగోలు కేంద్రాల వద్ద వచ్చిన ధాన్యాన్ని ప్యాడి క్లీనర్ల ద్వారా ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని అన్నారు. నాణ్యత ప్రమాణాలను పరీక్షించి నాణ్యమైన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సన్న రకం ధాన్యం కొనుగోలు ప్రక్రియను కలెక్టర్ పరిశీలించారు. రైస్ మిల్లుల వద్ద ఎటువంటి కోతలు లేకుండా చూడాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన మేర గన్ని బ్యాగులు అందుబాటులో పెట్టుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో మానిటరింగ్ అధికారి ఎం. శివ ప్రసాద్, పంచాయతీ కార్యదర్శులు అహ్మద్ బాషా, లక్ష్మణ్ బాబు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలి


### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**పెద్దపల్లి, వెలుతురు, నవంబర్ -11:**
అర్జీలు పరిష్కారం సత్వరమే చేయాలనీ జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా సమీకృత కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అదనపు కలెక్టర్ డి.వేణు తో కలిసి ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ప్రజలు తమ సమస్యలు తెలుపుతూ సమర్పించిన దరఖాస్తులను ఎట్టి పరిస్థితిలోనూ పెండింగ్ లో ఉంచకుండా, సత్వరమే పరిష్కరించాలని వీటిలో రెవిన్యూ (16), ఇతర దరఖాస్తు లు (19) మొత్తం (35) స్వీకరించామని అన్నారు. పెద్దపల్లి పట్టణం తెనుగువాడ ప్రాంతానికి చెందిన ఈర్ల రమ తనకు ఈర్ల సాగర్ కు వివాహం జరిగిందని , తనకు ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారని, కొడుకు కావాలని భర్త, అత్త నిత్యం వేదించేవారని, తనను కాపాడాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా జిల్లా సంక్షేమ అధికారి కు రాస్తూ సఖీ కేంద్రం ద్వారా పరిష్కారించాలని కలెక్టర్ సూచించారు. మంథని మండలం సూర్య పల్లి గ్రామానికి చెందిన సురేష్ వారధి సొసైటీ ద్వారా ఉద్యోగ అవకాసం కల్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా వారిది సొసైటీ కు రాస్తూ అవకాశం మేరకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. గోదావరిఖని విఠల్ నగర్ కు చెందిన వీరారెడ్డి తనకు కంటి చూపు లేదని, సదరం క్యాంప్ నుంచి 100% కంటి చూపు లేనట్లు సర్టిఫికెట్ జారీ చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారికి రాస్తూ పరిశీలించి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. మంథని మండలం నగరంపల్లి గ్రామానికి చెందిన సుంకరి హరీష్ రెడ్డి మంథని పరిధిలోని డి 83 కెనాల్ క్రింద గల ఎల్8 నుంచి వెళ్లే కాలువను పూర్తిగా కబ్జా చేయడం జరిగిందని, దీని వల్ల 500 మంది రైతులకు అన్యాయం జరుగుతుందని, దీనిపై విచారణ చేసి చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా ఈఈ నీటిపారుదల శాఖ అధికారి కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## విద్య ద్వారా పేదరికం నుంచి శాశ్వతంగా విముక్తి

### మైనారిటీ సంక్షేమ దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న అదనపు కలెక్టర్ డి.వేణు



**పెద్దపల్లి, వెలుతురు, నవంబర్- 11:**
విద్య ద్వారానే పేదరికం నుంచి శాశ్వత విముక్తి లభిస్తుందని అదనపు కలెక్టర్ డి.వేణు అన్నారు.సోమవారం అదనపు కలెక్టర్ డి.వేణు సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో నిర్వహించిన మైనారిటీ సంక్షేమ దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. అదనపు కలెక్టర్ డి.వేణు మాట్లాడుతూ, స్వాతంత్రం వచ్చిన తరువాత మొట్ట మొదటి నెహ్రూ నాయకత్వంలోని క్యాబినెట్ లో మౌలానా అబుల్ కలాం ఆజాద్ విద్యాశాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించారు, ఆయన పుట్టినరోజు సందర్భంగా జాతీయ విద్యా దినోత్సవంగా వేడుకలు నిర్వహిస్తున్నామని అన్నారు. హిందీ అరబిక్ బెంగాలీ ఇంగ్లీష్ భాషలలో మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ పండితుడని, 11 ఆ సంవత్సరాల పాటు విద్యాశాఖ మంత్రిగా పని చేశారని, దేశంలోని అన్ని వర్గాల ప్రజలు చదువుకోవాలని ఆశయంతో కులమత బేధాలు లేకుండా పని చేశారని అన్నారు. మౌలానా అబుల్ కలాం ఆజాద్ సేవలను గుర్తించిన ప్రభుత్వం 1992 లో భారతరత్న అవార్డు అందజేసి గౌరవించిందని ఆదాపు కలెక్టర్ పేరు కొన్నారు. పేదరికం విద్యతో మాత్రమే దూరమవుతుందని భావించి ప్రతి పేదవాడికి విద్య అందే దిశగా చర్యలు తీసుకున్నారని అన్నారు. వ్యక్తిగతంగా మతపరమైన సంప్రదాయాలు పాటిస్తూ మనమంతా భారతదేశంలో భాగమని తెలిపారని అన్నారు. మన రాష్ట్రంలో ప్రభుత్వం మైనారిటీ విద్యపై దృష్టి పెడుతూ గురుకులాలను ఏర్పాటు చేసిందని, ప్రత్యేకంగా మైనారిటీ బాలికల విద్య పై దృష్టి సారించి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, ఇక్కడ అన్ని కులాలు వర్గాల వారు కలిసి చదువుకుంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ జయంతిని ఘనంగా నిర్వహించిన ముస్లిం వెల్ఫేర్ ఆర్గనైజేషన్ సొసైటీ




**గోదావరిఖని, వెలుతురు, నవంబర్ .11**
మౌలానా అబుల్ కలాంఆజాద్,జాతీయ విద్యా దినోత్సవం సందర్భంగా ముస్లిం వెల్ఫేర్ఆర్గనైజేషన్ సొసైటీసభ్యులు, సోమవారం, గోదావరిఖని స్థానిక ఎమ్మెల్యేక్యాంప్ కార్యాలయంపక్కన గాంధీపార్క్, స్కూల్లో మౌలానఅబుల్,కలాం ఆజాద్, జయంతిని, ఘనంగా నిర్వహించారు. స్కూల్లోని ర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా, ముస్లింవెల్ఫేర్ ఆర్గనైజేషన్, సొసైటీ అధ్యక్షుడు షేక్ హాజీ అలీ,హాజరై వారి చేతులమీదుగా స్కూల్లోచదువుతున్నటువంటివిద్యార్థిని విద్యార్థులకు ఉచితంగా నోటి బుక్కులు, పెన్ పెన్సిల్, మిఠాయిలు పంపిణీ చేశారు..షేక్ హాజీఅలీ, ఈసందర్భంగా మాట్లాడుతూ.. అబుల్‌కలాం ఆజాద్ స్వతంత్ర భారతదేశానికి, తొలి విద్యాశాఖ మంత్రి, మౌలానా అబుల్ కలాం ఆజాద్... మౌలానా అంటే పండితుడు, భాషా జనకుడుఅనిఅర్థం. ఆజాద్,యనకలం పేరు మహావిధ్వంసుడైన ఆజాద్, విద్యా శాఖమంత్రి అవ్వడం గొప్ప అదృష్టం అన్నారు,. మన దేశంలో విద్య అభివృద్ధికి బాటలు వేసిన తొలి బాటసారి అబుల్ కలాం ఆజాదే.. ఆయన అనేక విద్య సంస్కరణలు చేసి దేశ అభ్యున్నత్యానికి కృషి చేశాడు. పిల్లలందరూ ఉన్నత చదువులు చదువుకొని పెద్దపెద్ద మహానీయులు గా ఎదగాలని సూచించారు. చెడువ్యాసాలకు దూరంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముస్లింవెల్ఫేర్ ఆర్గనైజేషన్, సొసైటీ వర్కింగ్, ప్రెసిడెంట్, జాకీర్అలీ, సొసైటీ సభ్యులు.. హుస్సేన్, మొబీన్, నజీముద్దీన్, మునవర్, శానవాజ్, ఇస్మాయిల్, మోయిన్, అఫ్జల్, సయ్యద్ నాయబ్, పాల్గొన్నారు.

## రికార్డుల్లో ఉన్నవారు పనిలో ఉండరు, పనిచేసే వారి పేర్లు రికార్డుల్లో ఉండవు

### కాంట్రాక్టర్ తో కుమ్మక్కై సంతకాలు పెడుతున్న డిపోమేనేజర్ పై చర్యలు తీసుకోవాలి

### సిఐటియు, జిల్లా అధ్యక్షులు వేల్పుల కుమారస్వామి.

**గోదావరిఖని, వెలుతురు,నవంబర్ 11**



గోదావరిఖని బస్ స్టాండ్,లోఉన్నసులబ్ మరుగుదొడ్లలో ముగ్గురుకార్మికులు అనేక సంవత్సరాల నుండిపనులు చేస్తున్నారు.కానీ వీరి పేర్లుమాత్రంరికార్డుల్లో లేవు.వీరికినెలకు 6 వేలరూపాయలుఇచ్చి చేతులుదులుపు కుంటున్నారు. ఎలాంటిచట్టబద్ధ హక్కులు,సౌకర్యాలు కల్పించడం లేదు. పైగావీరిపైఆర్.టి.సి. అధికారులు,సిబ్బంది అందరూపెత్తనం చెలయిస్తున్నారు. వారుచెప్పినట్లు వినకుంటే పనుల్లోంచి తీసేస్తానని బిదిరింపులకు పాల్పడుతున్నారు. ఇదెక్కడి న్యాయం అంటేమేముఇలాగే చేస్తాంమీదిక్కుఉన్న చోటచెప్పుకోండి అంటుమానసికంగా డిపో,మేనేజర్, వేదింపులకుగురిచేస్తున్నారు.కానీ నిజానికి అక్కడ పనులు నిర్వహిస్తున్న వారి పేర్లు మాత్రం రికార్డుల్లో లేవు.రికార్డుల్లోఉన్న వారుపనిచేస్తున్నారో,లేదోడిపోమేనేజర్ కు అవసరం లేదు.పని చేస్తున్నవారుఎవరైనా తనకుసంబంధం లేదు.కాంట్రాక్టర్ నుండి తనకువచ్చే మామూళ్లునెల నెల వస్తెసరిపోతుందని డిపోమేనేజర్,వ్యవ హరిస్తున్నారు. పనిచేస్తున్న కార్మికులకుఏదైనా జరిగితేఎవరు బాధ్యులుఅని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు, వేల్పులకు మారస్వామి, డిమాండ్, చేశారు. పని చేసే వారి పేర్లు ఎందుకు రికార్డుల్లో నమోదుచేయడం లేదు.ఇతరుల పేర్లు మీదపనిచేయిస్తు వారికివచ్చే వేతనాల్లోంచి 6వేలు మాత్రమేఇచ్చిఅసలు పనిచేయని వారికికొంత, డిపోమేనేజర్ కుకొంత కాంట్రాక్టర్,కు,కొంతమామూళు పంచుకుంటూ ప్రస్తుతం పని చేస్తున్న కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వకుండా ఆర్థిక దోపిడీకిసహకరిస్తున్న గోదావరిఖని బస్ డిపోమేనేజర్ పై చట్టపరమైనచర్యలు తీసుకోవాలని, కార్మికులకు న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

## బాధితుల వద్దకే నేరుగా వచ్చి సమస్యలు తెలుసుకుంటున్న గోదావరిఖని ఏసీపీ మడత రమేష్ .....



**గోదావరిఖని, వెలుతురు, నవంబర్ 11:**
గోదావరిఖని 8 ఇంక్లైన్ కాలనీ కి చెందిన పెద్ద లక్ష్మయ్య తన ఇద్దరు కొడుకులు తనని పట్టించు కోవడం లేదని, తన కాలు బాలేనందున ఆఫీస్ లోపలికి రావడం లేదని తెలుసుకున్న ఏసీపీ నేరుగా బాధితుని దగ్గరకి వచ్చి వారి సమస్య విని పిటిషన్ తీసుకొని అక్కడిక్కడికే తన కొడుకులతో మాట్లాడారు. కౌన్సిలింగ్ కోసం పిలిచారు. ప్రస్తుత వైద్య ఖర్చుల కోసం 1,000/- అందచేశారు.

## ఇ- కార్ రేసింగ్ భయంలో కెటిఆర్

### రక్షణ కోసం ఢిల్లీకి పరుగెత్తాడు

### కెటిఆర్ పై మంత్రి పొన్నం విమర్శలు



**హైదరాబాద్,నవంబర్11( వెలుతురు):**
హైదరాబాద్‌లో కార్ రేస్‌కు సంబంధించిన విచారణకు గవర్నర్ అనుమతి కోరామని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. మేం ఎవర్నీ జైల్లో పెడతాం అనడం లేదన్నారు. ఈ కేసు రాగానే.. తన రక్షణ కోసం కేంద్రం వద్ద మోకరిల్లేందుకు కేటీఆర్ ఢిల్లీ వెళ్లారని మంత్రి అన్నారు. అలా ప్రజల దృష్టిని మరలిస్తున్నారని మండిపడ్డారు. తనపై వస్తున్న ఆరోపణలు, కేసుల నుంచి తప్పించు కునేందుకే భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ దిల్లీ టూర్‌కి వెళ్తున్నారని మంత్రి పొన్నం ప్రభాకర్ విమర్శించారు. బాధ్యతగల ప్రజాప్రతినిధిగా పోలీసుల విచారణకు కేటీఆర్ సహకరించాలన్నారు.ఖైరతాబాద్ రవాణా శాఖ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో మంత్రి మాట్లాడారు.‘ కేంద్ర సహాయం కోసం కలిసి దిల్లీ వెళ్దామంటే.. ప్రతిపక్షాలు ఎప్పుడూ రాలేదు. ఇప్పుడు మాత్రం కేటీఆర్ దిల్లీకి పరుగెడుతున్నారు. దిల్లీకి వెళ్లి 'అమృత్' పథకంపై ఫిర్యాదు చేస్తామని కేటీఆర్ చెబుతున్నారు. అమృత్ పథకంలో అవినీతి జరిగితే కేంద్రానికి ఫిర్యాదు చేయవచ్చు. కానీ, మీ మీద జరిగే విచారణను తప్పించు కునేందుకే దిల్లీ వెళ్తున్నట్లు తెలుస్తోంది. విచారణకు సహకరించండి.. మీ చిత్తశుద్ధి నిరూపించుకోండి. ఈ నెల 14 నుంచి ఏడాది పాలన విజయోత్సవాలు జరుపుతాం. ప్రభుత్వ విజయాలను ప్రతిపక్షాలు జీర్ణించుకోలేకపోతున్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన ప్రతి మంచి పనిని ప్రజలకు వివరిస్తాం. రవాణాశాఖకు మరింత గౌరవం పెరిగేలా చర్యలు తీసుకుంటాం. త్వరలోనే తెలంగాణ రవాణాశాఖ లోగోను విడుదల చేస్తాం అని పొన్నం వెల్లడించారు.

## కులగణనకు 75 అంశాలు ఎందుకు

### అభాసు పాలవుతున్న ప్రభుత్వం

### మాజీమంత్రి తలసాని శ్రీనివాసయాదవ్ విమర్శలు




**హైదరాబాద్,నవంబర్11( వెలుతురు):**
రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కుల గణన సర్వే తీవ్ర విమర్శలు ఎదుర్కొంటోందని, ప్రభుత్వం కూడా అబాసు పాలవుతుందని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ విమర్శించారు. సోమవారం ఆయన బన్సీలాల్ పేట డివిజన్‌లోని పలు ప్రాంతాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కులాల వారీగా జనాభాను గుర్తించేందుకు చేపట్టిన కుల గణన సర్వేకు 75 అంశాలతో కూడిన ప్రొఫార్మా ఎందుకని ప్రశ్నించారు. సర్వే కోసం వెళ్లే ఎన్యుమరేటర్లు సైతం ప్రజల నుంచి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయాన్ని గుర్తు చేశారు. సర్వేలో అడుగుతున్న వివరాలను చూసి ప్రజలు అవాక్కు అవుతున్నారని చెప్పారు. ఈ సర్వే వల్ల ఎలాంటి ఉపయోగం ఉండబోదని, కేవలం కాలయాపన, ప్రజలను మభ్య పెట్టేందుకే సర్వే చేపట్టినట్లు ఉందని విమర్శించారు. పొంతనలేని సమాచారం అడుగుతుండటం పట్ల ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ సర్వేను వ్యతిరేకిస్తున్నారని వివరించారు. నాడు కేసీఆర్ ఆధ్వర్యంలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఒక్క రోజులోనే సమగ్ర కుటుంబ సర్వేను నిర్వహించిన విషయాన్ని గుర్తు చేశారు. సర్వే పూర్తి కాకుండా, బీసీ రిజర్వేషన్‌లు తేల్చకుండా సర్పంచ్ ఎన్నికలపై ఎలా ప్రకటన చేస్తారని ప్రశ్నించారు.

## గత పాలనలో జరిగిన విధ్వంసంతోనే ఇప్పుడు కష్టాలు

### వార్షిక బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్



**అమరావతి, నవంబర్ 11 ( వెలుతురు):**
2024-25 ఆర్థిక సంవత్సరానికి గాను వార్షిక బడ్జెట్‌ను ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ఏపీ అసెంబ్లీలో ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా గత ప్రభుత్వ పాలనపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. అన్ని రంగాలను గత వైసీపీ ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని విమర్శించారు. విధ్వంసంతోనే వైసీపీ పాలన నడించిందని అన్నారు. గత ప్రభుత్వ పాలనలో అన్ని రంగాల్లోనూ విధ్వంసం చోటు చేసుకుందన్నారు. ఏపీ ఆర్థిక వ్యవస్థ పతనమయ్యేలా చేశారని మండిపడ్డారు. రాష్ట్రానికి రాజధాని లేకుండా చేశారన్నారు. గత ప్రభుత్వం లోపభూయిష్ట విధానాలను అమలు చేసిందని వ్యాఖ్యలు చేశారు. ఏపీ ప్రజలు అపురూపమైన తీర్పు ఇచ్చారన్నారు. 2019-24 మధ్య రాష్ట్రంలో చీకటి దశ నడిచిందంటూ మంత్రి కామెంట్స్ చేశారు. వైసీపీ పాలన విధ్వంసంతోనే ప్రారంభమైందన్నారు. రాష్ట్ర బ్రాండ్ విలువను దెబ్బతీశారన్నారు. రాష్ట్రానికి పెట్టుబడులు రానీయకుండా చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర పథకాలను దారి మళ్లించారని ఆరోపించారు. అలాగే కార్పొరేషన్ల నిధులను కూడా మళ్లించారన్నారు. గత ప్రభుత్వంపై గుత్తేదారులకు నమ్మకం పోయిందని.. గత ప్రభుత్వంలో పరిమితికి మించి అప్పులు చేశారని తెలిపారు. గత ప్రభుత్వం ప్రజాస్వామ్య గొంతులను అణచివేసిందని.. వైసీపీ సర్కార్ నిర్వాకంతో ఆర్థిక గందరగోళ పరిస్థితులు నెలకొన్నయాన్నారు. పతనం అంచున రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ నిలుచుందన్నారు. రాష్ట్ర ప్రగతి పునర్‌నిర్మాణం నేటితరం చేతుల్లో ఉందన్నారు. ప్రభావవంత పాలనే తమ ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. గత వైసీపీ ప్రభుత్వ లోపభూయిష్ట విధానాల వల్ల రాష్ట్ర ఆదాయానికి గండి పడిందని విమర్శించారు. సాగునీటి రంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేశారని.. పోలవరం ప్రాజెక్టు అథారిటీ సలహాలను పట్టించుకోలేదన్నారు. ఏళ్ల తరబడి పోలవరం ప్రాజెక్టును గాలికొదిలేశారని మండిపడ్డారు. ఏపీ అభివృద్ధి కుంటుపడకుండా చూస్తామని వెల్లడించారు. సంక్షేమానికి పెద్దపీట వేస్తూ బడ్జెట్ రూపొందించినట్లు తెలిపారు. పట్టణాల్లో 204, గ్రామీణ ప్రాంతాల్లో 158 అన్న క్యాంటీన్లను ఏర్పాటు చేశామన్నారు. వీలైనంత త్వరగా పోలవరం పూర్తి చేసేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామన్నారు. ప్రపంచస్థాయి నగరంగా అమరావతి నిలవనుందని మంత్రి పయ్యావుల పేర్కొన్నారు.

## ప్రతిపక్ష హోదా కోసమే అసెంబ్లీకి వస్తా అనడం కరెక్టు కాదు


### మైక్ ఇవ్వకపోతే తప్పు పట్టాలి : మంత్రి కొలుసు పార్థసారధి



**అమరావతి, నవంబర్ 11 ( వెలుతురు):**
ప్రతిపక్ష హోదా కోసమే అసెంబ్లీకి మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి, వైసీపీ ఎమ్మెల్యేలు వస్తారా అని మంత్రి కొలుసు పార్థసారథి ప్రశ్నించారు. అసెంబ్లీకి వచ్చి మైక్ ఇవ్వకపోతే అప్పుడు అడగాలని అన్నారు. రాష్ట్ర సమస్యలు జగన్‌కు పట్టవని విమర్శించారు. కేవలం ప్రతిపక్ష హోదా ఇస్తేనే అసెంబ్లీకి వస్తానని అనడం సరికాదని అన్నారు. అసెంబ్లీకి వస్తే స్పీకర్ తప్పకుండా మైక్ ఇస్తారని చెప్పారు. వైఎస్ జగన్మోహన్ రెడ్డి అప్రజాస్వామ్యంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. 40 శాతం ఓట్లు వచ్చినంత మాత్రాన ప్రతిపక్ష హోదా రాదని చెప్పారు. సంఖ్యా బలాన్ని బట్టి స్పీకర్ ప్రతిపక్ష హోదా కల్పిస్తారని తెలిపారు. అసెంబ్లీకి రాకుండా తప్పించుకోవడానికి జగన్ మాట్లాడుతున్నారని అన్నారు. అధికారం కోసం జగన్ రాజకీయాల్లో ఉన్నారు కానీ... రాష్ట్ర ప్రయోజనాల కోసం కాదని చెప్పారు. గతంలో క్యాబినెట్ సమావేశాలు కానీ, సచివాలయానికి వచ్చిన దాఖలాలు కానీ జగన్‌కు లేవని విమర్శించారు. ఇంటి వద్ద నుంచి ప్రశ్నలు సంధించే బదులు అసెంబ్లీకి వచ్చి జగన్ అడగాలన్నారు. ముందు అసెంబ్లీని గౌరవించి రావాలని.. అప్పుడు మైక్ ఇవ్వకపోతే మాట్లాడాలని మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. ప్రభుత్వాన్ని ప్రశ్నించే నైతిక అర్హత లేకపోవడంతోనే జగన్‌కు ప్రజలు ప్రతిపక్ష హోదా ఇవ్వలేదని టీడీపీ ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ అన్నారు. నాలాగా 175 ఎమ్మెల్యేల్లో జగన్ ఒకరని చెప్పారు. ప్రతిపక్ష హోదా స్పీకర్ కానీ చంద్రబాబు కానీ ఇచ్చేది కాదని ప్రజలే నీకు ఇవ్వలేదని విమర్శించారు. ప్రజలే నడ్డి విరగొట్టి స్పష్టంగా తీర్పు ఇచ్చారని తెలిపారు. “జగన్ చేసిన నేరాలు, ఘోరాలకు ప్రజలు ఇచ్చిన పనిష్మెంట్ ఇది. ఐదేళ్లు ప్రజలు అధికారం ఇస్తే నీ స్వార్థం కోసం నీ ఆస్తులు పెంచుకోవడం కోసం అధికారాన్ని ఉపయోగించుకున్నావు. వైసీపీకి 40 శాతం ఓట్లు వచ్చాయన్నది కాదని.. అసలు నీకు ఎన్ని సీట్లు వచ్చాయనేదే ముఖ్యం. ఒక మార్కుతో పాసైన పాస్ అయినట్టే లేకపోతే ఫెయిల్ అయినట్లే. ప్రతిపక్ష హోదాగా ప్రజలు నిన్ను ఫెయిల్ చేశారు. నాకు ఈ కర్మ ఎందుకు పట్టించారనేది ప్రజల్ని అడుగు. వచ్చే సారి ఈ 11 మంది కూడా మిగిలే పరిస్థితి ఉండదు” అని చింతమనేని ప్రభాకర్ విమర్శించారు. అసెంబ్లీలో మైక్ ఇవ్వలేదని చెప్పటానికి.. అసలు ఎన్ని సార్లు జగన్ వచ్చారని టీడీపీ ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు ప్రశ్నించారు. అసెంబ్లీకి రాకుండానే మైక్ ఇవ్వలేదని ఊహించుకుంటే ఎలా అని నిలదీశారు. జగన్ అన్ని సత్య దూరమైన ఆరోపణలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. ప్రతిపక్ష హోదా ప్రజలు తిరస్కరిస్తే అసెంబ్లీకి రాకపోవడం ఏమిటని యార్లగడ్డ వెంకట్రావు ప్రశ్నించారు. ప్రతిపక్ష హోదా తీసేసింది తాము కాదని.. ప్రజలే తీసివేశారని టీడీపీ ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ విమర్శించారు. శాసన మండలికి వచ్చి గొడవ చేయాలనే ఉద్దేశంతోనే వస్తున్నారని మండిపడ్డారు. విశ్వాసనీయత, విధేయత, నిజాయితీ, ప్రజల పట్ల అభివృద్ధి పేటెంట్ హక్కులు టీడీపీకే ఉన్నాయని పంచుమర్తి అనురాధ స్పష్టంచేశారు.

# కాంగ్రెస్ వర్సెస్ బీఆర్ఎస్


## ఎమ్మెల్యేలకు ఎదురు తిరిగిన ద్వితీయ శ్రేణి నాయకులు




**నల్గొండ, నవంబర్ 11 ( వెలుతురు):**
సమగ్ర కుటుంబ సర్వేపై పార్టీ కార్యకర్తల్లో అవగాహన కల్పించి గ్రామాల్లో ప్రజలకు వివరించేందుకు అధికార కాంగ్రెస్ ప్రభుత్వం జిల్లాల వారీగా కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశాలను నిర్వహించింది. ఈ సమావేశాలకు ఆయా జిల్లాల పరిధిలోని ఎమ్మెల్యేలు కూడా హాజరయ్యారు. మూడు రోజుల కిందట నల్గొండ జిల్లా కేంద్రంలోని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి క్యాంప్ కార్యాలయంలో జరిగింది. ఈ సమావేశానికి దేవరకొండ ఎమ్మెల్యే బాలూనాయక్, నాగార్జున సాగర్ ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి, మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం నల్గొండ కాంగ్రెస్ అధ్యక్షుడు శంకర్ నాయక్ హాజరయ్యారు.మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి (నల్గొండ ఎమ్మెల్యే), మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఈ సమావేశానికి గైర్హాజర్ అయ్యారు. సమగ్ర కుటుంబ సర్వే, కుల గణనలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ప్రజలకు ఏ విధంగా అవగాహన కల్పించాలన్న అంశాలపై ముఖ్య కార్యకర్తల కోసం నిర్వహించిన సమావేశంలో కేడర్ అంతా కాంగ్రెస్ ప్రభుత్వ పాలన తీరుపై, హామీల విస్మరణపై భగ్గు మంది. ఎమ్మెల్యేలను నిలదీస్తూ ముఖ్య కార్యకర్తలు మాట్లాడిన వీడియో ఒకటి సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. బీఆర్ఎస్ సోషల్ మీడియా వింగ్ ఈ వీడియోను వైరల్ చేస్తోంది.పార్టీ పరిస్థితిపై మాట్లాడేందుకు అవకాశం వచ్చిన జిల్లా కాంగ్రెస్ ద్వితీయ శ్రేణి నాయకత్వం ప్రభుత్వ పాలనపై విరుచుకు పడింది. నల్గొండ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రధాన అనుచర నాయకుడు మాజీ జెడ్పీటీసీ సభ్యుడు గుమ్మల మోహన్ రెడ్డి ముందుగా ఈ అంశాలను లేవనెత్తారు. ఆయనను మరికొందరు నాయకులు కూడా అనుసరించి తమ గోడును వెళ్లబోసుకున్నారు.అధికారంలోకి వచ్చే ముందు ఇచ్చిన ఆరు గ్యారంటీలను పది నెలల పాలనా కాలం ముగిసినా అమలు చేయకపోవడాన్ని నిరసించారు. పెన్షన్లు ఎందుకు పెంచలేదు..? గ్యాస్ డబ్బులు ఎందుకు రావడం లేదు..? ఉచిత కరెంటు ఇంకా అందరికి అందడం లేదు. ఆరు గ్యారంటీలేమయ్యాయి..? అంటూ వారు ఎమ్మెల్యేలను నిలదీశారు. “ కేడర్ అంతా ఊరూరూ.. పల్లె పల్లెకు తిరిగి పనిచేస్తేనే మీరు ఎమ్మెల్యేలుగా గెలిచారు. కానీ, పార్టీ ఇచ్చిన హామీలు ఏవీ అమలు కావడం లేదు. ఊళ్లలో ప్రజల ముందు తలెత్తుకోలేక పోతున్నాం..” అంటూ ముఖ్య కేడర్ అసంతృప్తి వ్యక్తం చేసింది.జిల్లా వ్యాప్తంగా ఖరీఫ్ వరి ధాన్యం దిగుబడులు వచ్చాయి. కొనుగోలు కేంద్రాల్లో ఇరవై రోజులుగా రైతులు పడిగాపులు గాస్తున్నారు. ఎందుకు త్వర త్వరగా ధాన్యం కొనుగోలు చేసి మిల్లులకు తరలించడం లేదంటూ రైతులు వేస్తున్న ప్రశ్నలకు సమాధం చెప్పలేక పోతున్నామని వాపోయారు. ఉమ్మడి నల్గొండ జిల్లా నుంచే పౌరసరఫరాల శాఖా మంత్రి ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్నా లాభం లేకుండా పోయిందని విరుచుకుపడ్డారు.సన్నాలకు ఇస్తామన్న రూ.500 బోనస్ సంగతి కూడా మర్చిపోయారని, నిత్యం భారీగా కురుస్తున్న వర్షాలకు కొనుగోలు కేంద్రాల్లోని కళ్లాల్లో ధాన్యం తడిచిపోయిన రైతులను చూస్తుంటే వారిని ఎలా సమాధాన పరచాలో తెలియడం లేదని .. ఈ అంశాలన్నింటినీ ఎమ్మెల్యేలు మంత్రులు, సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లాలని కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేయడం విశేషం.వచ్చే ఏడాది (2025) సొంతం స్థానిక సంస్థల ఎన్నికలు జరగనున్నాయి. తొలుత గ్రామ పంచాయతీలు, ఆ తర్వాత మండల పరిషత్, జిల్లా పరిషత్ ఎన్నికలు, ఆ వెంటనే మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీలకు ఎన్నికలు జరగాల్సి ఉంది. ప్రభుత్వంపై గ్రామీణ ప్రజల్లో ముఖ్యంగా రైతుల్లో అసంతృప్తి పెరిగిపోతోందని, ఇప్పటికైనా జాగ్రత్త పడకపోతే స్థానిక సంస్థల ఎన్నికల్లో గ్రామాల్లో తిరిగి ఓట్లు వేయించాలేమని కాంగ్రెస్ కార్యకర్తలు ఎమ్మెల్యేల ఎదుట కుండబద్దలు కొట్టారు.మొత్తంగా ఈ మీటింగ్ సారాంశంపై భిన్నాభిప్రాయం వ్యక్తం అవుతోంది. పాలన సజావుగా సాగడం లేదన్న ఆవేదన కార్యకర్తల్లో గూడు కట్టుకుని ఉందన్న విషయం స్పష్టమైందన్న అభిప్రాయం వ్యక్తం అవుతోంది. ఒకే వేదిక మీద ఉన్న నలుగురు ఎమ్మెల్యేలు కేడర్ ప్రశ్నలకు సమాధానం చెప్పలేదు. సీఎం రేవంత్ రెడ్డి, టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ దృష్టికి ఈ అంశాన్ని తీసుకువెళతారా..? కార్యకర్తల్లో పెరిగిపోతున్న ఈ అసంతృప్తికి బ్రేక్ వేసి కొత్త ఉత్సాహంతో ప్రజల్లోకి పంపుతారా లేదా వేచి చూడాల్సి ఉంది.అదే మాదిరిగా, ప్రభుత్వ పాలన తీరుపై ప్రజల్లో పెరిగిపోతున్న అసంతృప్తిని ఎలా కంట్రోల్ చేస్తారు..? 6 గ్యారంటీ హామీలను పూర్తి స్థాయిలో ఎపుడు అమలు చేస్తారు అన్న ప్రశ్నలకు సమాధానం దొరకాల్సి ఉంది.

# డొనాల్డ్ ట్రంప్ జీతం ఎంతో తెలుసా, సౌకర్యాలు

## నెలకు 3.3 కోట్ల రూపాయిల జీతం




**వాషింగ్టన్, నవంబర్ 11 ( వెలుతురు):**
అమెరికా అధ్యక్షుడిగా ఎన్నికైన వ్యక్తికి అనేక ప్రయోజనాలు లభిస్తాయి. ఆ ప్రయోజనాలు అద్భుతంగా ఉంటాయి.అమెరికా అధ్యక్షుడు వైట్ హౌస్ లో నివాసం ఉంటారు. అక్కడ 24/7 పాటు సెక్యూరిటీ ఉంటుంది. ఈగ కూడా వాలనివ్వకుండా సెక్యూరిటీ సిబ్బంది చూసుకుంటారు.. అమెరికా అధ్యక్షుడికి వార్షిక వేతనంగా నాలుగు లక్షల డాలర్ల వేతనం లభిస్తుంది. భారతీయ కరెన్సీ ప్రకారం చూసుకుంటే అది 3.3 కోట్ల వరకు ఉంటుంది. ఆ మొత్తాన్ని ఇవ్వాలని 2001లో అమెరికా కాంగ్రెస్ నిర్ణయించింది. అప్పటినుంచి అమెరికా అధ్యక్షుడి వేతన విషయంలో ఎటువంటి మార్పు లేదు. ఇక అమెరికా అధ్యక్షునిగా పనిచేసి.. రిటైర్ అయిన వారికి ప్రయోజనాల రూపంలో ప్రతి ఏడాది రెండు లక్షల డాలర్లు లభిస్తాయి. ఇతర అలవెన్స్ ల కింద లక్ష డాలర్లు అందుతాయి. వేతనం మాత్రమే కాకుండా అధికారిక ఖర్చులకోసం, వ్యక్తిగత ఖర్చులకోసం జీతంతో పాటు 50 వేల డాలర్లు లభిస్తాయి. అయితే ఇవి పన్ను రహితంగా ఉంటాయి. ప్రయాణ ఖర్చులకు 1,00,000 డాలర్లు లభిస్తాయి. అధ్యక్షుడు వినోదం కోసం 19 వేల డాలర్లు అందుతాయి. ఈ ప్రకారం చూసుకుంటే అధ్యక్షుడికి ప్రతి సంవత్సరం 5.69 లక్షల డాలర్లు లభిస్తాయి. కొత్త అధ్యక్షుడు వైట్ హౌస్ లో అడుగు పెట్టడానికి ముందు దానిని అందంగా అలంకరిస్తారు. దీనికోసం లక్ష డాలర్లు వెచ్చిస్తారుఇక అమెరికా అధ్యక్షుడు నివాసముండే వైట్ హౌస్ ను 1800 సంవత్సరంలో నిర్మించారు. ప్రస్తుతం ఈ భవన సముదాయం 55 వేల చదరపు అడుగుల విస్తీర్ణాన్ని కలిగి ఉంది. ఇందులో 132 గదులు ఉన్నాయి. 35 బాత్ రూం లు ఉన్నాయి. ఇందులో టెన్నిస్ కోర్టు ప్రత్యేకంగా ఉంటుంది. జాగింగ్ ట్రాక్ అధునాతనంగా ఉంటుంది. మూవీ థియేటర్, ఈతకొలను వంటి సదుపాయాలు కూడా ఉంటాయి. అధ్యక్షుడి కోసం ఇక్కడ నిత్యం ఐదుగురు వంటవాళ్లు పనిచేస్తుంటారు. అధ్యక్షుడు కోరుకున్న విధంగా వంటలు వండి సర్వ్ చేస్తుంటారు.వైట్ హౌస్ మాత్రమే కాకుండా అమెరికా అధ్యక్షుడికి బ్లయిర్ హౌస్ అనే గెస్ట్ హౌస్ కూడా ఉంటుంది. ఇది వైట్ హౌస్ కంటే చాలా పెద్దది. 70 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో విస్తరించి ఉంటుంది. ఇందులో 119 గదులు ఉంటాయి. గెస్ట్ ల కోసం 20 పడక గదిలో ఉంటాయి. 35 స్నానాల గదులు ఉంటాయి. ఇందులో నాలుగు డైనింగ్ హాల్స్, జిమ్, సెలూన్ వంటివి కూడా ప్రత్యేకంగా ఉంటాయి.అమెరికా అధ్యక్షుడు కోసం క్యాంప్ డేవిడ్ పేరుతో హిల్ గెస్ట్ హౌస్ కూడా ఉంటుంది. ఇది మేరీ ల్యాండ్ రాష్ట్రంలో 128 ఎకరాలలో విస్తరించి ఉంది. హిల్ గెస్ట్ హౌస్ ను మొదట రుజ్ వెల్ట్ ఉపయోగించాడు. దీనిని ఎక్కువగా దౌత్యపరమైన విషయాలు చర్చించడానికి ఉపయోగిస్తారు.. అప్పట్లో ఈ కేంద్రం వేదికగానే ఈజిప్టు ? ఇజ్రాయిల్ దేశాల మధ్య ఒప్పందం కుదిరింది. దీనిని క్యాంపు డేవిడ్ ఒప్పందం అని కూడా పిలుస్తారు.అమెరికా అధ్యక్షుడు ఎయిర్ ఫోర్స్ వన్ విమానంలో ప్రయాణిస్తారు. ఇందులో అనేక సౌకర్యాలు ఉంటాయి. ఈ విమానం గాలిలో ఉండగానే ఇంధనం నింపుకుంటుంది. ఇక మెరైన్ వన్ అనే హెలికాప్టర్ అమెరికా అధ్యక్షుడికి సేవలు అందిస్తుంది. ఇది గంటకు 241 కిలోమీటర్ల వేగంతో ప్రయాణిస్తుంది. బాంబు పేలుళ్లను కూడా ఇది తట్టుకుంటుంది. దీనికి మూడు ఇంజిన్లు ఉంటాయి. ఒక్కటి విఫలమైనా మిగతా రెండు ఇంజన్లతో ఆ హెలికాప్టర్ నడుస్తుంది. అయితే ఇలాంటి హెలికాప్టర్లు ఐదు ఉన్నాయి. శత్రువుల నుంచి అధ్యక్షుడిని కాపాడేందుకు ఇలా హెలికాప్టర్లను ఉపయోగిస్తున్నారు.ఇక అమెరికా అధ్యక్షుడు ప్రయాణించే కారు పేరు బీస్ట్. ఇది అద్భుతమైన ఫీచర్లను కలిగి ఉంటుంది. అత్యంత భారీ భద్రత ప్రమాణాలతో దీనిని రూపొందించారు. అమెరికా అధ్యక్షుడు తను వెళ్లిన ప్రతి దేశానికీ.. ఈ కారు పరుగులు పెడుతుంటుంది. అమెరికా అధ్యక్షుడు మాత్రమే కాదు.. వారి కుటుంబ సభ్యులకు ఈ కారులో 24/7 అత్యంత రహస్య భద్రత ఉంటుంది.

# పదెకరాలకే రైతు భరోసా..!

## మార్గదర్శకాలు సిద్ధం అసెంబ్లీలో చర్చించి నిర్ణయం తీసుకోనున్న సర్కార్

## నెలాఖరులోపు పెట్టుబడి సాయం షురూ




**హైదరాబాద్ నవంబర్ 11 ( వెలుతురు):**
హైదరాబాద్ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం రైతుభరోసాపై దృష్టి సారించింది. పెట్టుబడి సాయం కోసం ఎదురు చూస్తున్న అన్నదాతలకు తీపి కబురు చెప్పింది.
రైతు భరోసాకు పదెకరాల వరకు కటాఫ్ విధించాలని నిర్ణయించింది. ఈమేరకు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క నేతృత్వంలోని మంత్రివర్గ ఉప సంఘం నివేదికను సమర్పించినట్టు తెలిసింది. నివేదికలోని కీలకమైన మార్గదర్శకాలపై వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో చర్చించి నిర్ణయం తీసుకోవాలని ప్రభుత్వం భావిస్తున్నది. గత బీఆర్ఎస్ సర్కారు ఐదేండ్లలో రైతు బంధు పేరిట దాదాపు రూ.20వేల కోట్లను వ్యవసాయేతర భూములకు ఇచ్చి ప్రజా సొమ్మును వృధా చేసిందని పెట్టుబడి సాయంలో 96శాతం రైతులకు మేలు చేసేందుకు సర్కారు సిద్ధమవుతున్నదని సీఎం రేవంత్రెడ్డి చెప్పిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఇప్పుడు గత సర్కార్ హయాంలో రాళ్లు, రప్పల భూములు, గుట్టలు, హైవేలు, రోడ్లు, వెంచర్లు, భూసేకరణ కింద పోయిన భూములకు వేల కోట్ల రూపాయలు రైతుభరోసా కింద వథాగా చెల్లించినట్లు తేల్చింది.
వానాకాలం నుంచా? యాసంగి నుంచా?: రైతులకు పంట పెట్టుబడి సాయం ఈ నెలాఖరు నుంచి పంపిణీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం సూత్రప్రాయంగా నిర్ణయించింది. కానీ దాన్ని వానాకాలం నుంచి లెక్కగట్టి ఇస్తారా? లేక ఈ యాసంగి నుంచి రైతు భరోసా జమ చేస్తారా? అనే విషయంలో స్పష్టత లేదు. అయితే రైతు భరోసాకు నిధులను సర్దుబాటు చేయాలంటూ ఆర్థిక శాఖను సీఎం రేవంత్రెడ్డి ఇప్పటికే ఆదేశించినట్టు సమాచారం.ఎప్పటి మాదిరిగానే ఒక ఎకరా నుంచి మొదలుపెట్టాలనీ, డిసెంబర్ నెలాఖరు వరకైనా సరే రైతుల ఖాతాలకు నిధుల జమ ప్రక్రియను పూర్తి చేయాలని భావిస్తున్నట్టు అధికారిక వర్గాలు తెలిపాయి. వాస్తవానికి దసరా తర్వాత నుంచే రైతు భరోసా పంపిణీ చేయాలని తొలుత ప్రభుత్వం భావించింది. కానీ, అప్పటికే రుణమాఫీ కోసం రూ.18 వేల కోట్లు రైతులకు విడుదల చేసింది. దీంతోపాటు మరికొన్ని స్కీములకు నిధులు సర్దుబాటు చేయాల్సి వచ్చిందని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. దీంతో రైతు భరోసా వాయిదా పడుతూ వస్తున్నది. అయితే డిసెంబర్ నెలలో జరగనున్న స్థానిక ఎన్నికల కంటే ముందే రైతుల ఖాతాల్లో పెట్టుబడి సాయం జమ చేయనున్నట్టు సమాచారం. ప్రతి 10 రోజులకు రూ.1,500 కోట్ల నుంచి రూ. 2 వేల కోట్ల చొప్పున జమ చేసేలా 45 రోజుల్లో కనీసం రూ.7 వేల కోట్లు జమ చేసేలా ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తున్నది. రాష్ట్ర వ్యవసాయ శాఖ సాగు లెక్కల ప్రకారం 1.39 కోట్ల ఎకరాల్లో పంటలు సాగయ్యాయి. ఈ నేపథ్యంలో రైతు భరోసాలో దుబారాను కట్టడి చేసినా పెట్టుబడి సాయం కోసం దాదాపు రూ. 7వేల కోట్లు అవసరమవుతాయని అధికారులు అంచనా వేశారు.
విస్తృత అభిప్రాయ సేకరణ పూర్తి: ఇప్పుడున్న లెక్కల ప్రకారం ఏడెనిమిది ఎకరాల రైతులకు అంటే దాదాపు 96 శాతం మందికి రైతుభరోసా అందుతుంది. దీనిపై ప్రభుత్వం ఇప్పటికే క్యాబినెట్ సబ్ కమిటీని ఏర్పాటు చేసి, ఎన్ని ఎకరాల వరకు ఇవ్వాలనే దానిపై జిల్లాల్లో సభలు నిర్వహించి అభిప్రాయ సేకరణ పూర్తి చేసింది. చాలా మంది రైతులు 10 ఎకరాల వరకు పెట్టుబడి సాయం ఇస్తే సరిపోతుందని అభిప్రాయపడ్డారు. మరికొంతమంది రైతులు ఏడున్నర ఎకరాల వరకు ఇవ్వాలని సూచించారు. అందరి అభిప్రాయాలు తీసుకున్న మంత్రివర్గ ఉపసంఘం ఇప్పటికే కటాఫ్ ఎంతవరకు పెట్టాలనే దానిపై మార్గదర్శకాలకు సంబంధించిన ముసాయిదాను సిద్ధం చేసినట్టు సమాచారం. రైతులు, రైతు సంఘాలు, వివిధ పార్టీల అభిప్రాయాలు ఇప్పటికే తెలుసుకున్నందున, అవసరమైతేనే అసెంబ్లీలో చర్చించాలని ప్రభుత్వం భావిస్తున్నది. అసెంబ్లీ సమావేశాలను కూడా ఈ నెల మొదటి వారంలో నిర్వహించాలని అనుకున్నప్పటికీ శాసనమండలి చైర్మెన్, అసెంబ్లీ స్పీకర్ విదేశీ పర్యటనలో ఉండటంతో వారు తిరిగిరాగానే ఆ సమావేశాలపై ప్రభుత్వం నిర్ణయం తీసుకోనున్నారు. ఈ సమావేశాల్లో రైతు భరోసా మార్గదర్శకాలపై చర్చించే అవకాశం ఉంది. మొత్తానికి వ్యవసాయేతర భూములకు ఎట్టిపరిస్థితుల్లోనూ రైతుభరోసా ఇవ్వొద్దని ప్రభుత్వం గట్టిగా నిర్ణయించినట్టు వినికిడి. వ్యవసాయ భూముల్లో వెంచర్లు చేసి ప్లాట్లుగా మార్చిన వాటికి నాలా కిందనే పరిగణించనున్నారు. రోడ్లు, ఇరిగేషన్, ఇండ్లు ఇతరత్రా వ్యవసాయేతర భూములకు మళ్లిన వాటిని రైతు భరోసా జాబితా నుంచి తీసేయాలని నిర్ణయించారు. దీంతో చాలా వరకు నిధుల దుర్వినియోగం తగ్గుతుందని ప్రభుత్వం భావిస్తున్నది.

## ఫ్లైఓవర్ల కింద ప్లే గ్రౌండ్స్

**హైదరాబాద్, నవంబర్ 11 ( వెలుతురు):**
హైదరాబాద్.. ఇరుకైన రోడ్లు, గంటల తరబడి ట్రాఫిక్ జామ్. నిత్యం ప్రయాణికులకు నరకం కనిపిస్తుంది. రద్దీని తగ్గించడానికి ఫ్లైఓవర్ల నిర్మాణం చేశారు. అయితే.. వాటి కింద ఖాళీ స్థలాన్ని వినియోగించుకోవడానికి జీహెచ్ఎంసీ ఇప్పుడు కొత్త ఆలోచన చేసింది. ఫ్లైఓవర్ల కింద ప్లే గ్రౌండ్‌లను నిర్మిస్తోంది. హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ వినూత్న ఆలోచన చేసింది. కేపీహెచ్‌బీ ఫ్లైఓవర్ కింద.. నగరంలో మొట్టమొదటి సారిగా క్రీడా రంగాన్ని ఏర్పాటు చేసింది. 12,000 చదరపు అడుగుల విస్తీర్ణంలో.. బాస్కెట్‌బాల్, స్కేటింగ్, బ్యాడ్మింటన్, క్రికెట్‌తో సహా వివిధ క్రీడలు ఆడేలా ప్రాంగణాన్ని సిద్ధం చేస్తోంది.ఈ బహుళార్ధసాధక క్రీడా ప్రాంగణాన్ని.. రూ.78 లక్షల వ్యయంతో ఫ్లైఓవర్ కింద నిర్మిస్తున్నారు. ఇదే కాదు.. త్వరలో ఇలాంటి మరిన్ని ప్రాంగణాల నిర్మాణాలకు ప్లాన్ చేస్తున్నారు. హైటెక్ సిటీ, ఖైత్లాపూర్, బాలానగర్ ఫ్లైఓవర్‌ల కింద కూడా ఇలాంటి ఇలాంటివి ఏర్పాటు చేయడానికి అడుగులు పడుతున్నాయి.అయితే.. ఫ్లైఓవర్ల కింద ఇలాంటి నిర్మాణాలను నిపుణులు వ్యతిరేకిస్తున్నారు. రద్దీగా ఉండే రోడ్లలో ఇలాంటివి ఏర్పాటు చేస్తే.. ప్రజలు ఆ ప్రాంతంలో గుమిగూడతారని అంటున్నారు. ఫలితంగా ట్రాఫిక్ సమస్య ఏర్పడుతుందని చెబుతున్నారు.రోడ్ల మధ్యలో ఇలాంటివి ఉంటే.. వాహనదారులు ఇంట్రెస్ట్ డైవర్ట్ అవుతుందని.. దీంతో ప్రమాదాలు జరుగుతాయని నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఫ్లైఓవర్‌లను ప్రజల ప్రాణాలకు హాని కలిగించని కార్యకలాపాలకు వినియోగించాలని అర్బన్ ప్లానర్లు చెబుతున్నారు. ఏదైనా నిర్మాణ వైఫల్యం కారణంగా ఫ్లైఓవర్ కూలిపోతే.. దానికింద ఉండే క్రీడాకారుల ప్రాణాలు ఉంటాయా అని ప్రశ్నిస్తున్నారునగరంలో ఉన్న ఫ్లైఓవర్‌లను ప్రజల ప్రాణాలకు హాని కలిగించని కార్యకలాపాలకు వినియోగించాలని అర్బన్ ప్లానర్లు చెబుతున్నారు. ఏదైనా నిర్మాణ వైఫల్యం కారణంగా ఫ్లైఓవర్ కూలిపోతే.. దానికింద ఉండే క్రీడాకారుల ప్రాణాలు ఉంటాయా అని ప్రశ్నిస్తున్నారు



## డైరెక్టర్ రాంగోపాల్ వర్మపై కేసు

ప్రముఖ డైరెక్టర్ రాంగోపాల్ వర్మపై ప్రకాశం జిల్లా మద్దిపాడు పోలీసులు కేసు నమోదు చేశారు. 'వ్యూహం' సినిమా సమయంలో చంద్రబాబు, లోకేశ్, బ్రాహ్మణిని కించపరిచేలా పోస్టు పెట్టారని టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి రామలింగం ఫిర్యాదు చేశారు. దీంతో మద్దిపాడులో ఐటీ చట్టం కింద రాంగోపాల్ వర్మపై కేసు నమోదు చేశారు. కాగా చంద్రబాబు, పవన్, లోకేశ్ పై అనుచిత పోస్టులు పెట్టిన పలువురు వైసీపీ కార్యకర్తలను ఇప్పటికే అరెస్టులు చేస్తున్న విషయం అందరికి తెలిసిందే.

## ప్లీజ్ నన్ను అలా పిలవకండి : కమల్



భారతీయ సినిమా చరిత్ర ఉన్నంత కాలం గర్వించదగ్గ కళాకారుడు 'కమల్ హాసన్'. సినిమా అనేది సాహిత్యం అయితే ఆయనను చరిత్ర స్టార్‌గానో, హీరోగానో కాదు గొప్ప కళాకారుడిగా గుర్తించుకుంటుంది. కేవలం వర్సటైల్ యాక్టింగ్‌తోనే కాకుండా సినీ రంగంలో అనేక ప్రయోగాలతో రచయితగా, దర్శకుడిగా, నిర్మాతగా ఆయన స్థానం ఎవరెస్ట్. ఇటీవల 'కమల్ హాసన్' 70 ఏళ్ళలోకి అడుగుపెట్టారు. ఈ నేపథ్యంలో ఆయన తన జీవితంలో ఒక ఆసక్తికర నిర్ణయం తీసుకున్నారు. ఆ నిర్ణయాన్ని పాటించాలని తన అభిమానులని, ఆరాధకులని, మీడియాని అందరిని ఉద్దేశించి ఒక బహిరంగ విన్నపం చేశారు. ఆ విన్నపం ఏంటంటే.. కమల్ అభిమానులు ఆయనని ప్రేమగా "ఉలగనాయగన్" అని పిలుస్తారు. దాని అర్థం యూనివర్సల్ స్టార్. తెలుగులోనూ 'విశ్వనాయకుడు', 'లోకనాయకుడు' టైటిల్స్‌తో ఆయనని సంబోధిస్తారు. అయితే అలా పిలవడం కమల్‌కి ఇష్టం లేదని తెలిపారు.


## యూట్యూబ్ ఛానళ్లపై అల్లు అర్జున్ ఫ్యాన్స్ దాడి



అల్లు అర్జున్ పుష్ప 2 సినిమా రిలీజ్ దగ్గరపడుతున్న వేళలో సోషల్ మీడియాలో హీట్ పెరిగిపోతుంది. ఒకవైపు మెగా వర్సెస్ అల్లు ఫ్యామిలీ అంటూ ఫ్యాన్స్ కొట్టుకుంటున్నారు. అయితే ఈ విషయంపై అల్లు అర్జున్ త్వరలోనే 'అన్‌స్టాపబుల్ సీజన్ 4' వేదికగా బాలయ్యతో క్లారిటీ ఇవ్వనున్నారు అని తెలుస్తోంది. ఇదిలా ఉండగా బన్నీ ఫ్యాన్స్ ఒక ప్రముఖ యూట్యూబ్ ఛానల్‌పై దాడి చేశారు. ఎందుకంటే.. సోమవారం హైదరాబాద్‌లోని ఒక ప్రముఖ యూట్యూబ్ ఛానల్ ఆఫీస్‌పై అల్లు అర్జున్ ఫ్యాన్స్ దాడి చేశారు. ఈ దాడిలో ఫర్నిచర్‌తో పాటు కంప్యూటర్లు ఇతర సామాగ్రి ధ్వంసం అయినట్లు తెలుస్తోంది. అల్లు అర్జున్ పై ఉద్దేశపూర్వకంగా నీచమైన థంబ్స్‌తో వీడియోలు పెడుతున్నారని అందుకే ఈ దాడి చేశామని ఫ్యాన్స్ ప్రకటించారు. ఒక వీడియోలో ఏకంగా చావు, బ్రతుకుల మధ్య కొట్టాడుతున్న అల్లు అర్జున్ అని థంబ్ పెట్టడంపై సీరియస్ అయ్యారు. అయితే వ్యక్తులపై ఎలాంటి భౌతిక దాడులు ఈ ఘటనలో చోటుచేసుకోలేదు. మళ్ళీ.. ఇలాంటి ఘటనలు రిపీట్ అయితే పరిస్థితి దారుణంగా ఉంటుందని ఫ్యాన్స్ హెచ్చరించారు.

## ఆలియాభట్‌తో నాగ్ అశ్విన్ బిగ్ ప్రాజెక్టు

యువ దర్శకుడు నాగ్ అశ్విన్ గురించి ప్రత్యేక పరిచయం అవసరం లేదు. దిగ్గజ దర్శకుడు శేఖర్ కమ్ముల దగ్గర అసిస్టెంట్ డైరెక్టర్‌గా కెరీర్‌ను ప్రారంభించి తొలి సినిమా ఎవడే సుబ్రమణ్యం సినిమాతో మంచి విజయాన్ని అందుకున్నాడు. నాని హీరోగా వచ్చిన ఈ చిత్రంలో విజయ్ దేవరకొండ కీలక పాత్రలో నటించాడు. ఈ చిత్రం అనంతరం కీర్తి సురేష్‌తో ఏకంగా మహానటి అంటూ సూపర్ హిట్ అందుకున్నాడు నాగ్. తర్వాత ప్రభాస్‌తో ఏకంగా కల్కి సినిమా తీసి బ్లాక్ బస్టర్ సాధించడమే కాకుండా రూ.1200 కోట్ల వసూళ్లను రాబట్టాడు. అయితే ఈ సినిమాకు సీక్వెల్ రానున్న విషయం తెలిసిందే. ప్రభాస్ ప్రస్తుతం బిజీగా ఉండడం. కల్కి 2 పనులు ఇంకా కంప్లీట్ అవ్వకపోవడంతో వేరే ప్రాజెక్ట్‌ను పట్టాలెక్కించే పనిలో పడ్డాడు నాగ్ అశ్విన్. నాగ్ ప్రస్తుతం ఒక లేడి ఓరియెంటెడ్ పాన్ ఇండియా స్క్రిప్ట్‌ను రెడీ చేస్తున్నట్లు తెలుస్తుంది. ఇందులో ఫిమేల్ లీడ్ రోల్‌లో బాలీవుడ్ నుంచి అలియా భట్‌ని నాగ్ తీసుకుబోతున్నట్లు తెలుస్తుంది. ఇప్పటికే అలియా భట్ ఫిమేల్ లీడ్ రోల్‌లో చేసిన హైవే, గంగుబాయి కతియావాడి, డియర్ జిందగి, జిగ్రా, రాజీ చిత్రాలు హిట్ అవ్వడంతో అలియానే ఈ పాత్రకు సెట్ అవ్వుతుందని నాగ్ అశ్విన్ భావిస్తున్నట్లు సమాచారం. కాగా ఈ సినిమాను వైజయంతి మూవీస్ బ్యానర్‌తో పాటు బాలీవుడ్ అగ్ర నిర్మాణ సంస్థ నిర్మించబోతున్నట్లు టాక్.



# నిజజీవితంలో తల్లి కావాలని ఉంది - సమంత

దాదాపు ఏడాది గ్యాప్ తర్వాత సమంత  తెరపై కనిపించింది. అది వెండి తెర మీదు కాదు బుల్లితెరపై. 'సిటడెల్: హనీ బన్నీ'  సిరీస్‌తో ఇటీవల ప్రేక్షకులను పలకరించింది సామ్. ఎంతోకాలంగా వెయిట్ చేస్తున్న ఈ సిరీస్ ఈ నెల ఏడో తేది నుంచి అమెజాన్ ప్రైమ్ వేదికగా స్ట్రీమింగ్ అవుతోంది. సిరీస్ సాధించిన సక్సెస్ పట్ల ఆమె ఆనందం వ్యక్తం చేశారు. అయితే ఇదే వేదికపై ఆమె పలు అంశాల గురించి మాట్లాడారు. ఇక నాగ చైతన్యతో డైవర్స్ అయినా తర్వాత తన మాతృత్వం గురించి = మాట్లాడారు సమంత. ఇంతకీ ఆమె ఏమన్నారంటే.. ఇటీవల సమంత నటించిన 'సిటడెల్: హనీ బన్నీ' సిరీస్ ప్రేక్షకులని ఆకట్టుకుంది. ఈ సిరీస్ లో ఆమె కశ్వీ మజ్ముందర్ తల్లిగా యాక్ట్ చేసింది. ఆ అమ్మాయి తెలివైందని, అద్భుతంగా హావభావాలు పలికించిందని కొనియాడారు సామ్. అయితే తనకు నిజజీవితంలో తల్లి కావాలనే కలలు ఉన్నాయి అని సామ్ తెలిపింది. ఆమె అమ్మగా ఉండటానికి ఇష్టపడతానని చెప్పారు. కానీ.. దీనికి ఆలస్యమైందని నేను అనుకోవట్లేదని ఆమె తెలిపారు. ప్రస్తుతం తాను జీవితంలో చాలా సంతోషంగా ఉన్నానని ఆమె పేర్కొంది. ఇక 'సిటడెల్: హనీ బన్నీ' కథ విషయానికొస్తే.. హనీ (సమంత)) నైనిటాల్‌లోని ఓ కాఫీ షాప్‌లో వర్క్ చేస్తుంటుంది. ఆమెకు నదియా అనే ఐదేళ్ల కూతురు ఉంటుంది. కెఫే కోసం సరకులు తీసుకురావడానికి మార్కెట్‌కు వెళ్లిన హనీని ఓ వ్యక్తి ఫాలో అవుతుంటాడు. అది గమనించి అక్కడి నుంచి తప్పించుకునే క్రమంలో హనీ దొరికిపోతుంది. ఏదోలా అక్కడి నుంచి తప్పించుకునితన కుమార్తెను తీసుకుని వేరే ఊరికి వెళ్లిపోతుంది. హనీ ఉన్న ప్రదేశం తెలుసుకుని కొందరు వ్యక్తులు అక్కడికి కూడా వస్తారు. మరోవైపు చనిపోయిందనుకున్న తన భార్య హనీ బతికే ఉందన్న విషయం విదేశాల్లో ఉన్న బన్నీ (వరుణ్ ధావన్)కి తెలుస్తుంది. దాంతో ఆమెను వెతుక్కుంటూ ఇండియాకు పయనమవుతాడు. అసలు హనీ వెంట పడుతున్న ఆ వ్యక్తులు ఎవరు? ఆమె గతం ఏంటి? భార్యను వెతుక్కుంటూ వచ్చిన బన్నీకి ఎలాంటి పరిస్థితులు ఎదురయ్యాయి? చివరకు హనీని, తన బిడ్డ నదియాను బన్నీ కలిశాడా? ప్రైవేటు సీక్రెట్ ఏజెన్సీ నాయకుడు గురు (కేకే మేనన్) ఒకవైపు, 'సిటడెల్' టీమ్ మరోవైపు వెతుకుతున్న అర్మార్డ్ అనే వస్తువు ఏంటి? చివరకు అది ఎవరి వశమైంది అన్నది ఇతివృత్తం. సిటాడెల్ సిరీస్ ఆరు ఎపిసోడ్స్‌గా స్ట్రీమింగ్ అవుతోంది.



## విజయ్ 'సాహిబా' ఆల్బమ్ ప్రోమో విడుదల




రౌడీ హీరో విజయ్ దేవరకొండ బాలీవుడ్‌లో ప్రైవేట్ ఆల్బమ్ చేస్తున్న విషయం తెలిసిందే. హీరియే పాటతో క్రేజ్ తెచ్చుకున్న బాలీవుడ్ సెన్సేషనల్ సింగర్ జాస్లీన్ రాయల్ విజయ్‌తో ఈ ఆల్బమ్ చేస్తుంది. 'సాహిబా' అంటూ ఈ ఆల్బమ్ రానుండగా.. ఇందులో విజయ్ సరసన రాధిక మోహన్ నటిస్తుంది. ఇప్పటికే రాధికా- జస్లీన్ రాయల్ కాంబినేషన్‌లో వచ్చిన 'నై జానా' సాంగ్ సూపర్ సెన్సేషనల్ హిట్‌గా నిలిచింది. దీంతో ఈ సాంగ్ ఎలా ఉండబోతుందని ప్రేక్షకుల ఎదురుచూస్తున్నారు. ఈ ఆల్బమ్‌కి సంబంధించి ఇప్పటికే ఫస్ట్ లుక్‌లు విడుదల చేయగా.. ఆకట్టుకుంటున్నాయి. ఈ సాంగ్‌ను నవంబర్ 15న విడుదల చేయనున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. ఈ సందర్భంగా 'సాహిబా' ఆల్బమ్ నుంచి ప్రోమోను విడుదల చేసింది. ప్రోమో చూస్తుంటే ఇందులో విజయ్ ఫొటోగ్రాఫర్‌గా కనిపించబోతున్నాడు.

# ఆ రెండు సినిమా మధ్య పోటీ



రామ్ చరణ్ గేమ్ ంజర్ టీజర్ ఇప్పుడు సోషల్ మీడియాను షేక్ చేస్తోంది. గేమ్ చేంజర్ టీజర్‌ను ఫ్యాన్స్, యాంటీ ఫ్యాన్స్ అందరూ కూడా పోస్ట్ మార్టం చేసేసి.. చిన్న చిన్న డీటైలింగ్స్‌ను పట్టుకుని స్టోరీలను అల్లేస్తున్నారు. ఇక ట్రోలింగ్ బ్యాచ్ అయితే రెడీగానే ఉంటుందన్న సంగతి తెలిసిందే. చాలా రోజులకు ఓ కలర్ ఫుల్, గ్రాండియర్ సినిమాను చూడబోతోన్నట్టుగా అనిపిస్తోందని శంకర్ ఫ్యాన్స్ అయితే సంబరంగానే ఉన్నారు. ఇది ప్యూర్ శంకర్ మార్క్ చూపించే సినిమాగా రాబోతోందని టీజర్ చూస్తే తెలుస్తోంది. రామ్ చరణ్ గేమ్ చేంజర్ టీజర్ థీమ్‌ను సాయంత్రం (04:05) విడుదల చేస్తారట. అదే టైంకి పుష్ప 2 నుంచి అదిరిపోయే, అందరూ ఎదురుచూసే అప్డేట్ ఇస్తామని మైత్రీ ప్రకటించింది. ఇలా ఒకే టైంకి అటు గేమ్ చేంజర్, ఇటు పుష్ప 2 అప్డేట్లు రాబోతోన్నాయి. మరి ఈ అప్డేట్లతో సోషల్ మీడియా మొత్తం ఈ రెండు హ్యాష్ ట్యాగ్‌లే కనిపిస్తుంటాయి. అసలే ఇప్పటికే గేమ్ చేంజర్ టీజర్ రికార్డులు అంటూ మెగా ఫ్యాన్స్.. దేవర టీజర్, పుష్ప టీజర్‌ల రికార్డులను తెరపైకి తీసుకు వస్తున్నారు. సోషల్ మీడియాలో ఫ్యాన్ వార్‌లు ఎక్కువ అవుతున్న సంగతి తెలిసిందే. బన్నీ వర్సెస్ మెగా ఫ్యాన్స్ అన్నట్టుగా ఈ తరుణంలోనే మట్కా ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో వరుణ్ తేజ్ మాటలతో అగ్గి రాజేశాడు. ఎక్కడి నుంచి వచ్చామో.. ఎలా వచ్చామో అన్నది మర్చిపోతే.. అసలు సాధించిన సక్సెస్ వృథా అని అన్నాడు. ఈ మాటలు బన్నీకి కౌంటర్ అని మెగా ఫ్యాన్స్ ఫిక్స్ అయ్యారు. దీంతో మరోసారి అల్లు వర్సెస్ మెగా అన్నట్టుగా నెట్టింట్లో వార్ మొదలైంది. ఇలా ఫ్యాన్ వార్ ఉన్న టైంలోనే మైత్రీ నుంచి పుష్ప ట్రైలర్ అప్డేట్, గేమ్ చేంజర్ నుంచి టీజర్ థీమ్ రాబోతోంది. ఈ రెండు సినిమాల ఫలితాల తరువాత ఫ్యాన్స్ ఎలా రియాక్ట్ అవుతారో చూడాలి. అసలే ఈ రెండు పాన్ ఇండియా మార్కెట్‌ను టార్గెట్ చేసి బరిలోకి దిగుతున్న సంగతి తెలిసిందే.

## సినీ కార్మికులకు శుభవార్త

### ఇళ్లు ఇప్పిస్తామని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి హామీ



టాలీవుడ్ సినీ కార్మికులకు సంబంధించి తెలంగాణ సినిమాటోగ్రఫీ శాఖా మంత్రి శుభవార్త చెప్పారు. అర్హులైన సినీ పరిశ్రమ కార్మికులకు హైదరాబాద్ చిత్రపురి కాలనీలో ఇళ్లు ఇప్పిస్తామని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి  అన్నారు. అదేవిధంగా చిన్న సినిమాలు తీసే వారికి థియేటర్లు ఇప్పించే బాధ్యత తనదని చెప్పారు. సోమవారం తెలంగాణ ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ నూతన కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి హజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తనకు సినిమాలు అంటే చాలా ఇష్టమని అన్నారు. మన రాష్ట్రంలో చాలా ప్రతిభావంతులైన ఆర్టిస్టులు, డైరెక్టర్లు, నిర్మాతలు ఉన్నారన్నారు. వారిని ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని చెప్పారు. పాన్ ఇండియా సినిమాలు తీసే సత్తా తెలంగాణ వారికీ ఉందన్నారు. లోకల్ టాలెంట్‌ను అందరూ సపోర్ట్ చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఇక చిత్రపురి కాలనీలో ఇళ్ల స్థలాలు ఇచ్చిన తర్వాతనే తనకు సన్మానం చేయాలని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి  తెలిపారు.

# గోదావరి పుష్కర ఏర్పాట్లు షురూ...



**రాజమండ్రి, నవంబర్ 11( వెలుతురు):**
కోట్లాది మంది పవిత్రంగా భావించే గోదావరి పుష్కరాలకు ముహూర్తం ఖరారైంది. దేశ విదేశాల నుంచి గోదావరి పుష్కరాలకు పెద్ద సంఖ్యలో భక్తులు తరలి రానున్నారు. గోదావరి పుష్కరాలకు అంతా సిద్ధమవుతుంది. ఇంకా రెండేళ్లకు పైగానే సమయం ఉన్నప్పటికీ ఇప్పటి నుంచే ప్రభుత్వం పుష్కరాలకు సంబంధించి అన్ని ఏర్పాట్లను ప్రభుత్వం ప్రారంభిస్తుంది. భక్తులకు ఏమాత్రం అసౌకర్యం కలగకుండా ఉండేలా అన్ని సౌకర్యాలతో పాటు భక్తులకు అన్ని రకాలుగా ఏర్పాట్లను చేయాలని నిర్ణయించింది. ఇందుకోసం ప్రభుత్వం ముందస్తు కార్యాచరణ సిద్ధం చేస్తున్నారు. చేపట్టాల్సిన పనుల పైన నిర్ణయానికి వచ్చారు. ఈ సారి గోదావరి పుష్కరాలు2027 జూలై 23 నుంచి ఆగస్టు 3వ తేదీ వరకు నిర్వహించాలని నిర్ణయించారు. ప్రతి పన్నెండేళ్లకు ఒకసారి పుష్కరాలు జరుగుతాయి. నదీ పుష్కరాలు పన్నెండేళ్లకు ఒకసారి అన్ని నదులను పూజించడం మన సంప్రదాయంగా వస్తుంది. అందులో భాగంగానే నదులకు హారతులివ్వడంతో పాటు ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. ఈ పుష్కరాల సమయంలో అందులో స్నానమాచరిస్తే ఎంతో పుణ్యం లభిస్తుందని భక్తులు విశ్వసిస్తారు. అందుకే పుష్కరాల కోసం భక్తులు కళ్లకు వత్తులు వేసుకుని మరీ ఎదురు చూస్తుంటారు. ఈ సారి పుష్కరాల కోసం ఎనిమిది కోట్ల మంది భక్తులు వస్తారని ప్రభుత్వం అంచనా వేస్తుంది. అందుకు తగినట్లుగా ఏర్పాట్లు చేస్తుంది. గోదావరి జిల్లాల్లో పుష్కర ఘాట్ల అభివృద్ధికి రూ.904 కోట్లతో ప్రతిపాదలు అధికార యంత్రాంగం సిద్దం చేసింది. సుమారు రెండున్నరేళ్ల కంటే ఎక్కువ సమయం ఉన్నప్పటికీ ప్రజాప్రతినిధులు, అధికారులు ఇప్పటి నుంచే పనులను ప్రారంభించేందుకు సిద్ధమయ్యారు. పుష్కర ఏర్పాట్ల పైన కీలక కసరత్తు చేశారు.పుష్కరాలకు వచ్చే భక్తులు అందరూ ఒకే ఘాట్‌లో స్నానాలు చేసే అవసరం లేకుండా గోదావరి నదిలో ఎక్కడైనా స్నానాలు చేయొచ్చని ప్రచారం చేయనున్నారు. ప్రస్తుతం ఉన్న 17 ఘాట్లకు రోజుకు 75,11,616 మంది వస్తారని అంచనా వేస్తున్నారు. మరో నాలుగు కొత్త ఘాట్లు అవసరమని అధికారులు గుర్తించారు. అలాగే వచ్చిన భక్తుల కోసం వసతి సదుపాయాలను కూడా గుర్తించే కార్యక్రమాన్ని చేపట్టారు. ప్రధానంగా ఎక్కువ మంది భక్తులు గోదావరి పుష్కరాలు అంటే రాజమండ్రికి ఎక్కువ మంది వస్తా?రు. అందుకోసం రాజమండ్రి నగర పరిధిలో గోదావరి ఘాట్ల అభివృద్ధికి రూ.904 కోట్లతో బడ్జెట్ ప్రతిపాదించారు. కార్పొరేషన్ రోడ్ల అభివృద్ధికి రూ.456.5 కోట్లు, ఆర్‌అండ్‌బీ రోడ్లు, బ్రిడ్జిల అభివృద్ధికి రూ.678.76 కోట్లతో ప్రతిపాదనలు చేశారు. సిటీ బ్యూటిఫికేషన్, ఐకానిక్ టూరిజం సైట్ ప్రాజెక్టు కోసం రూ.75 కోట్లతో ప్రతిపాదించారు. ముందస్తు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈసారి గోదావరి పుష్కరాలకు జిల్లాను యూనిట్‌గా తీసుకుని శాశ్వత ప్రాతిపదికన పనులు చేపట్టాలని నిర్ణయించారు. పుష్కరాలకు వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఇప్పటి నుంచే రద్దీ, ట్రాఫిక్ నియంత్రణ, తదితర అంశాలను దృష్టిలో పెట్టుకుని ఏర్పాట్లు చేస్తామని ప్రభుత్వం ముందస్తు ఏర్పాట్లు చేస్తోంది.

# సీఎం రేవంత్ అవగాహనా రాహిత్యం

## కావాలనే కేసీఆర్‌ను టార్గెట్ చేస్తున్నాడు

## పాలమూరు రంగారెడ్డి పథకాన్ని 90శాతం పనులు కేసీఆర్ పూర్తి చేశారు

## మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి




**హైదరాబాద్,నవంబర్ 11( వెలుతురు):**
పాలమూరు జిల్లాను కేసీఆర్ నిర్లక్ష్యం చేశారనడం సీఎం రేవంత్ రెడ్డి అవగాహనా రాహిత్యానికి నిదర్శనమని మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి మండిపడ్డారు. కాంగ్రెస్ వందల కేసులు వేసినా కుట్రలను చేధించి పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని 90 శాతం పనులు పూర్తి చేసిన ఘనత తెలంగాణ తొలి ముఖ్యమంత్రిదని చెప్పారు. కేవలం రూ.200 కోట్లు ఇస్తే ఎత్తిపోతల పథకంలో ఎలక్ట్రికల్ పనులు ముందుకు సాగుతాయన్నారు. పాలమూరు బిడ్డగా చెప్పుకుంటున్న ముఖ్యమంత్రికి కనీసం రూ.200 కోట్లు ఇచ్చే తీరిక లేదని విమర్శించారు. అధికారంలోకి వచ్చి 339 రోజులు గడుస్తున్నా పాలమూరు బిడ్డకు ఈ ప్రాంత ప్రాజెక్టుల మీద అర్ధగంట సమీక్ష చేసే తీరిక లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. వట్టెం పంప్ హౌస్ నీట మునిగితే ప్రాజెక్టుల పరిశీలన పేరుతో పర్యటన పెట్టుకున్న కాంగ్రెస్ మంత్రులు, ఎమ్మెల్యేలు ఆ పంప్ హౌస్ వైపు కన్నెత్తి కూడా చూడలేదన్నారు. కనీసం సమీక్ష చేయలేదని వెల్లడించారు. కృష్ణా నీళ్లు సముద్రం పాలవుతుంటే కళ్లప్పగించి చూస్తున్నారని, మీది నిర్లక్ష్యమా.. కేసీఆర్‌ది నిర్లక్ష్యమా.. అని ప్రశ్నించారు. కేవలం 40 నుంచి 50 రోజులు పనిచేస్తే పాలమూరు ఎత్తిపోతల కింద నిర్మించిన రిజర్వాయర్లలో నీళ్లు నింపుకునే అవకాశం ఉందని, అయినా 11 నెలలుగా ప్రభుత్వం పనులను గాలికి వదిలేసిందన్నారు. ప్రభుత్వ నిర్లక్ష్యంతో రైతులు మళ్లొచ్చే వానాకాలం వరకు సాగునీళ్లను కోల్పోయినట్లేనని చెప్పారు. గత 11 నెలల్లో సీఎం రేవంత్ 26 సార్లు ఢిల్లీకి, పలుమార్లు పక్క రాష్ట్రాలకు, మూడు సార్లు విదేశాలకు వెళ్లే తీరిక దొరికింది కానీ పాలమూరు ప్రాజెక్టుల గురించి చర్చించే సమయం లేదా అని ప్రశ్నించారు. మహారాష్ట్ర, కేరళ, యూపీ, ఝార?ండ్ రాష్ట్రాలలో ఎన్నికల ప్రచారానికి తిరగడానికే సీఎం, డిప్యూటీ సీఎం, మంత్రులు, ఎమ్మెల్యేలకు సమయం సరిపోవడం లేదని ఎద్దేవా చేశారు. ఇక పాలన మీద, ప్రజల సమస్యల మీద స్పందించే సమయం ఎక్కడ ఉందన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత అసలు ఏం ఒరగబెట్టారని కాళ్లలో కట్టెలు పెట్టొద్దు, అభివృద్ధికి అడ్డుపడితే మట్టి మనుషుల చెమటలో కొట్టుకుపోతారు అంటూ భారీ డైలాగులు కొడుతున్నారని మండిపడ్డారు.

# కక్షసాధింపు కేసులతో మసకబారుతున్న ప్రభ !



**హైదరాబాద్,నవంబర్ 11( వెలుతురు):**
రాజకీయ అవినీతిపై మోడీ తన పదేళ్ల పాలనలో ఒక్క నేతపైనా కేసును రుజువు చేయించలేక పోయారు. కేవలం విచారణలు, జైళ్లు, బెయిళ్లు లాగా కథ నడుస్తోంది. మొన్నటికి మొన్న ఆప్ నేత సత్యేంద్ర జైన్ దాదాపు రెండేళ్ల తరవాత జైలు నుంచి బెయిల్‌పై విడుదలయ్యారు. అంతకుముందు సిసోడియా, కేజ్రీవాల్, కవిత, హేమంత్ సోరెన్ వంటి వారు కూడా బెయిల్‌పై వచ్చారు. ఈ అందరిలో ఒక్కరిపైనా కేసులు రుజువు కాలేదు. దీనినిబట్టి ఇడి, సిబిఐల సమర్థతపైనా అనుమానాలు వస్తున్నాయి. అంతేగాకుండా ఇవన్నీ కూడా కేవలం రాజకీయ కక్షసాధింపు కేసలుగానే ప్రజలు ఆలోచిస్తున్నారు. నిజానికి అవినీతి కేసుల్లో నిక్కచ్చిగా వ్యవహరించ డడం లేదు. బెయిల్‌పై ఉన్న జగన్ ఎపిని అడ్డగోలుగా ఐదేళ్లు పాలించి, అక్రమాలకు పాల్పడ్డా కేసులు లేకుండా పోయాయి. కెసిఆర్ కుటుంబం అనేక అవినీతి అక్రమాలకు పాల్పడ్డా కనీసం ఒక్క కేసు కూడా నమోదు కాలేదు. ఇలా నేతల అవినీతిపై ఆరోప ణలు చేసింది సాక్షాత్తు ప్రధాని మోడీయే. అయినా అవి విచారణకు నోచుకోలేదు. ఒక్కరు కూడా శిక్షార్హులు కాలేదు. దీనికంతటికీ కేసుల్లో బలం లేకపోవడం లేదా చిత్తశుద్ది లోపించడం వటంటి కారణాలు కావచ్చు. రాజకీయాల్లో నిజాయితీ ఉండాల్సిందే. అవినీతి ని దునుమాడాల్సిందే. నీతిమాలిన పనులు చేయకుండా చూసుకోవా లి. అవినీతికి పాల్పడే నేతలను శిక్షించాల్సిందే. అందుకు ఎవరు కూడా మినహాయింపు కారాదు. కానీ జరుగుతున్న తంతు చూస్తుం టే.. అందుకు భిన్నంగా ఉంది. రామరాజ్యం పేరుతో..ప్రవచనాలు పలికిన ప్రధాని మోడీ తీసుకుంటున్న నిర్ణయాలు మాత్రం పూర్తి పక్షపాతంగా ఉంటున్నాయి. కేజ్రీవాల్, సిసిఓడియా, సత్యేంద్ర జైన్, జార్ఖండ్ సిఎం హేమంత్ సోరేన్ లాంటి వారిని వేటాడి వెంటాడి ఇడి వేధించిన తీరుతో ఒరిగిందేమీ లేదు. కేసుల్లో బలం లేకపోవడం, రుజవులు సంపాదించకపోవడం, కేవలం వేధింపు చర్యగానే చూడాలి. అలాగే తెలుగు రాష్ట్రాల్లో అవినీతి ముఖ్యమం త్రులుగా రాజ్యమేలిన కెసిఆర్, జగన్‌లను మాత్రం ఏమీ చేయలేకపో యారు. ఇక్కడ వీరిని ట్రంప్ కార్డుల్లా వాడుకున్నారు. రేపు ఏ అవసరం వస్తుందో అన్న భయంలో కాపాడుకుంటూ వచ్చారు. అయితే అవినీతి, అహంకారానికి పాల్పడిన కెసిఆర్ కుటుంబంపై రంకెలు వేసిన ప్రధాని మోడీ ఆయనపైనా, కూతురు కవితపైనా ఎలాంటి చర్యలకు ఉపక్రమించలేదు. కవితను అరెస్ట్ చేసి జైలులో పెట్టినా కేసు నిలబడలేదు. దీంతో ప్రజలే తీర్పును ఇచ్చారు. అందుకే ప్రజలు తీర్పు ఇచ్చి అవినీతికి పాల్పడ్డ కెసిఆర్, జగన్‌లను అధికారానికి దూరం చేశారు. ఐదేళ్లపాటు ఎపిలో జగన్ బెయిల్‌పై ఉన్నా మోడీ పట్టించుకోలేదు. కేసులు ఏవీ ఆయనను ఏమీ చేయలేదు. ఇదంతా మోడీ ప్రాపకం వల్లనే అని చెప్పాల్సిన అవసరం లేదు. కానీ జార్ఖండ్‌లో మాత్రం అలా జరగలేదు. మోడీ ప్రభుత్వం సాగిస్తున్న కుతంత్రాలకు జార్ఖండ్‌లో హేమంత్ సోరెన్ ప్రభుత్వం బలైంది. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరక్టరేట్ (ఇడి)ని ప్రయోగించి ఏకంగా ముఖ్యమంత్రినే అరెస్టు చేయించింది. ఢిల్లీ, జార్ఖండ్‌లలో సిఎంలను అరెస్ట్ చేయించి మోడీ చరిత్ర సృష్టించారు. ఈడీ చర్యల కారణంగా దానికి ఉన్న ప్రతిష్ట దిగజారింది. సిబిఐ ప్రతిష్టా దిగజారింది. ఈ రెండు సంస్థలు దర్యాప్తులో పెద్దగా పురోగతి సాధించలేక పోతున్నాయి. ఎపిలో వైఎస్ వివేకనందరెడ్డి హత్య కేసును ఛేదించలేక పోయారు. ఈడీ అధికారుల చర్యల కారణంగా తాము, తమ కుటుంబం బాధపడ్డామనీ, తీవ్రమైన మనో వేదనను ఎదుర్కొన్నామనీ కేసులు ఎదుర్కొన్న నేతలు వ్యాఖ్యానించారు. ఇకపోతే కెసిఆర్, జగన్‌లకు లేని వేధింపులు జార్ఖండ్‌లో సోరేన్‌కు మాత్రమతప్పలేదు. ప్రజలు ఇలాంటి దర్యాప్తులపై ఆలోచించాలి. గతంలో అసోం సిఎం హిమంత్ బిశ్వశర్మ కూడా ఇలాగే ఇబ్బందులు ఎదుర్కొన్నారు. బిజెపిలో చేరాక అవినీతి కేసులు మాయమయ్యాయి. తాజాగా సిబిఐ, ఈడీ, బీజేపీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకత వస్తోంది. . నిజానికి కుంభకో ణాలకు, అవినీతికి పాల్పడ్డ వారు ఎంతటి వారైనా శిక్షకు గురి కావాల్సిందే. కానీ కొందరిని మాత్రమే టార్గెట్ కావడం...కేవలం ఎన్‌డిఎ గూటిలో లేని వారికే వేధింపులు రావడం గమనించవచ్చు. రాష్టాల్లో ప్రాంతీయ పార్టీల నేతలు చేస్తున్న అవినీతిపై చర్యలు తీసుకోవాల్సిందే. అప్పులకుప్పగా చేసి,దివాళా తీయించిన తెలంగాణ మాజీ సిఎం కెసిఆర్ విషయంలో మోడీ ప్రేమ చూపడం సరికాదు. ఢిల్లీ మద్యం స్కామ్‌లో ఉన్న వారినెవరినీ వదలబోమని ప్రధానమంత్రి నరేంద్రమోదీ తెలంగాణలో జరిగిన ఎన్నికల సభల్లో ప్రకటించారు. లిక్కర్ స్కాంలో ఫోన్లు మార్చి డబ్బు తీసుకున్న బీఆర్‌ఎస్ నేతలు కూడా జైలుకు వెళ్లే సమయం తప్పకుండా వస్తుందని హెచ్చరించినా చర్యలు మాత్రం తీసుకోలేదు. ఎందుకంటే కవిత జైలుకు వెళ్లడం, బెయిల్‌పై రావడం తప్ప దర్యాప్తులో పురోగతి లేదు. ఈ దేశంలో ఎవరైనా నేరం చేస్తే శిక్ష పడేలా చేసే హక్కు న్యాయస్థానాలకే కాని ప్రభుత్వాలకు ఉండదు. ఢిల్లీ మద్యం స్కామ్ ఇప్పటికే సుప్రీంకోర్టు విచారణలో ఉన్నది. మనీలాండరింగ్ చట్టాన్ని నిర్విచక్షణగా అమలు చేయడం పట్ల సుప్రీంకోర్టు ఇప్పటికే అనేక అభ్యంతరాలను వ్యక్తం చేసింది. అయినప్పటికీ ప్రధానమంత్రి స్వయంగా తాను రాజకీయ ప్రత్యర్థులను శిక్షిస్తానని బహిరంగ సభల్లో ప్రకటించారు. అవినీతిపరులను జైలుకు పంపిస్తామని ప్రకటించిన మోదీ ప్రాజెక్టుల్లో అవినీతి, నిరుద్యోగం, ధరణి పేరిట అక్రమాలు, ఫామ్ హౌజ్‌లో విశ్రమించడం, మూఢ నమ్మకాలు వంటి అనేక అంశాలను తెలంగాణలో నాటి సిఎం కెసిఆర్ విషయంలో ప్రస్తావించారు. కానీ ఒక్కటంటే ఒక్క చర్య తీసుకోలేదు. బీజేపీ, బీఆర్‌ఎస్ రెండూ ఒకటేనన్న ప్రచారం ఇప్పటికీ సాగుతోంది. ఇలా రాజకీయ ప్రయోజనాల కోసం వ్యవస్థలను దుర్వినియోగం చేయడం సరికాదు. ఇప్పటికైనా సిబిఐ,ఇడిలను పటిష్టం చేయాలి. రాజకీయాలకు దూరంగా స్వతంత్రంగా అవి పనిచేసుకునేలా చేయాలి. అప్పుడే అవినీతి నేతలకు వణుకు పుడుతుంది.

# తెలంగాణ కాంగ్రెస్‌లో ఆ నేతల కామెంట్స్‌తో అలజడి..!



**హైదరాబాద్,నవంబర్ 11( వెలుతురు):**
పార్టీలో ప్రజాప్రతినిధులుగా ఉన్నవారు కీలక పదవుల్లో ఉన్నవారు మాట్లాడిన మాటలు తలనొప్పిగా మారాయట. అధికారంలో ఉన్నా.. ప్రతిపక్షంలో ఉన్నా కాంగ్రెస్ లీడర్ల రూటే సెపరేటు. ఎవరికి వారే యమునా తీరే అన్నట్లుగా ఉంటుంది హస్తం పార్టీ నేతల తీరు. నేతలంతా తామే సుప్రీం అన్నట్లుగా మాట్లాడుతుంటారు. ఇప్పుడు పవర్లో ఉన్నప్పటికీ కూడా కొందరు నేతల తీరులో మార్పు లేదట. అంతర్గత ప్రజాస్వామ్యం పేరుతో నేతలు ఎవరికి తోచింది వారు మాట్లాడి పార్టీకి తలనొప్పులు తెచ్చిపెడుతున్నారట.పార్టీలో ప్రజాప్రతినిధులుగా ఉన్నవారు, కీలక పదవుల్లో ఉన్నవారు మాట్లాడిన మాటలు తలనొప్పిగా మారాయట. సీనియర్లు మాట్లాడేటప్పుడు జాగ్రత్తగా వ్యవహరించాలని, ఒకటికి రెండుసార్లు ఆలోచించి మాట్లాడాలని పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ సూచించినా కొందరి నేతల తీరులో మార్పు రావడం లేదు. కొందరు లీడర్లు నోరు జారుతుండటంపై పార్టీ పెద్దలు అసహనం వ్యక్తం చేస్తున్నారు.కాంగ్రెస్ సీనియర్ నేత జీవన్ రెడ్డి పలుమార్లు చేసిన కామెంట్స్ పార్టీకి నష్టం చేశాయని పలువురు హస్తం నేతలు భావిస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో కాంగ్రెస్ నేతలకే భద్రత లేకుండా పోయిందంటూ రోడ్డెక్కి నిరసన వ్యక్తం చేశారు జీవన్ రెడ్డి. గతంలో కేసీఆర్ ఫిరాయింపులు ప్రోత్సహించి తప్పుచేశారని ఇదే తప్పును కాంగ్రెస్ నేతలు ఎందుకు చేస్తున్నారని జీవన్ రెడ్డి ప్రశ్నించారు.కాంగ్రెస్ పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించిన కేసీఆర్ని ఆదర్శంగా తీసుకోవాలా? ఫిరాయింపులకు వ్యతిరేకంగా మాట్లాడుతున్న రాహుల్ గాంధీని ఆదర్శంగా తీసుకోవాలా అంటూ అధిష్ఠానానికి లేఖ రాశారు. జీవన్రెడ్డి ఆవేదనను అర్థం చేసుకుంటామని పైకి నేతలు చెప్తున్నా.. ఇలా ఓపెన్ స్టేట్మెంట్లతో పార్టీని ఇబ్బంది పెట్టడం సరికాదంటున్నారు మెజార్టీ నేతలు.
ఇక కాంగ్రెస్ ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కీ హైడ్రా, మూసీ విషయంలో చేసిన వ్యాఖ్యలు పెద్ద దుమారం రేపాయి. మూసీ బాధితులకు అండగా ఉంటానని ప్రకటించారు. ప్రభుత్వం మొండిగా, దౌర్జన్యంగా, అన్యాయంగా ముందుకు వెళ్తే ఒక న్యాయవాదిగా ప్రభుత్వంపై కేసు వేసి ప్రజల తరఫున కొట్లాడుతానని మధుయాష్కీ ప్రకటించారు.
ఇక ఆస్తులు సంపాదించుకోవడానికే బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీలోకి వస్తున్నారని, పార్టీలోకి వచ్చే ఎమ్మెల్యేలకు పార్టీపై ప్రేమ లేదని ప్రకటించారు మధుయాష్కీ. ఆయన కామెంట్లను కవర్ చేసే ప్రయత్నం చేశారు పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్. పార్టీ మారిన ఎమ్మెల్యేలు ప్రభుత్వానికి సహకరించడానికి వచ్చారని వారిని గౌరవించుకోవాల్సిన బాధ్యత తమపై ఉందని చెప్పుకొచ్చారు.
తీన్మార్ మల్లన్న కూడా,అంతకముందు మంత్రి కొండా సురేఖ నాగార్జున ఫ్యామిలీపై చేసిన వ్యాఖ్యలు పెద్ద వివాదానికి కారణమయ్యాయి. ఇక కాంగ్రెస్ ఎమ్మెల్సీ చింతపండు నవీన్ అలియాస్ తీన్మార్ మల్లన్న కూడా బీసీ సభలు నిర్వహిస్తూ పార్టీని ఇబ్బంది పెట్టే ప్రకటనలు చేస్తున్నారు. రేవంత్ రెడ్డి ఈ రాష్ట్రానికి కాంగ్రెస్ పార్టీ నుంచి చివరి రెడ్డి ముఖ్యమంత్రి అని, గ్రూప్–1 విషయంలో ప్రభుత్వం తప్పు చేస్తోందని మాట్లాడారు. నల్గొండ రెడ్డి మంత్రులు తనని ఓడగొట్టడానికి ప్రయత్నం చేశారని , మంత్రి పొంగులేటికి అన్ని ఆస్తులు ఎలా వచ్చాయంటూ బాంబుల మీద బాంబులు వేస్తునారు. సియోల్ నగర అభివృద్ధిపై స్టడీ కోసం పలు వురు జర్నలిస్ట్ లను ప్రభుత్వం కొరియాకు పంపించడాన్ని మల్లన్న తప్పుపట్టారు. ఈ విషయాలన్నీ ఈ మధ్యే గాంధీభవన్లో జరిగిన ఓ సమావేశంలో చర్చకు వచ్చాయట. సీఎంను ఉద్దేశించి మల్లన్న చేసిన కామెంట్స్ పార్టీకి నష్టం కలిగించేలా ఉన్నాయని కొందరు నేతలు ప్రస్తావించినట్లు టాక్. సీఎం జోక్యం చేసుకుని ఎలాంటి అనుమానాలు ఉన్నా ప్రభుత్వం నుంచి క్లారిటీ తీసుకుని మాట్లాడాలని సూచించారట. క్లారిటీ తీసుకోకుండా ఏది పడితే అది మాట్లాడితే పార్టీకి, ప్రభుత్వానికి నష్టం కలుగుతుందని సీఎం చెప్పినట్లు తెలుస్తోం ది. పలువురు నేతలు తరచుగా చేస్తున్న వ్యాఖ్యలు పార్టీని ఇబ్బంది పెడుతుండటంతో సీరియస్ గా ఉండాలని పీసీసీ చీఫ్, సీఎం నిర్ణయం తీసుకున్నారట. ఇకపై పార్టీకి ఇబ్బంది కలిగించే కామెంట్స్ చేస్తే ఊరుకునేది లేదని, నేతలు ఇప్పటికైనా పద్ధతి మార్చుకోకపోతే ఇబ్బందులు తప్పవని తేల్చి చెప్పారట. సీఎం, పీసీసీ చీఫ్ వార్నింగ్ తో అయినా పార్టీ నేతల్లో మార్పు వస్తుందో లేదో చూడాలి.

# కర్నూలు జిల్లాపై జగన్ దృష్టి

**కర్నూలు, నవంబర్ 11( వెలుతురు):**
ఏపీలో 2024 ఎన్నికలు వైసీపీ కొంపముంచాయి. 2019 ఎన్నికల్లో ఉమ్మడి కర్నూలు జిల్లాలోని 14 నియోజకవర్గాలని వైసీపీ క్లీన్ స్వీప్ చేసింది. ఈసారి మాత్రం ఎన్డీఏ కూటమి 12 స్థానాలలో విజయం సాధిస్తే.. ఫ్యాన్ పార్టీ రెండు స్థానాలకే చతికిలపడింది. వై నాట్ 175 టార్గెట్ తో ఎన్నికల బరిలో నిలిచిన వైసీపీ.. ఊపదంపుడు ఉపన్యాసాలకే పరిమితమైందనే విమర్శలు వస్తున్నాయి. రాయలసీమలోని నాలుగు జిల్లాల్లో క్లీన్ స్వీప్ చేస్తున్నామంటూ లీడర్లు తెగ చెప్పుకొచ్చారు. కానీ ఊహించని రీతిలో ప్రజల తీర్పుతో కంచుకోటలన్నీ బద్దలు అవ్వడంతో ఏం చేయాలో తెలియని అయోమయంలో పడ్డారట పార్టీ అధినేత. నాయకులంతా వరుసగా పార్టీకి గుడ్ బై చెప్తున్న తరుణంలో.. కార్యకర్తలను అయినా కాపాడుకునేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నారట. వైసీపీ లీడర్లు అంతా వలసల బాట పడుతున్న తరుణంలో.. డిఫెన్స్ లో పడ్డారట జగన్. కార్యకర్తలను అయినా కాపాడుకునేందుకు ఫోకస్ పెట్టారట. అందుకోసమే రీసెంట్ గా ఉమ్మడి జిల్లాల వారీగా ఇంచార్జ్ లను ప్రకటించారు. రాష్ట్రవ్యాప్తంగా జిల్లా ఇంచార్జ్ లు పర్యటించి పార్టీని బలోపేతం చేసే దిశగా పనిచేయాలని ఆదేశించారట. గ్రామీణ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు అన్ని వర్గాల కమిటీలు నియమించాలని సూచించారట. పార్టీ క్యాడర్లో ఎలాంటి అసంతృప్తి కలగాకుండా.. కాపాడుకోవాలని చెప్పారట జగన్. ముఖ్యంగా ఉమ్మడి కర్నూలు జిల్లాపై మాజీ సీఎం జగన్ స్పెషల్ ఫోకస్ పెట్టారట.గతంలో కర్నూలు వైసీపీ జిల్లా అధ్యక్షుడిగా బివై రామయ్య బాధ్యతలు నిర్వహించారు. అయితే ఇటీవల అధిష్టానం ప్రకటించిన నూతన జిల్లా అధ్యక్షునిగా ఎస్వీ మోహన్ రెడ్డిని నియమించింది. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఎస్వీ అంటే ఒక ప్రత్యేక గుర్తింపు ఉంది. సీనియర్ పొలిటీషియన్ గా గుర్తింపు ఉండటంతో.. ఇప్పుడు కర్నూలు జిల్లాలో ఉండే ఏడు నియోజకవర్గాలను ఫోకస్ చేయాలని పార్టీ అధిష్టానం సూచించడంతో ఆ పనిలో ఎస్వీ మోహన్ రెడ్డి నిమగ్నమయ్యారట.ఎస్వీ మోహన్ రెడ్డి తండ్రి ఎస్వీ సుబ్బా రెడ్డి ఉమ్మడి కర్నూలు జిల్లాలో సీనియర్ పొలిటిషియన్ గా ఉంటూ మాజీ మంత్రిగా చేశారు. తన తండ్రి జాడలో నడుస్తూ మోహన్ రెడ్డి కూడా తనదైన స్టైల్ లో కర్నూల్ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా, ఎమ్మెల్సీగా పనిచేశారు. 2011లో వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఓదార్పు యాత్రకు ఎస్వీ మోహన్ రెడ్డి మద్దతుగా నిలిచారు. నాడు కాంగ్రెస్ పార్టీలో ఉన్న ఆయన.. ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేసి జగన్ కు మద్దతుగా నిలిచారు. 2014 సంవత్సరంలో వైసీపీ కర్నూల్ సిటీ సీటు కేటాయించగా.. టీడీపీ అభ్యర్థి టీజీ వెంకటేష్ పై విజయం సాధించారు. 2014లో వైసీపీ అధికారంలోకి రాకపోవడంతో.. 2016లో చంద్రబాబు సమక్షంలో టీడీపీలో చేరారు. అయితే 2019 ఎన్నికలలో కర్నూలు ఎమ్మెల్యేగా టీడీపీ.. మోహన్ రెడ్డికి సీటు కేటాయించకపోవడంతో మళ్లీ వైసీపీ గూటికి చేరుకున్నారు.2019 ఎన్నికల్లో కర్నూలులో మరో బలమైన నేత హాఫీజ్ ఖాన్ కు సీటు కేటాయించడంతో.. ఎస్వీ మోహన్ రెడ్డి ఆయన విజయం కశవం కృషి చేశారు. గతంలో చిన్నపాటి గ్రూప్ తగాదాల వల్ల హాఫీజ్, ఎస్వీ మోహన్ రెడ్డి మధ్య కొంత డిస్టెన్స్ వచ్చిందట. ఎవరి క్యాడర్ వారిది అన్నది అన్నట్లుగా వ్యవహరించడంతో.. పార్టీ అధిష్ఠానం 2024 ఎన్నికల్లో నూతన అభ్యర్థి ఇంతియాజ్ కి అవకాశం ఇచ్చింది. దాంతో ఎస్వీ వర్గం, హాఫీజ్ ఖాన్ వర్గం.. జగన్ ఆదేశాలతో ఇంతియాజ్ కి సపోర్ట్ చేశారని అంటుంటారు. అయితే కర్నూల్ నగరంలో రెండు రూపాయల డాక్టర్గా పేరుగాంచారు ఇస్మాయిల్. ఆయన వారసులైన ఐఏఎస్ అధికారి ఇంతియాజ్ ను రంగంలోకి దించినప్పటికి.. ఓటమి పాలవ్వడంతో.. ముగ్గురు నాయకులు ఏం చేయాలో తెలియక షాక్ కి గురయ్యారట.కర్నూలు వైసీపీలో బలమైన పార్టీ కేడర్ ఉన్నప్పటికీ.. టీజీ భరత్ గెలుపొందడంతో ఈసారి ప్రత్యేక దృష్టి పెట్టారట. అందుకే మళ్లీ అధ్యక్షుడుగా ఎస్వీ మోహన్ రెడ్డికి పగ్గాలు ఇవ్వటంతో పార్టీ నూతన ఉత్సాహంతో పుంజుకుంటుందని భావిస్తుందట. నాయకులంతా ఏకతాటి పైకి వచ్చి పనిచేయాలని జగన్ సూచించారట. అలానే కూటమి ప్రభుత్వం హామీల అమలు, పాలనా వ్యవహారాలపై ఫోకస్ పెట్టి విమర్శలు గుప్పించేలా ఉండాలని ఆదేశాలు ఇస్తున్నారట. మరోవైపు మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి గ్రామీణ స్థాయి నుంచి కమిటీలు నియమించి.. పార్టీని బలోపేతం చేసే పనిలో పడ్డారట. ఈ వ్యూహాలతో అయినా జగన్ పార్టీ క్యాడర్ ని కాపాడుకోగలుగుతారా ? నేయకులు ఏకతాటి పైకి పని చేయగలుగుతారా ? గత వైఫ్యల్యాలను ఎలా అధిగమిస్తారు ? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. వైసీపీ అధినేత జగన్ వ్యూహాలు ఫలిస్తాయో లేదో మరి చూడాలి.




Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at SRI SHANTHI PUBLICCATIONS H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609. Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com